నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

18వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 171

శనివారం | 12 ఏప్రిల్ 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర శుద్ధ పౌర్ణిమ తె.4.22, హస్త సా.5.10 వర్జ్యం రా.2.00 నుంచి 3.46 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.56 నుంచి 7.33 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



- టారిఫ్‌లకు 90 రోజుల పాటు బ్రేక్ వేస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్
- 1,310 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 429 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ

5లో

## ఇప్పుడు రెండు 'టి' లదే హవా

### మంత్రి జైశంకర్ చమత్కారం



ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో రెండు టిలు కీలక భూమిక పోషిస్తున్నాయని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. టెక్నాలజీ, టారిఫ్లను ఉద్దేశించి చమత్కారంగా మాట్లాడారు. ఈమేరకు శుక్రవారం ఢిల్లీలో జరిగిన కార్నెగీ గ్లోబల్ టెక్ సమ్మిట్లో మాట్లాడారు.

6లో

తమిళనాడు బీజేపీ కొత్త అధ్యక్షుడుగా
## నైనార్ నాగేంద్రన్

### అన్నామలై స్థానంలో నాగేంద్రన్ బాధ్యతలు



తమిళనాడు బీజేపీ కొత్త అధ్యక్షుడుగా తిరునల్వేలి శాసనసభ్యుడు నైనార్ నాగేంద్రన్ పగ్గాలు చేపట్టనున్నారు. ప్రస్తుతం రాష్ట్ర బీజేపీ చీఫ్‌గా ఉన్న అన్నామలై స్థానంలో నాగేంద్రన్ బాధ్యతలు చేపట్టనున్నారు.

6లో

సబ్కా సాత్, సబ్కా వికాస్
# అభివృద్దే మా మంత్రం

- వారణాసిలో రూ.3880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన
- ఆరోగ్య రంగానికి ప్రాధాన్యతనిస్తున్నాం
- దేశంలో గత పదేళ్లుగా అభివృద్ధి వేగం అందుకుంది
- కాశీ పురాతనమైనది కాదు, అది ప్రగతిశీలమైనది కూడా
- వారణాసి సభలో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం తన పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసిలో ప్రతిపక్షాలపై విమర్శలు చేశారు. దేశానికి సేవ చేయాలనే మా మంత్రం.. సబ్కా సాత్, సబ్కా వికాస్ అని ఆయన అన్నారు. దేశం కోసం మేం అదే ఆలోచనతో ముందుకు సాగుతామన్నారు. అధికారం దక్కించుకోవడానికి పగలు రాత్రి ఆటలు ఆడే వారు కుటుంబ అభివృద్ధిపై మాత్రమే దృష్టి పెడతారని విమర్శించారు.

6లో

భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా
# డ్రైపోర్ట్



- ఆర్ఆర్ఆర్ పనులు వేగవంతం చేయాలి
- ఎన్ హెచ్‌ల భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఆర్ఆర్, ఎన్ హెచ్‌లపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్ట్‌కు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆర్ఆర్ఆర్ సమీపంలో సరైన ప్రాంతంలో డ్రైపోర్ట్ ఉండాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం... ఆర్ఆర్ఆర్ పనుల పురోగతిపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమీక్ష నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర పునర్విభజన అంశాలపై ఢిల్లీలో జరిగిన తెలంగాణ, ఏపీ అధికారుల సమావేశంలో హైదరాబాద్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ ఆమోదం తెలపాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆదేశించిన నేపథ్యంలో ఆ పనులపై దృష్టిసారించాలని సీఎం సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణ భాగం డీపీఆర్ కన్సల్టెన్సీ నివేదికను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

మోడీ నాయకత్వంలో
# ఐక్యతా స్ఫూర్తి

- హురియత్‌తో మరో వేర్పాటువాద గ్రూపు తెగతెంపులు
- ఐక్య భారత్‌కు కట్టుబడి ఉంటామని ప్రకటన
- ఇది మోడీ విజయమన్న అమిత్ షా



జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని తిరస్కరిస్తూ హురియత్ కాన్ఫరెన్స్‌తో మరో గ్రూపు తెగతెంపులు చేసుకుందని కేంద్ర హోం మంత్రి అమిత్షా తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఏక్ భారత్ శ్రేష్ట భారత్' విజన్ను ప్రశంసించారు.

6లో

# ఆయిల్ పామ్ పంట భేష్

- ప్రతి 15 రోజులకు ఒకసారి ఆయిల్ పామ్ పంట
- నర్మేటలో 65 ఎకరాల్లో 300 కోట్లతో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభం
- చెక్కర ఫ్యాక్టరీ లు పెడితే చెరుకు రైతులు ఎలా వచ్చారో.. ఇక్కడ ఆయిల్ ఫామ్ రైతులు రావాలి
- సిద్ధిపేట జిల్లా నర్మేట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ను పరిశీలించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొన్నం ప్రభాకర్

ఆయిల్ పాం పంటతో మంచి ఆదాయం వస్తుందని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ పంట వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీను పరిశీలించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. నర్మేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పరిశీలించడం జరిగింది.



2లో

సామాజిక న్యాయం చేసిన
# మహనీయుడు పూలే



2లో

ఈ దేశంలో సామాజిక న్యాయం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి, ఆ వర్గాలకు దిశా నిర్దేశం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కొనియాడారు. శుక్రవారం యూసఫ్ గూడ సమీపంలోని (సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్) కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడారు. దేశంలోని అనేకమంది వెనుకబడిన వర్గాలు ప్రధానంగా మహిళలకు సామాజిక న్యాయం జరగాలని జ్యోతిరావు పూలే పెద్ద ఎత్తున పోరాటం చేసి ఈ దేశంలో ఆ వర్గాలకు దశా దిశా నిర్దేశం చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు.

## అంతా ఇంతే!




ఇదంతా మీరిచ్చిన పవరే సార్

కార్మికుల సంక్షేమంలో
# రాజీలేదు



2లో

- నేతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల సంక్షేమంలో రాజీలేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలోని లక్ష్యాలను స్పష్టంగా వెల్లడించారు.

త్వరలో అంగన్ వాడీ
# పోస్టుల నోటిఫికేషన్

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 60వేల ఉద్యోగాల భర్తీ
- ప్రభుత్వం నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రులు సీతక్క కొండా సురేఖ



2లో

తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్లో శుక్రవారం మెగా జాబ్మేళా నిర్వహించారు. ఈ మెగా జాబ్మేళాను మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు.

మహనీయుల ఆకాంక్షలను
# నెరవేర్చాలి



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ లో విడుదల చేసిన ప్రకటన విడుదల చేశారు. మహాత్ములకు నివాళులు అర్పించడమంటే వారి జయంతి, వర్ధంతిలను ఘనంగా నిర్వహించుకోవడమే కాదు. వారి ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చడమనే విషయాన్ని కాంగ్రెస్ పాలకులు గుర్తుంచుకోవాలిఅని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలె జయంతిని పురస్కరించుకుని ఈరోజు హైదరాబాద్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

వివరాలు-2లో

# ఎన్డీఏలో అన్నాడీఎంకే

- షరతుల్లేకుండా తమిళనాట బీజేపీతో పొత్తు
- అసెంబ్లీ ఎన్నికల్లో కలసి పోటీ చేస్తామన్న అమిత్ షా
- అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో జోక్యం ఉండదు



6లో

వచ్చే ఏడాది జరుగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా శుక్రవారంనాడు కీలక ప్రకటన చేశారు. తమిళనాడులో అన్నాడీఎంకే-బీజేపీ ) కలిసి పోటీ చేయాలని ఇరుపార్టీల నేతలు నిర్ణయించినట్టు ఆన ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, రాష్ట్ర స్థాయిలో అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కె.పళనిస్వామి నాయకత్వంలో పోటీ చేయనున్నట్టు చెప్పారు.



# త్వరలో అంగన్ వాడీ పోస్టుల నోటిఫికేషన్

● కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 60వేల ఉద్యోగాల భర్తీ ● ప్రభుత్వం నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి ● మంత్రులు (సీతక్క) కొండా సురేఖ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్లో శుక్రవారం మెగా జాబ్మేళా నిర్వహించారు. ఈ మెగా జాబ్మేళాను మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. 60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంతడ్డి వరంగల్పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# ఆయిల్ పామ్ పంట భేష్

● ప్రతి 15 రోజులకు ఒకసారి ఆయిల్ ఫామ్ పంట ● నర్మేటలో 65 ఎకరాల్లో 300 కోట్లతో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభం ● చెక్కర ఫ్యాక్టరీ లు పెడితే చెరుకు రైతులు ఎలా వచ్చారో.. ఇక్కడ ఆయిల్ ఫామ్ రైతులు రావాలి ● సిద్దిపేట జిల్లా నర్మేట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పరిశీలించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ● ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభానికి సన్నద్ధం అయిందన్న మంత్రులు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఆయిల్ పాం పంటతో మంచి ఆదాయం వస్తుందని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ పంట వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ను పరిశీలించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. నర్మేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పరిశీలించడం జరిగింది. గుజరాత్ లో అమూల్ డెయిరీ ఫ్యాక్టరీ పరిశీలించడం జరిగింది. స్వతంత్రం రాకముందు కురియన్ క్షీర విప్లవం తీసుకొచ్చారు. పాల ఉత్పత్తి కేంద్రం కావడానికి ఇల్లిల్లు తిరిగి రైతులను చైతన్యపరిచారు. మంత్రి వర్గం లో విశేష అనుభవం ఉండి స్వయంగా 200 ఎకరాల్లో ఫామ్ ఆయిల్ పెట్టిన తుమ్మల నాగేశ్వరరావు రైతులకు మార్గదర్శకత్వం చేయాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులకు రిస్క్ లేకుండా పంట ఉంది అంటే వరి వేసి కలుపు తీసి కోస్తే పంట చేతికి వస్తుందని రైతులు వరి వైపు మొగ్గు చూపుతున్నారు. దానికంటే ఎక్కువ పశుపక్షదులు దొంగల బాధ లేకుండా తక్కువ ఖర్చుతో డ్రిప్ తో సైంటిఫిక్ గా పర్యవేక్షణ చేసుకుంటే సంవత్సర కాల ఆదాయంగా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆయిల్ ఫామ్ పంట వస్తుంది..మంచి ఆదాయం వస్తుంది. క్షీర విప్లవం తెచ్చిన కురియన్ ఎట్లానో ఫాం ఆయిల్ లో తుమ్మల అట్లా. విదేశీ మారకం లో ఫామ్ ఆయిల్ దిగుమతి చేసుకోవడం ద్వారా నష్టపోతున్నాం

మన దగ్గర పంట పండడానికి అవకాశం ఉన్న దానిని మనం రెట్టింపు చేయాలి. నర్మేట లో 65 ఎకరాల్లో 300 కోట్లతో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభించుకోవడం జరిగింది. మెట్ పల్లి, బోధన్,పెద్దపల్లి ప్రాంతాల్లో చెక్కర ఫ్యాక్టరీ లు పెడితే చెరుకు రైతులు ఎలా వచ్చారో.. ఇక్కడ ఆయిల్ ఫామ్ రైతులు రావాలి. రాజకీయాలకు అతీతంగా ఇప్పుడు పంట మార్పిడి చేసుకొని ఆయిల్ ఫామ్ వేసుకొని చూడండి. స్వయంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 200 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ వేస్తున్నారు. అధికారులు ఆయిల్ ఫామ్ వేసిన రైతులు మోటివేట్ చేయాలి. ఈ ఫ్యాక్టరీ రైతులకు ఉపయోగపడాలి. మా నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ పంట టార్గెట్ పెట్టుకొని మరింత పెంచుతాం. రైతు వేదికల ద్వారా రైతులకు ఆయిల్ ఫామ్ పై మోటివేట్ చేస్తాం. తెలంగాణ లో ఆయిల్ ఫామ్ హుస్నాబాద్ మొదటి స్థానంలో ఉండేలా ముందుంటాం. రైతులు బాగుంటేనే దేశానికి వెన్నెముక లాగ ఉంటుంది అధికారులు



ఆయిల్ ఫామ్ పై రైతులకు అవగాహన కల్పించాలి. తుమ్మల నాగేశ్వరరావు కురియన్ లాగ ఏ సమావేశములో అయినా ఆయిల్ ఫామ్ గురించి మాట్లాడతారు. దీని వల్ల రైతులకు ఆదాయం ఎక్కువ వర్షాలు వచ్చిన ఎలాంటి నష్టం ఉండదు.. తుమ్మల నాగేశ్వరరావు తీసుకున్న యజ్ఞం లో మనమంతా భాగస్వామ్యం కావాలి. సిద్దిపేట పక్కన ఉన్న కరీంనగర్ ,సిరిసిల్ల ,జనగామ , వరంగల్ వాళ్ళు ఆయిల్ ఫామ్ వేసి ఆర్థికంగా ఎదగాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# పూలేకు సీఎం రేవంత్ ఘన నివాళి



● అంబర్ పేట లో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళలు ● సీఎంతో పాటు నివాళులు అర్పించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా అంబర్ పేట లో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, తదితరులు.

నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహ ఏర్పాటు

**స్థలాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి** : నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎంతో పాటు స్థల పరిశీలన కు హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు. స్థలం సర్వే చేసి పూర్తి స్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను ఆదేశించిన సీఎం. భవిష్యత్ లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ చేయాలని అధికారులకు సూచించిన సీఎం.

## పంట నష్ట పోయిన
# ప్రతి రైతును ఆదుకుంటాం

● సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతన్న, నేతన్నలకే ప్రాధాన్యతలు ● 33 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం : మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతన్న, నేతన్నలే అగ్ర ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం సంకల్పంతో పని చేస్తోందని, రైతన్నలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇప్పటికే అనేక నిర్ణయాలు తీసుకున్నామని ఆయన తెలిపారు. గత పదేళ్లలో రాష్ట్రాన్ని విధ్వంసం తాకినప్పటికీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికే 33 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీని అమలు చేసినట్లు తెలిపారు. రైతుల భద్రత కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా, ఈ సంవత్సరం జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విత్తనాల పంపిణీ ప్రభుత్వమే చేపట్టనుందని వెల్లడించారు. రైతులు అనుమతి లేని కంపెనీల విత్తనాలు, లూజ్ విత్తనాలు తీసుకోకుండా, ప్రభుత్వం అందించే నాణ్యమైన విత్తనాలే వాడాలని సూచించారు. కల్తీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చేనేత రంగం గుండె చప్పుడు ఆగకూడదని, నేతన్నల కన్నీరు తుడిచేలా ప్రభుత్వం అన్ని శాఖలకూ టెస్కో ద్వారా కొనుగోళ్లను తప్పనిసరి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల వద్ద నుంచే కొనుగోలు చేస్తామని, ఈ విధంగా నేతన్నల ఆర్థిక స్థితిని మెరుగుపరచే ప్రయత్నాలు కొనసాగుతాయని చెప్పారు. వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఇక ఉపాధి అవకాశాల విషయానికి వస్తే, జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారు తిరిగి తమ సొంత రాష్ట్రమైన తెలంగాణకు రావాలన్న ఉద్దేశంతో ఉద్యోగావకాశాలను మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు. రానున్న నాలుగేళ్లలో తెలంగాణను దేశంలో ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చుపెట్టే సొమ్ముతో కేంద్ర పథకాలు నడుస్తున్నాయన్నారు. అయినా కేంద్రమంతటా తమ ఫోటోలు పెట్టించుకుంటున్నారని, ప్రజల సొమ్ముతో ప్రజలకే మేలు చేయడం జరుగుతోందని తెలిపారు.

# పూలేకు జనసేన నివాళి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భారతీయ సామాజిక వ్యవస్థ, సామాజిక సమానత్వం, మహిళా సాధికారత, విద్య తదితర అంశాలలో ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , వేముల మహేష్ , కలిగినీడి ప్రసాద్, గుణశేఖర్, పాదం సూర్య, కళ్యాణ్, రణదీప్ మరియు వీర మహిళ అనిత గాలి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆకాంక్షలను నెరవేర్చాలి



## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హైదరాబాద్ లో విడుదల చేసిన ప్రకటన విడుదల చేశారు. మహాత్ములకు నివాళులు అర్పించడమంటే వారి జయంతి, వర్ధంతిలను ఘనంగా నిర్వహించుకోవడమే కాదు. వారి ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చడమనే విషయాన్ని కాంగ్రెస్ పాలకులు గుర్తుంచుకోవాలిఅని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలె జయంతిని పురస్కరించుకుని ఈరోజు హైదరాబాద్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేంద్ర మంత్రితోపాటు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, కార్యదర్శి డాక్టర్ ప్రకాశ్ రెడ్డి, కోశాధికారి శాంతకుమార్, అధికార ప్రతినిధి జె.సంగప్ప పూలె చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూలే సేవలను స్మరించుకుంటూ బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.... బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతిరావు పూలె. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా క్రుషి చేసిన మహనీయుడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ను అభిమానించే జ్యోతిరావు పూలె కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారు. ఆరోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతోపాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారు.

మన దుర్రదష్టమేమిటంటే జ్యోతిరావు పూలే ఆశయాలకు విరుద్ధంగా తెలంగాణలో పాలన సాగుతోంది. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ మిగులు రాష్ట్రంగా ఉంటే నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ పాలనా పుణ్యమా అని రాష్ట్రాన్ని నిండా అప్పుల్లో ముంచారు. ప్రజలు బిచ్చమెత్తుకునే దుస్థితికి తీసుకొచ్చారు. మహాత్ములకు నివాళులు అర్పించడమంటే వారి జయంతి, వర్ధంతిలను ఘనంగా నిర్వహించుకోవడం కాదు. వారి ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చడమే విషయాన్ని కాంగ్రెస్ పాలకులు గుర్తుంచుకోవాలి. దళిత, బహుజన, అగ్రవర్ణ పేదల జీవితాల్లో అక్షర వెలుగులు నింపేందుకు, వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నీ చెల్లించి విద్యార్థుల ఉన్నత చదువులకు ధోకా లేకుండా చర్యలు తీసుకోవాలి. అట్లాగే వంద శాతం అక్షరాస్యత దిశగా క్రుషి చేయాలి. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# మోడీ పాలన జ్యోతిబాపూలే ఆశయాల కనుగుణంగా కొనసాగుతుంది

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సంఘ సంస్కర్త, సామాజిక రుగ్మతలపై పోరాట యోధుడు, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి, బాలికల విద్య, స్త్రీ హక్కులు, వితంతు పునర్వివాహానికి కృషిచేసిన మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతం తదితర నాయకులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకువస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలకు అనుగుణంగా కొనసాగుతున్నాయి. సామాజిక న్యాయం సూత్రంతో, సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ నినాదంతో మోదీ ప్రభుత్వం అన్ని వర్గాలను ముందుకు తీసుకెళ్తోంది. బీసీలకు, ఎస్సీ, ఎస్టీలకు, పేద అగ్రవర్ణాల వారికి కూడా న్యాయమైన రిజర్వేషన్లు కల్పించింది. అభినవ జ్యోతిబా పూలేగా మోదీజీ కొనియాడబడుతున్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ పేరుతో, ఓబీసీ రిజర్వేషన్ల అంశం పేరుతో కులగణన అంశాన్ని తెరమీదకు తీసుకొచ్చి రాజకీయాలు చేస్తున్నారు.రేవంత్ రెడ్డి ఇంటిపోరు, హైకమాండ్ పోరు



తట్టుకోలేక విధిలేని పరిస్థితుల్లో రాష్ట్రంలో కులగణన చేపట్టారు.కాంగ్రెస్ పార్టీ బీసీల రిజర్వేషన్లపై మొసలికన్నీరు కారుస్తోంది. కులగణన అనేది దేశ వ్యాప్తంగా రోల్ మోడల్ గా, దేశానికే రోడ్ మ్యాప్ గా మారుతుందని రాహుల్ గాంధీ ప్రకటించారు. తీరా కులగణన లెక్కలు చూసిన తర్వాత ముస్లింల ప్రాపకం కోసమే కులగణను చేపట్టినట్లుగా కనపడుతోంది. ఇదేనా దేశానికి రోల్ మోడల్ ? ఇది బీసీల హక్కులను కాలరాసే కుట్ర అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. లేదంటే బిజెపి ఆధ్వర్యంలో బీసీల పక్షాన వెంటాడుతామని హెచ్చరించారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

● ముగిసిన బీసీ గురుకుల విద్యార్థుల సెయిలింగ్ శిక్షణ ● జాతీయ, అంతర్జాతీయ పోటీలే లక్ష్యం ● బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఆసియన్, ఒలింపిక్స్ గేమ్స్ లక్ష్యం గా బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులకు సెయిలింగ్ శిక్షణ ఇస్తున్నామని సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్ గారు తెలిపారు. హుస్సేన్ సాగర్ తీరంలో యాచ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం లో కార్యదర్శి పాల్గొన్నారు. బీసీ గురుకుల విద్యార్థుల్లో నైపుణ్యం, చురుకుదనం వంటి లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో యాచ్ క్లబ్ ఆధ్వర్యంలో హుస్సేన్ సాగర్ లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో 32మంది బాలురు, 19మంది బాలికలు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన 40 మంది విద్యార్థులను నెక్స్ట లెవెల్ ట్రైనింగ్ కోర్సుకు ఎంపిక చేశారు. వీరికి ఈ నెల 24వ తేదీ నుంచి పదిరోజుల పాటు శిక్షణ ఇస్తారు. ఈ కోర్సులో అర్హత పొందిన వారికి మెరుగైన శిక్షణ ఇవ్వడంతో పాటు వారు జాతీయ, అంతర్జాతీయ సెయిలింగ్ పోటీల్లో , 2026 లో జరిగే ఆసియన్ గేమ్స్ , 2028 జరిగే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. శిక్షణ ముగింపు కార్యక్రమం లో సొసైటీ జాయింట్ సెక్రెటరీ తిరుపతి, శిక్షణ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమంలో రాజీలేదు

● నేతన్నల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ● మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల సంక్షేమంలో రాజీలేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలోని లక్ష్యాలను స్పష్టంగా వెల్లడించారు. సిరిసిల్లను నేతన్నలకి నిలయంగా అభివర్ణిస్తూ, రాష్ట్రంలో చేనేత కార్మికుల బతుకులకు ఉజ్వల భవిష్యత్ అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. దేశవ్యాప్తంగా చేనేత రంగానికి గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం సంకల్పబద్ధంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. వేములవాడ ఆలయం గురించి ప్రస్తావిస్తూ, ఇది దేశ నలుమూలల నుండి భక్తులు తరలి వచ్చే పవిత్ర క్షేత్రమని అన్నారు. ఇలాంటి ధార్మిక క్షేత్రాల అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా తీసుకుంటోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వాగ్దానాలు చేసి కూడా ఒక్క రూపాయి కూడా ఆలయానికి మంజూరు చేయలేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి ప్రకటనలూ లేకుండానే బడ్జెట్ లో నేరుగా వేములవాడ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిందని తెలిపారు. పరిశ్రమల పరిరక్షణపై మంత్రి ఘాటుగా స్పందిస్తూ, పరిశ్రమల ఆధారంగా జీవనం సాగించే కార్మికులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని, రాజీలేని విధంగా ఆ దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు.

# పూలేకు ఘన నివాళి అర్పించిన
## మాజీ సీఎం కేసీఆర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఘనంగా నివాళులర్పించారు. వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక విప్లవకారుడు మహాత్మా పూలే అని చెప్పారు. సబ్బండ కులాల అభ్యున్నతి కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పూలే ఆశయాలను అమలు చేసిందన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగించడం ద్వారా మాత్రమే సామాజిక ప్రగతి సాధ్యమని వెల్లడించారు. సాగునీరు, ఉచిత విద్యుత్, రైతుబంధు, పంట కొనుగోలు చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని చెప్పారు. పేదల్లో కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక భరోసా పెంచిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కార్యాచరణతో దేశ ప్రగతిలో రాష్ట్ర ఆర్థిక ప్రగతి కీలక భూమిక పోషించిందని వెల్లడించారు. పూలే స్ఫూర్తితో తొలి తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన కార్యాచరణను నేటి ప్రభుత్వం చిత్తశుద్ధితో కొనసాగించాలని సూచించారు.

# మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలను సాధిస్తాం

## రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంఘం గవ్వల భరత్ కుమార్




తెలంగాణ బీసీ సంఘం ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ సామాజిక న్యాయానికి ఆద్యుడు మహాత్మ జ్యోతిరావు పూలే పూలే ఆశయాలను తెలంగాణ బీసీ సంఘం ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని తెలియజేస్తున్నాం ముఖ్యంగా నేటి యువత మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఆనాడు పూలే సాంఘిక దురాచారాలను మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ చేసిన పోరాట పటిమ అందరికి స్ఫూర్తిదాయకమని తెలియజేశారు బడుగు బలహీనవర్గాలందరూ ఐక్యంగా ముందుకెళ్తేనే రాజ్యాంగ పలాలను సాధించుకోవచ్చని తెలియజేశారు స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్న బీసీలకు దక్కవలసినటువంటి రాజ్యాంగఫలాలు నేటికీ పూర్తిస్థాయిలో అందకపోవటం చాలా బాధాకరం బీసీ లందరూ కూడా కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా ఏకతాటిపై కొచ్చి బీసీ వాదాన్ని బలోపేతం చేయాలని తద్వారా బీసీలు సంఘటన శక్తిగా తయారయ్యి రాజ్యాంగ హక్కులను సాధించుకోవచ్చని తెలియజేశారుఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వినయ్, కిరణ్, ప్రవీణ్ ముదిరాజ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో త్రీడీ పాలన



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణలో కొద్ది రోజులుగా హెచ్సీయూ భూముల వ్యవహారం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. హెచ్సీయూ భూములు పరిరక్షించాలంటూ విద్యార్థులు ఆందోళనకు దిగగా.. ఆ భూములు తమవే అని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. హెచ్సీయూ భూముల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. అలాగే ఈ భూములకు సంబంధించి ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నాయి. తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. హెచ్సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఒక బీజేపీ ఎంపీ సపోర్ట్తో రేవంత్ రెడ్డి.. హెచ్సీయూ భూముల కుంభకోణానికి తెరతీశారని వ్యాఖ్యలు చేశారు. ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి పాలన అంటేనే.. మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడమనే త్రీడీ విధానంతో పేదల బతుకులను కాంగ్రెస్ నాశనం చేస్తోందని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. అటవీ భూమిని అమ్మాలని రేవంత్ ప్రభుత్వం చూస్తోందన్నారు. నామమాత్రపు జీవోతో అమ్మకానికి పేపర్లు రాసిచ్చారన్నారు. రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ఆ భూమి విలువ రూ.5,239 కోట్లు అని చెప్పుకొచ్చారు. ఆ భూమి విలువ రూ.30 వేల కోట్లు అని ప్రభుత్వం చెబుతోందని.. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారని వ్యాఖ్యలు చేశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు.. అతిపెద్ద కుంభకోణం అని వ్యాఖ్యలు చేశారు. తమది కాని భూమిని టీజీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుంది అని మాజీ మంత్రి ప్రశ్నించారు. స్కామ్పై కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఆర్బీఐకి ఫిర్యాదు చేస్తామన్నారు. స్కామ్లో రేవంత్ రెడ్డికి సహకరిస్తుంది బీజేపీనే అని ఆరోపించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు.కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు.

# నయీమ్ కేసులో రంగంలోకి ఈడీ

● పెద్ద మొత్తంలో అక్రమ ఆస్తులను కూడబెట్టినట్లు అధికారులు గుర్తింపు ● నయీమ్కు సంబంధించిన 35 ఆస్తులు జప్తు చేసేందుకు ఈడి చర్యలు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః గ్యాంగ్స్టర్ నయీమ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. నయీమ్ కేసులో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగనుంది. నయీమ్ పెద్ద మొత్తంలో అక్రమ ఆస్తులను కూడబెట్టినట్లు అధికారులు గుర్తించారు. పలువురు రాజకీయ నేతలు, వ్యాపారులకు నయీమ్ బినామీగా ఉండి.. వారి లావాదేవీలకు అండగా ఉండి డబ్బుల తరలింపుకు పాల్పడ్డట్లు గుర్తించారు. కాగా 2016, ఆగస్టులో తెలంగాణ పోలీసులు ఎన్కౌంటర్లో హతం అయ్యాడు నయీమ్.. ఇక, నయీమ్ ఎన్కౌంటర్ తర్వాత పెద్ద మొత్తంలో ఆస్తులు వెలుగులోకి వచ్చాయి. నయీమ్తోపాటు అతడి భార్యాపిల్లలు, బావమరిది, బినామీల పేరుతో పెద్ద ఎత్తున ఆస్తులను గుర్తించారు. ఈ నేపథ్యంలో ఈడీ అధికారులు నయీమ్ పై మనీలాండరింగ్ కేసు నమోదు చేశారు. తాజాగా ఈడీ చర్యలు ప్రారంభించింది. నయీమ్ కు సంబంధించిన 35 ఆస్తులు జప్తు చేసేందుకు ఈడి చర్యలు చేపట్టింది. 35 ఆస్తులను నయీమ్ కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసినట్లు ఈడి గుర్తింపు.. అక్రమంగా , బలవంతంగా ఈ ఆస్తులను నయీమ్ తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద రిజిస్టర్ చేసుకున్నట్టు గుర్తింపు.. 2022 మార్చిలో నయీమ్ ఆస్తులపై మనీ లాండరింగ్ కేసు నమోదు చేసిన ఈడి.. అప్పటి ఐటీ అధికారులు, సిట్ సమాచారంతో ఈసీఐఆర్ నమోదు చేసిన ఈడి.. ఆస్తులు మొత్తాన్ని నయీమ్ కుటుంబ సభ్యులు హసీనా బేగం ,తహీరా బేగం, సలీమా బేగం, అబ్దుల్ సలీం, అహేలాబేగం, సయ్యద్ నిలోఫర్ ,ఫిర్దోస్ అంజూమ్, మహమ్మద్ ఆరిఫ్ ,హసీనా కౌసర్ పేర్ల మీద రిజిస్టర్ చేసినట్లు ఈడి గుర్తింపు. వీరి పేర్లను ఈసీఐఆర్లో నమోదు చేసిన ఈడి.. పలుమార్లు ఈడి సమన్లు పంపిన స్పందించని కుటుంబ సభ్యులు.. భువనగిరిలో ఉన్న క్రిస్టియన్ గోస్పెల్ మిషన్ సెక్రెటరీ ప్రభాకర్ నయీమ్ పై ఫిర్యాదు.. నయీమ్ కుటుంబ సభ్యుల పేరు మీద అక్రమంగా ఆస్తులను వ్రాయించుకున్నట్లు వెల్లడి.. ఇన్ని కోట్ల ఆస్తులు సంపాదించిన ఐటీ రిటర్న్ ఫైల్ చేయని నయీమ్ కుటుంబ సభ్యులు.. బినామీ ఆక్ట్ కింద హసీనా బేగం పేరు చేర్చి ఆస్తులను ఈడి జప్తు చేయనున్నది



## కేసీఆర్ చేయని పని
# రేవంత్ రెడ్డి చేస్తున్నారు

- జ్యోతిబాపూలే విగ్రహం ఏర్పాటు చేయడం హర్షనీయం
- హైదరాబాదులోని నెక్లెస్ రోడ్‌లో సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహన్నీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం
- సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పూలే విగ్రహ ఏర్పాటు స్థల పరిశీలన చేసి పూలే జయంతి రోజు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు సీఎంకు బీసీ సమాజం తరవున ధన్యవాదాలు తెలిపారు. పూలే విగ్రహ ఏర్పాటు స్థల పరిశీలన అనంతరం బీసీ సంక్షేమ సంఘం సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. మొదటిసారిగా రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వం అధికారికంగా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండడాన్ని స్వాగతిస్తున్నాం గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం పెట్టకుండా బీసీలను అవమానించారు. మాజీ సీఎం కేసీఆర్ కు హైదరాబాదులో పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని బీసీలు ఎన్నిసార్లు కోరిన పట్టించుకోలేదు, కనీసం పూలే కు నివాళులర్పించలేదు. ఎన్నికల కోడ్ ముగియగానే పూలే విగ్రహ నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని, భవిష్యత్తులో రోడ్డు వెడల్పు లో గాని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సచివాలయం,, అసెంబ్లీ, నెక్లెస్ రోడ్ మధ్యలో పూలే విగ్రహం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించడం గొప్ప నిర్ణయం అని పేర్కొన్నారు. బీసీ సమాజం తరవున సీఎం రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గకి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్

- ఆర్ఆర్ఆర్ పనులు వేగవంతం చేయాలి
- ఎన్హెచ్ల భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఆర్ఆర్ఆర్, ఎన్హెచ్లపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్ట్ను రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆర్ఆర్ఆర్ సమీపంలో సరైన ప్రాంతంలో డ్రైపోర్ట్ ఉండాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం... ఆర్ఆర్ఆర్ పనుల పురోగతిపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు సమీక్ష నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర పునర్విభజన అంశాలపై ఢిల్లీలో జరిగిన తెలంగాణ, ఏపీ అధికారుల సమావేశంలో హైదరాబాద్-విజయవాడ గ్రీన్ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ ఆమోదం తెలపాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఆదేశించిన నేపథ్యంలో ఆ పనులపై దృష్టిసారించాలని సీఎం సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణ భాగం డీపీఆర్ కన్సల్టెన్సీ నివేదికను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్గఢ్ రాజధాని రాయ్పూర్తో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు (ఎన్హెచ్ఏఐ) పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై సీఎం ఆరాతీశారు. పలు చోట్ల పంటలు ఉన్నాయని, పంట నష్టపరిహారం చెల్లించేందుకు ఎన్హెచ్ఏఐ అంగీకరించడం లేదని అధికారులు సీఎంకు వివరించారు. పంట కాలం దాదాపు పూర్తవుతున్నందున ఆ వెంటనే రైతులతో మాట్లాడి భూ సేకరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భూ సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఆయా జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడాలని, సాంకేతిక, న్యాయ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సూచించారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు రేడియల్ రోడ్లు.. ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ముఖ్య ఇంజినీర్లు తిరుమల, జయభారతి తదితరులు పాల్గొన్నారు.

4/11, 7:11 : మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు. బాపూ ఘాట్ వద్ద నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్తో పాటు మీర్ ఆలం ట్యాంక్పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను ముఖ్యమంత్రి గారు పరిశీలించారు. మీర్ ఆలం ట్యాంక్పైన బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్లో టెండర్లు పిలవాలని చెప్పారు. ఈలోగా అందుకు అవసరమైన



సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి గారు కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మీర్ ఆలం ట్యాంక్పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. సింగపూర్లోని గార్డెన్స్ బై ది బే ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలి. వెడ్డింగ్ డెస్టినేషన్కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్తో కూడిన డిజైన్లు ఉండాలి. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి గారు, శ్రీనివాస రాజు గారు, మున్సిపల్ శాఖ, మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం చేసిన
# మహనీయుడు పూలే



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈ దేశంలో సామాజిక న్యాయం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి, ఆ వర్గాలకు దిశా నిర్దేశం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కొనియాడారు. శుక్రవారం యూసఫ్ గూడ సమీపంలోని న్యా (సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్) కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడారు. దేశంలోని అనేకమంది వెనుకబడిన వర్గాలు ప్రధానంగా మహిళలకు సామాజిక న్యాయం జరగాలని జ్యోతిరావు పూలే పెద్ద ఎత్తున పోరాటం చేసి ఈ దేశంలో ఆ వర్గాలకు దశా దిశా నిర్దేశం చేశారని డిప్యూటీ సీఎం తెలిపారు. పూలే జయంతి సందర్భంగా అందరం స్మరించుకుంటూ వారు చూపిన మార్గంలో ప్రయాణిస్తూ వారి ఆశయాలు నెరవేర్చడం కోసం కాంగ్రెస్ పార్టీ, ప్రజా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలియజేశారు. సమాజంలో బడుగు బలహీన వర్గాల కోసం పనిచేయాలన్న ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరు పూలే జయంతి సందర్భంగా మరోసారి ఆ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేయాలని కోరారు. బడుగు బలహీనవర్గాలు ఆర్థికంగా నిలదుక్కుకొని సమాజంలో తలెత్తుకొని ఆత్మగౌరవంతో బతికేందుకు అంతా కృషి చేయాలి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పూలే గురువుగా భావించి వారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, న్యా ఛైర్మెన్ మల్లేపల్లి లక్ష్మయ్య, సీనియర్ జర్నలిస్టు రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు. సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ కేంద్రంలో ఉన్న వసతులు, ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు తదితర విషయాలను నిర్వాహకులు, అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అడిగి తెలుసుకున్నారు. సెంటర్ లోని అన్ని ఫ్లోర్లలో తిరిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఆర్టీఈ అమలుపై
# అఫిడవిట్ ఇవ్వండి

రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) అమలుపై దాఖలైన పిల్పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం అమలు చేయాలని సామాజిక కార్యకర్త తాండవ యోగేశ్ తన పిటిషన్లో పేర్కొన్నారు. ఆర్టీఈ వచ్చి 16 ఏళ్లు గడుస్తున్నా విద్యార్థులకు అందుబాటులోకి రాలేదని తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఇప్పటికే విద్యాహక్కు చట్టం అమలులో ఉందని గుర్తుచేశారు. దీని ప్రకారం పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. మరోవైపు గతేడాది అక్టోబర్లో విద్యాహక్కు చట్టంపై హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇచ్చింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి దీన్ని అమల్లోకి తెస్తామని అందులో పేర్కొంది. దీని అమలుకు సంబంధించిన పురోగతిపై అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది

## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల..
### జూన్ 15 నుంచి జూన్ 30 మధ్య నిర్వహణ

హైదరాబాద్: తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 15 నుంచి జూన్ 30 మధ్య తెలంగాణలో టెట్ నిర్వహించనున్నట్లు స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ప్రకటించింది. ఏప్రిల్ 15న పూర్తి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ తెలిపారు. ఇంటర్ తర్వాత డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసినవారు టెట్ పేపర్-1 పాసవ్వాలి. డిగ్రీ తర్వాత బీఈడీ చేసినవారు టెట్ పేపర్-2లో ఉత్తీర్ణత సాధించాలి. విద్యా హక్కు చట్టం ప్రకారం సెక్షన్ 23(1) నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం.. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేయాలంటే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)లో అర్హత పొందడం తప్పనిసరి. ఇప్పటి వరకు డీఈడీ, బీఈడీ తదితర కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు మాత్రమే టీచర్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకునేవారు. కానీ, ఎన్సీటీఈ తీసుకొచ్చిన నిబంధనల ప్రకారం టీచర్ల ప్రమోషన్లకూ టెట్ క్వాలిఫై తప్పనిసరి చేసింది. రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) ను ఇక నుంచి ఏటా రెండు సార్లు నిర్వహించాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రతి ఏటా జూన్, డిసెంబర్/జనవరిలో నిర్వహించేలా ప్రభుత్వం స్పెషల్ షెడ్యూల్కూడా ఖరారు చేసింది. గతంలోనే నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్సీటీఈ) ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాలని రాష్ట్రాలను ఆదేశించింది.

# యూనియన్ల పేరుతో టీజీఎస్ఆర్టీసీపై అసత్య ఆరోపణలు

### దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన యాజమాన్యం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: యూనియన్ల పేరుతో కొందరు అసత్య ఆరోపణలు చేస్తోన్న విషయం టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి వచ్చింది. కొంతకాలంగా తమ మనుగడ కోసం వారు ఇష్టారీతిన మాట్లాడుతూ, ప్రకటనలు జారీ చేస్తూ ఆర్టీసీ ఉద్యోగులను గందరగోళానికి గురిచేస్తున్నారు. తాజాగా ఎస్ఆర్బీఎస్ను సంస్థ రద్దు చేస్తోందంటూ ఉద్యోగులను తప్పుదారి పట్టించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ఉద్దేశపూర్వకంగా చేస్తోన్న ఈ దుష్ప్రచారాన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం తీవ్రంగా ఖండిస్తోంది. యూనియన్ లీడర్లమంటూ కొందరు చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని, పుకార్లని నమ్మి ఆందోళనకు గురికావొద్దని ఉద్యోగులకు యాజమాన్యం విజ్ఞప్తి చేస్తోంది. ఆర్టీసీకి ఉద్యోగులే వెన్నుముక. వారంతా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించడం వల్లే సంస్థ మనగలుగుతోంది. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడంతోనే మంచి ఫలితాలు కూడా వస్తున్నాయి. ఆర్టీసీని అన్ని తామై ముందుకు నడిపిస్తోన్న ఉద్యోగుల సంక్షేమం విషయంలో యాజమాన్యం ఏమాత్రం రాజీపడటం లేదు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న 2017 పీఆర్సీని 21 శాతం ఫిట్ మెంట్ తో 2024 మే నెలలో అందించింది. పెండింగ్లో ఉన్న 11 డీఏలను 2019 నుంచి దశలవారీగా ఉద్యోగులకు విడుదల చేసింది. ఆర్పీఎస్-2013 బాండ్లకు సంబంధించిన రూ.280 కోట్లను ఆర్టీసీ ఉద్యోగుల ఖాతాల్లో సంస్థ జమచేసింది. ప్రమాదవశాత్తు అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బందికి రూ.1.20 కోట్ల ప్రమాద బీమాను సంస్థ అందిస్తోంది. గత మూడున్నరేళ్లలో పీఎఫ్ కు రూ.2,348.35 కోట్లను, సీసీఎస్ కు రూ. 1300.73 కోట్లను యాజమాన్యం చెల్లించింది. 2021-22 నాటికి పీఎఫ్ బకాయిలు 1,352.82 కోట్లు ఉండగా.. వాటితో పాటు రికవరీ మొత్తాలను ప్రతి నెల క్రమతప్పకుండా చెల్లిస్తూ ప్రస్తుతం రూ.580.37 కోట్లకు తగ్గించింది. అలాగే, సీసీఎస్ బకాయిలు 2021-22 నాటికి రూ. 887.48 కోట్లు ఉండగా.. రికవరీ మొత్తాలను ప్రతి నెల క్రమతప్పకుండా చెల్లిస్తూ రూ.451.09 కోట్లకు సంస్థ తగ్గించింది. సంస్థలో పీఎఫ్, సీసీఎస్ బకాయిలు 2012 నుంచే ఉన్నాయి. ఇప్పుడే ఆ నిధులను వినియోగించుకున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా అవాస్తవం. మూడున్నరేళ్లుగా ఉద్యోగుల సీసీఎస్, పీఎఫ్ రికవరీ మొత్తాలను ఏనెలకు ఆ నెల సకాలంలో సంస్థ చెల్లిస్తోంది. పెండింగ్ లో ఉన్న ఇతర బకాయిలకు చెల్లింపులు చేస్తూ వాటిని క్రమేణా తగ్గిస్తూ వస్తోంది. మిగతా పెండింగ్ అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి యాజమాన్యం తీసుకెళ్లడం జరిగింది. వాటి పరిష్కార విషయంలో ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉంది. 2021కి ముందు సంస్థ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండేది. ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ సంస్థకు డిఫాల్ట్ రేటింగ్ ఇవ్వడంతో ఏ బ్యాంక్ కూడా రుణాలిచ్చేందుకు ముందుకు రాలేదు. ఉద్యోగుల సహకారంతో ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచి డిఫాల్ట్ నుంచి బీబీ ప్లస్(+) రేటింగ్ కు తీసుకురావడం జరిగింది. దీంతో పలు బ్యాంకుల ఛైర్మన్లు, ఎండీలను యాజమాన్యం సంప్రదించి.. పవర్ పాయింట్ ప్రజంటేషన్స్ ద్వారా ఆర్టీసీ పనితీరు, సాధిస్తోన్న పురోగతిని వివరించింది. సంస్థ పురోగతిని, దూరదృష్టిపై సంతృప్తి చెందిన బ్యాంకుల ఉన్నతాధికారులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ రుణాల వల్లనే మూడేళ్లుగా 3 వేలకు పైగా కొత్త బస్సులను సంస్థ సమకూర్చుకోవడం జరిగింది. ప్రస్తుతం సంస్థలో దాదావు 50 శాతానికి పైగా కొత్త బస్సులు నడుస్తున్నాయి. కొత్త బస్సులకు అనుగుణంగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు 3038 పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అనుమతి ఇచ్చింది. వాటి నియామక ప్రక్రియ కొనసాగుతోంది. పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగానే డిపోల ప్రైవేటీకరణ అంటూ లేనిపోని అపోహలను ఉద్యోగుల్లో సృష్టిస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సులతో ఒక్క ఉద్యోగిని కూడా తొలగించే పరిస్థితి ఉండదని యాజమాన్యం స్పష్టం చేస్తోంది. ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో ఉద్యోగులకు ఎలాంటి అపోహ, ఆందోళన అవసరం లేదు. మూడున్నరేళ్ల క్రితం సంస్థ ఆర్థిక ఒడిదొడుకులను ఎదుర్కొని.. ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించలేని స్థితిలో ఉండేది. అప్పుడు ప్రతి నెల జీతాల చెల్లింపు 25 తేది తర్వాత ఉండేది. కొత్త పాలకమండలి వచ్చాక ప్రతి నెల ఒకటో తేదినే ఉద్యోగులకు వేతనాలను సంస్థ చెల్లిస్తోంది. ఆర్థిక సంవత్సర ముగింపు కారణంగా బ్యాంక్ రుణాల సర్దుబాటు నేపథ్యంలో ఈ మార్చి నెల వేతనాల్లో కొంత జాప్యం జరిగింది. ఈ మార్చి మినహా మూడేళ్లుగా ప్రతి నెల క్రమం తప్పకుండా ఒకటో తేదినే ఉద్యోగులకు వేతనాలను సంస్థ చెల్లిస్తూ వచ్చింది. భవిష్యత్ లో వేతనాల విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా సంస్థ చర్యలు తీసుకుంటుంది. మరణించిన, మెడికల్ అన్ ఫిట్ అయిన 2511 మంది ఉద్యోగుల పిల్లలు, జీవిత భాగస్వాములకు కారుణ్య నియమాకాల ద్వారా ఉద్యోగాలను సంస్థ కల్పించింది. విధి నిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఉద్యోగులు, అధికారులను గుర్తించడం సంస్థ సంప్రదాయంగా మార్చుకుంది. కార్పొరేట్, జోనల్, డిపో.. ఇలా మూడు లెవల్ లో ఉద్యోగులు, అధికారులను గుర్తించి.. ప్రతి ఏటా పెద్ద ఎత్తున కార్యక్రమాలను ఏర్పాటు చేసి వారిని సన్మానిస్తోంది. సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుందని భావించి.. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ ను సంస్థ ప్రారంభించింది. మూడు దఫాలుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో 45,000 మందికి పైగా ఉద్యోగులు, 31,000 మందికి పైగా ఉద్యోగుల జీవిత భాగస్వాములకు వైద్య పరీక్షలను నిర్వహించింది. అందరి హెల్త్ ప్రొఫైల్స్ ను రూపొందించింది. దీనివల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలున్న 900 మందికి అత్యవసర చికిత్సను అందించి వారిని ప్రాణాపాయం నుంచి కాపాడింది. అలాగే, ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు పెద్ద పీట వేస్తూ హైదరాబాద్ తార్నాకలోని ఆర్టీసీ ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దడం జరిగింది. ఈ ఆస్పత్రిలో పూర్తిస్థాయి ఎమ్మారై, సిటీ స్కాన్ సౌకర్యంతో పాటు ఎమర్జెన్సీ వార్డు, 24 గంటల ఫార్మసీ, ఫిజియోథెరఫి యూనిట్ ను కొత్తగా సంస్థ ఏర్పాటు చేసింది. తార్నాక ఆర్టీసీ ఆస్పత్రితో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న 15 డిస్పెన్సరీలను కూడా విస్తరించింది. కొత్తగా నాగర్ కర్నూల్, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లా కేంద్రాల్లో డిస్పెన్సరీలను ఏర్పాటు చేసింది. ఉద్యోగులకు అందించే మెడిసిన్ కు ప్రతి ఏటా సగటును రూ.15 కోట్లను సంస్థ ఖర్చు చేస్తోంది. అలాగే, రిఫరల్ ఆస్పత్రులకు రూ. 22 కోట్లను వెచ్చిస్తోంది. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ ను ఎప్పటికప్పుడు చెల్లించేందుకు యాజమాన్యం ప్రయత్నం చేస్తోంది. వీఆర్ఎస్, మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులకూ వైద్య సదుపాయాన్ని సంస్థ అందిస్తోంది. గత ఏడాది జులై నుంచి ఈ వైద్య సదుపాయాన్ని వారు వినియోగించుకుంటున్నారు. అంతేకాదు, తార్నాక ఆస్పత్రికి అనుబంధంగా ఒక నర్సింగ్, ఒక ఒకేషనల్ కళాశాలలను ఏర్పాటు చేసి.. అందులో ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలకు కోటాను సంస్థ కేటాయించింది. గతంలో రోడ్డు ప్రమాద కేసుల్లో కారణాలతో నిమిత్తం లేకుండా డ్రైవర్లు ఉద్యోగాలు కోల్పోయేవారు. మూడేళ్లుగా అలాంటి పరిస్థితి లేదు. ప్రతి ప్రమాదానికి గల కారణాలను అధికారులు క్షుణంగా పరిశీలిస్తున్నారు. అందులో తప్పేమి లేదని నిర్ధారణ అయితే డ్రైవర్ కి ఎలాంటి నష్టం జరగకుండా యాజమాన్యం చర్యలు తీసుకుంటోంది. ఉద్యోగుల సంక్షేమం కోసం పైన పేర్కొన్న అనేక కార్యక్రమాలను యాజమాన్యం ప్రవేశపెట్టింది. అసలు ఎస్ఆర్బీఎస్ మూసివేత అంశ ప్రతిపాదనే యాజమాన్యం చేయలేదని, ఉద్యోగులను రెచ్చగొట్టేందుకే కొందరు ఈ అంశాన్ని ఇప్పుడు తెరపైకి తీసుకువస్తున్నారని, అలాంటి వాళ్ల మాటలు నమ్మొద్దని సూచిస్తోంది. ఉద్యోగులకు లబ్ది చేకూర్చే అన్ని అవకాశాలను సంస్థ పరిశీలిస్తున్నట్లు ప్రకటించింది. మూడున్నరేళ్లుగా కొందరు యూనియన్ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అనేక సార్లు ఉద్యోగులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఈ ప్రయత్నాలన్నింటినీ ఉద్యోగులు తిప్పికొడుతూ.. ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి మద్దతు తెలువుతున్నారు. సంస్థ వెన్నంటే తాము ఉన్నామని నిరూపిస్తున్నారు. గతంలో మాదిరిగానే ఇప్పుడు సంస్థపై చేస్తోన్న నిరాధారమైన ఆరోపణలను ఉద్యోగులు నమ్మరని యాజమాన్యం విశ్వసిస్తోంది.

## మంత్రి తుమ్మలకు
# పద్మశాలీల అభినందనలు

- తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం విజ్ఞప్తి మేరకు
- సహాయకుని పొదుపు పెంపునకు జీవో ఇచ్చిన ప్రభుత్వం
- వెంటనే స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:త్రిఫ్ట్ సహాయకుని పొదువు వాటా 600 నుండి 800 పెంచాలని గురువారం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మరియు అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సెక్రటేరియట్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి వినతి పత్రం సమర్పించగా వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించగా శుక్రవారం పెంపుదలతో కూడిన మేమేను విడుదల చేసినందుకు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘంరాష్ట్ర అధ్యక్షుడు కమర్థవు మురళి అఖిలభారత పద్మశాలి సంఘం సెక్రటరీ జనరల్ గడ్డం జగన్నాథం అఖిలభారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ చేనేత మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ల కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు అంతేకాకుండా చేనేత భరోసా పథకం కింద జియో టాక్ కలిగి ఉన్న ప్రతి చేనేత కార్మికునికి 18000, అనుబంధ కార్మికులకు 6000 చొప్పున మొత్తం 24 వేల రూపాయలు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం వారి ఖాతాల్లో జామ చేయనున్నందుకు, గత నెలలో చేనేత రుణమాఫీ ప్రకటించినందుకు చేనేత కార్మికుల పక్షాన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

### వడగళ్ల వాన బాధితులను ఆదుకుంటాం : మంత్రి పొన్నం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: వడగల్లు వాన కురిసిన ప్రాంతాలను మంత్రులు సందర్శించారు. సిద్దిపేట జిల్లాలోని ఇబ్రహీంనగర్ లో ఇటీవల కురిసిన రాళ్ల వర్షానికి దెబ్బ తిన్న పంటలను శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. ఆందోళనకు గురి కావొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి

### బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుదమ్మ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; గ్రామ గ్రామాన రాష్ట్రంలో అంబేద్కర్ జయంతి నిర్వహిస్తామని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాని రుదమ్మ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుదమ్మ మీడియాతో మాట్లాడారు. భారతీయ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, ఏప్రిల్ 13 నుంచి 25వ తేదీ వరకు దేశ వ్యాప్తంగా, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో విస్తృతమైన కార్యక్రమాలు నిర్వహించనుంది. రాష్ట్రంలోని ప్రతి బూత్, గ్రామ, మండల, పట్టణ, జిల్లా కేంద్రాల్లో బీజేపీ కార్యకర్తలు బైక్ ర్యాలీలు నిర్వహించి, అంబేద్కర్ విగ్రహాల వద్దకు వెళ్లి శుభ్రపరిచి దీపాలంకరణ చేస్తారు. కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, హైదరాబాద్ ట్యాంక్బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ , కరీంనగర్ లోని అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించి శుభ్రపరిచి, పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు.

రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ , జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ గ, ఎంపీ ఈటల రాజేందర్ తో పాటు పార్టీకి చెందిన ఇతర ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పదాధికారులు, కార్యకర్తలు తమ తమ జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. ఏప్రిల్ 14వ తేదీ - అంబేద్కర్ జయంతి రాష్ట్రంలోని ప్రతి ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, స్థానిక ప్రముఖులు, దళిత, బహుజన నేతలు, ఉద్యమకారులతో కలిసి భారత రాజ్యాంగ పీఠికను చదివించే కార్యక్రమాన్ని బిజెపి చేపడుతుంది.

# జ్యోతిబాపూలేనే ఆదర్శం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజేఆర్ భవన్‌లో ఘనంగా మహనీయుల వేడుకలు శుక్రవారం నిర్వహించారు. బీసీ ఐడి, పూలే అంబేద్కర్ ఐడియాలజీ మిషన్, బీసీ జర్నలిస్టు ఫోరమ్ సంయుక్త ఆధ్వర్యంలో కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రావు భవన్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి, బీసీ రిజర్వేషన్ల ప్రదాత బీపీ మండల్ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మధు యాష్కి గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని సామాజిక ఆర్థిక రాజకీయ వనరుల పంపిణీ జనాభా నిష్పత్తికి రమ్మన్నా తగ్గట్టుగా జరిగితేనే మహాత్మా జ్యోతిరావు పూలే అంబేద్కర్ మండల్ లకు నిజమైన నివాళి అని పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి అన్నారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి నివాళులర్పించి ప్రసంగించారు. అన్ని వర్గాల ప్రజలు విద్యను అందుకుంటేనే ఎదుగుతాయని గ్రహించి విద్యను అందజేసి సమాజాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత దేశంలో అన్ని వర్గాలు పాలకులుగా ఎదగాలని ఆశించారని అందుకు అనుగునంగా భారత రాజ్యాంగం లో ఎన్నో హక్కులు కల్పించాలని ఆయన అన్నారు. దేశంలో సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నాడని రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి కుల గణన జరగాలనే సంకల్పం రాహుల్ గాంధీది అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్రంలో కుల గణన జరిగిందని 42 శాతం రిజర్వేషన్ల చట్టం చేయబడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నవ సంఘర్షణ సమితి అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్, బీసీ సంఘం నాయకులు గుజ్జ సత్యం, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ ఇంచార్జ్ కె వి గౌడ్, వైశ్య సంఘం నాయకులు బిఆర్ఎస్ పార్టీ ఎల్ బి నగర్ మాజీ ఇంచార్జ్ కాచం సత్యనారాయణ గుప్త, బోయపల్లి లింగస్వామి, కోల జనార్దన్, రిటైర్డ్ డిఎస్పి కళ్యాణ్ కుమార్, రిటైర్డ్ డిఆర్ఓ సూర్యనారాయణ, యాదవ హక్కుల పోరాట సంఘం అధ్యక్షులు ఉపేంద్ర యాదవ్, బోయపల్లి శ్రీరాములు, కాంగ్రెస్ నాయకుడు దాము మహేందర్ యాదవ్, బీసీ కులాల సమావేశం అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, వాసుకి యాదవ్, వీబుది వెంకటేశ్వర్లు, వీరమల్ల లింగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక దార్శనికుడ పూలే..

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈ రోజు జరిగిన మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి ఉత్సవాల్లో గుజ్జ సత్యం మాట్లాడుతూ, రాజకీయ దాస్యం కంటే సామాజిక దాస్యం పైనే మనం ముందుగా పోరాడాలని తెలిపిన ఆధునిక తొలి సామాజిక విప్లవకారుడు భారతీయ సామాజిక విప్లవోద్యమ పితామహుడు,మొట్టమొదటి మహాత్మా ,సత్యాగ్రహి మహాత్మా జోతిరావ్ పూలే అని అన్నారు , ఆధునిక భారతదేశంలో సామాన్యమానవునికీ ,అణిచివేయబడ్డవారికీ ,పీడితులకు, తాడితులకూ ,భారతీయ స్త్రీకి ఒక కొత్త యుగోదయాన్ని ప్రకటించిన మొదటి భారతీయుడు మహాత్మా జోతిరావ్ పూలే.సాంఘీక సమానత్వం, సామాజిక న్యాయం ,హేతుజ్ఞానం ఆధారాలుగా సమసమాజ స్థాపనే లక్ష్యంగా పోరాటం చేసిన మహానీయుడు జోతిబా పూలే అని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జోతిబా.మరువకుండా మహానుభావులను - స్మరించుకుందాం వారు సమాజానికి చేసిన సేవను - కొనసాగిద్దాం... వారి ఆలోచనా విధానాన్ని -వారి ఆశయాలను సాధిద్దాం అని అన్నారు.

ఆర్ కృష్ణయ్యకు మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సెలెన్సీ అవార్డు ప్రధానం.

గత 50 సంవత్సరాలుగా కృష్ణయ్య బీసీ/ఎస్సీ/ఎస్టీ వర్గాల పిల్లలు చదువుకోవాలని ఉద్యోగాలు చేయాలని అభివృద్ధి చెందాలని ఉద్యమాలు చేస్తూ అనేక విజయాలు సాధిస్తున్న ఆర్ కృష్ణయ్య ఉద్యమాలను వాటి ఫలితాలను గురించి ఆర్ కృష్ణయ్యకు 'మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సెలెన్సీ అవార్డు ప్రధాన చేస్తున్నట్లు తెలంగాణ మేధావుల పోరాట రాష్ట్ర అధ్యక్షులు డా. రాజ్ నారాయన్ ముదిరాజ్ తెలిపారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ కృష్ణయ్య 40 సంవత్సరాలు పోరాడి 2000 జీవోలు తెచ్చారని, ఈరోజు బీసీలు చదువుతున్నారంటే కృష్ణన్న పోరాడి 1500 గురుకుల పాఠశాలలు పెట్టించారని అందులో ఎనిమిది లక్షల మంది ఉచితంగా చదువుతున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో ఈ స్కీం లేదని బీసీ, ఎస్సీ, ఎస్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రాలలో కూడా ఈ ఉచిత స్కీములు లేవని అందులో చదవిన వారు ఐవిఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని అన్నారు. గత 50 సంవత్సరాలుగా బీసీ మరియు బలహీన వర్గాల అభివృద్ధికి ఫీజు రియంబర్స్ మెంట్ స్క్రీము పెట్టడం వలన విద్యాపరంగా, హార్దికంగా, ఉద్యోగాలలో బీసీ వారికి రిజర్వేషన్ల కొరకు పోరాడి రాష్ట్రంలో 6 వేల ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లో పెట్టించారని, ఇంజనీరింగ్, మెడిసిన్, ఎంబీఏ, ఫార్మసి కోర్సులు చదువుతున్న వారికి రెండు రాష్ట్రాలలో 32 లక్షల మంది విద్యార్థులు ఫ్రీగా చదువుతున్నారని ఎస్సీ, ఎస్టీ బీసీలు చదువుకుంటేనే సమగ్ర సర్వతో ముఖాభివృద్ధి చెందుతారని ముందు చూపుతో గత 50 సంవత్సరాలుగా 12 వేలకు పైగా ఉద్యమాలు చేసి గిన్నిస్ రికార్డు సృష్టించారని వివరించారు. చదువు అనే ఆయుధంతో సమాజంలో గుర్తింపు గౌరవం సాదించడంలో జ్యోతిరావు పూలేను నేటి విద్యార్థులు యువకులు ఆదర్శంగా తీసుకొని బిసి మరియు బలహీనవర్గా సంక్షేమాభివృద్ధి కొరకు పాటుపడాలని పార్లమెంట్స్ సభ్యులు బలహీన వర్గాల విద్యాప్రదాత గొప్ప సంఘసంస్కర్త మరియు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యకులు ఆర్ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో విద్యానగర్లోని బీసీ భవన్లో మహత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. దేశ సామాజిక విప్లవోద్యమ పితామహుడు జ్యోతిరావు పూలే అని అన్నాడు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
ఎల్.బి.నగర్ సర్కిల్ - 4, సంక్షిప్త టెండరు ప్రకటన
నిట్ నెం.01/EEC-4/LBNR/GHMC/2025-26, తేది: 10-04-2025
పని పేరు: మెయింటెనెన్స్ పనుల సంఖ్య 4. అంచనా వ్యయం : 122.50 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/ఆఖరి తేది మరియు సమయం : 11-04-2025 మ॥ 3.00 గం॥ల నుండి 19-04-2025 మ॥ 3.00 గం॥ల వరకు. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ వి. కార్తిక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి. నగర్ సర్కిల్ - 4, GHMC, సెల్: 9701365519. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి. నగర్ సర్కిల్-4, GHMC
DIPR.RO.No.325-PP/CL/Advt/1/2025-26 , Dt: 11-04-2025

# భయం గుప్పిట్లో ఆర్థిక వ్యవస్థ!

ట్రంప్ అధికారంలోకి వస్తే ఏమవుతుందని ప్రపంచం అంతా భయపడిందో అదే ఇప్పుడు జరుగుతూ ఉంది. ట్రంప్ తీసుకునే ప్రతి నిర్ణయం ఇప్పుడు ప్రపంచాన్నే అల్లకల్లోలం చేస్తూ ఉంది. ప్రస్తుతం ట్రంప్ సుంకాల గోల కొంత ఒక తొంబై రోజులు నెమ్మదించేలా కనబడి ,ఒక రోజు మార్కెట్ పుంజుకున్నా మళ్ళీ మార్కెట్ పతనం వైపే పయనిస్తుంది. ఒక వైపు మిగిలిన దేశాల మీద కాస్త దూకుడు తగ్గిస్తున్నట్టు ట్రంప్ 90 రోజుల సడలింపు ఇచ్చినా ప్రపంచం ట్రంప్ ను నమ్మడం లేదని, అసంతృప్తితో ఉందన్న విషయం ఈ పతనంతో స్పష్టమైపోయింది.

ట్రంప్ చైనాపై 125% దిగుమతి పన్నులను విధించనున్నట్లు ప్రకటించడంతో, చైనా ప్రతీకార చర్యగా 84% దిగుమతి పన్నులను విధించింది. ఈ విధానాల ప్రభావంగా, డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ గురువారం 1,014.79 పాయింట్లు (2.5%) తగ్గి 39,593.66 వద్ద ముగిసింది. ఎస్ అండ్ పీ 500 సూచీ 3.5% తగ్గి 4,982.77 వద్ద ముగిసింది. నాస్డాక్ కాంపోజిట్ 4.3% తగ్గి 15,587.79 వద్ద ముగిసింది.

చైనాతో వాణిజ్య సంబంధాలు అధికమైన దేశాలు, ముఖ్యంగా దక్షిణ కొరియా, జపాన్, తైవాన్, మలేసియా వంటి ఆసియా దేశాల మార్కెట్లు ట్రంప్ టారిఫ్ల ప్రకటన అనంతరం భారీగా క్షీణించాయి. జపాన్ నిక్కీ 225 సూచీ ఏకంగా 5.6% పడిపోయింది. ఇది గత మూడు సంవత్సరాలలో అతిపెద్ద ఒక్కరోజు పతనం. దక్షిణ కొరియాలో కోస్పి 1.3% తగ్గింది. యూరోపియన్ మార్కెట్లలోనూ అస్థిరతలు నమోద య్యాయి, ఎందుకంటే అమెరికా–చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు అంతర్జాతీయ సరఫరా గొలుసులను ప్రభావితం చేస్తాయి. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇది నేరుగా, పరోక్షంగా తీవ్ర దెబ్బ. భారత మార్కెట్లు కూడా మంగళవారం లాభాల తర్వాత గురువారం భారీ నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 900 పాయింట్ల క్షీణతను నమోదు చేయగా, నిఫ్టీ కూడా 265 పాయింట్లు తగ్గింది. ట్రంప్ టారిఫ్ల వల్ల భారత్కి చైనాతో వాణిజ్యంలో పెరిగిన ఖర్చు మరియు అస్థిరతలు కొనసాగుతాయి.

అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడిదారుల నమ్మకం కూడా తగ్గిపోతోంది. ట్రంప్ టారిఫ్ల ప్రభావంతో నష్టపోయే కంపెనీలు తమ పెట్టుబడుల్ని తగ్గిస్తాయి, ఉద్యోగ అవకాశాలు తగ్గుతాయి. అంతర్జాతీయ కంపెనీలు అంచనాలకు తగ్గ ఫలితాలు ఇవ్వకపోవడంతో స్టాక్ వాల్యూషన్లు కూడా పడిపోతున్నాయి. ఇది అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహాన్ని నిలిపివేస్తుంది, దాంతో అభివృద్ధి చెందుతున్న దేశాల వృద్ధి ఆశలు బలహీనపడతాయి. ఇదిలా ఉంటే, వాణిజ్య సంక్షోభం అంతర్జాతీయ సంబంధాలలోనూ ఒత్తిడిని పెంచుతుంది. అమెరికా టారిఫ్లకు ప్రతిగా చైనా, యూరోప్, కెనడా వంటి దేశాలు కూడా ప్రతీకార చర్యలు చేపడతాయి. ఇది ఉత్పత్తి, సరఫరా, ధరల స్థిరత్వంపై ప్రభావం చూపుతుంది. ఆర్థిక అస్థిరత అంతర్జాతీయ పెట్టుబడిదారులను మరింత జాగ్రత్తగా వ్యవహరించేందుకు దారితీస్తుంది, దీని వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందకొడికి లోనవుతుంది. సంక్షిప్తంగా చెప్పాలంటే, అమెరికా మార్కెట్ల పతనం వాణిజ్య యుద్ధం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కలకలం రేపుతోంది. ఈ పరిణామాలు చిన్న దేశాల నుంచి పెద్ద దేశాల వరకూ ప్రతీ ఒక్కరిని ప్రభావితం చేస్తా యి. దీని పరిణామాలు వచ్చే నెలల్లో, సంవత్సరాల్లో మరింత స్పష్టంగా కనిపించే అవకాశముంది.

టారిఫ్ల ద్వారా దిగుమతులపై పన్నులు పెరిగినపుడు, అమెరికా లేదా ఇతర దేశాలు దిగుమతిచేస్తున్న వస్తువుల ధరలు పెరుగుతాయి. దీనితో వినియోగదారులు ఎక్కువ ధరలు చెల్లించాల్సి వస్తుంది. ఉదాహరణకు, చైనాలో తయారయ్యే ఎలక్ట్రానిక్ వస్తువులు, ఆటోమొబైల్ పతకాలు, మెటల్ ఉత్పత్తులు మరియు ఇతర శ్రేణి వస్తువుల ధరలు పెరుగుతాయి. దీంతో వాటిని ఇతర దేశాలకు దిగుమతులు చెయ్యడం కష్టమవుతుంది, కేవలం అమెరికా దేశానికి మాత్రమే కాకుండా ఇతర దేశాలకు కూడా ధరల పెరుగుదల సంభవిస్తుంది. ప్రస్తుఉత్పత్తి వ్యయాలు పెరిగినప్పుడు, సంస్థలు తమ ఉత్పత్తి ధరలను పెంచుతాయి. ఈ పెరిగిన ధరలు వినియోగదారులపై నేరుగా ప్రభావం చూపిస్తాయి. వినియోగదారులు అధిక ధరలను చెల్లించడానికి తగిన వనరులు లేకపోవడం వల్ల, వ్యాపారం మందగించడం, వినియోగం తగ్గడం జరుగుతుంది. ఇది ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచే పరిణామం అవుతుంది. ప్రవం

ఒకవేళ దిగుమతులకు పెరిగిన పన్నుల వల్ల విదేశాల నుండి వస్తువుల సరఫరా తగ్గిపోతే, దేశంలో ప్రాంతీయ ఉత్పత్తుల మీద కూడా ఒత్తిడి వస్తుంది. ఎందుకంటే, ఈ ఉత్పత్తులకు అవసరమయ్యే ముడిసరుకు విదేశాల నుండే వస్తుంది. . ఈ సరఫరా ఆగిపోయినప్పుడు, ప్రాంతీయ ఉత్ప త్తి ఖర్చులు పెరిగిపోతాయి. దీనితో ద్రవ్యోల్బణం మరింత పెరుగుతుం ది. ఇదే రకంగా, చమురు ధరల పెరుగుదల కూడా ద్రవ్యోల్బణాన్ని ప్రభావితం చేస్తుంది. మార్కెట్లో చమురు ధరలు పెరిగితే, ఇది కార్మికులకు, వ్యాపారాలకు మరియు ఇతర రంగాలకు పెద్ద భారం అవుతుంది. రవాణా ఖర్చులు, విద్యుత్ ఖర్చులు, ఉత్పత్తి ఖర్చులు అన్ని పెరిగిపోతాయి. దీని ప్రభావం అందరిపై నేరుగా ఉంటుంది.

ఈ ద్రవ్యోల్బణం వల్ల వినియోగదారులు తమ కొనుగోళ్లను తగ్గించి, ఖర్చులను తగ్గిస్తారు. తద్వారా వినియోగం క్షీణించి, వ్యాపారాలు, ఉద్యోగాలు కూడా తగ్గుతాయి. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకే విఘాతం ,దీని వల్ల ఆర్థిక మాంద్యం కూడా సంభవించే అవకాశం ఉంటుంది.

ఆర్థిక మాంద్యం అనేది దేశ ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి, ఉపాధి, వినియోగం తగ్గిపోయినప్పుడు, సంస్థలు మరియు ప్రజలు నష్టాలను ఎదుర్కొంటున్నప్పుడు ఏర్పడే పరిస్థితి. ఈ పరిస్థితి ప్రపంచంలో ఎక్కడైనా ఏర్పడినప్పుడు, అది అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక సంక్షోభానికి దారితీయవచ్చు. ట్రంప్ టారిఫ్ల కారణంగా అమెరికా మార్కెట్లు పతనమవ్వడం, దిగుమతులపై పెరిగిన పన్నుల కారణంగా ఉత్పత్తి వ్యయాలు పెరగడం, వినియోగదారుల గడువు కుదించడంలో, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు క్షీణించడంతో వృద్ధి మందగించింది. ట్రంప్ వెనక్కి తగ్గకపోతే ఇప్పటి పరిస్థితిలో మార్పు వచ్చే సూచనలు కనబడటం లేదు. ఏదేమైనా పడిపోతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థ అయినా ట్రంప్ లో మార్పు తెస్తుందేమో చూడాలి.

# రాణాకు చెక్ మేట్ పెట్టిన భారత్!

తేజస్వి
హైదరాబాద్

■ 2008 ముంబై పేలుళ్ళలో ప్రధాన నిందితుడు ■ ఎట్టకేలకు భారత్ కి ప్రత్యేక విమానంలో పంపినఅమెరికా ప్రభుత్వం ■ ఫస్ట్ వరల్డ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ అనే సంస్థముసుగలో సేవలు ■ చికాగోలో స్థిరపడి, పలు వ్యాపారాలుచేస్తున్న రాణా ■ రాణా మీద భారత న్యాయ వ్యవస్థ తీసుకునే చర్యల గురించి దేశమంతా ఆసక్తి



2008 ముంబై పేలుళ్ళలో ప్రధాన నిందితుడు అయిన డాక్టర్ తహవ్వుర్ రాణాను ఎట్టకేలకు అమెరికా ప్రభుత్వం భారత్ కి ప్రత్యేక విమానంలో పంపించింది. తహవ్వూర్ హుస్సేన్ రానా 1961 జనవరి 12న పంజాబ్ రాష్ట్రంలో చిచావట్నీ అనే పట్టణంలో జన్మించారు.

అతను కేడెట్ కాలేజ్ హసన్ అబ్దాల్ నుంచి పట్టభద్రుడయ్యాడు. అక్కడే అతను అమెరికాలో పుట్టిన అతని సహచర కుట్రకారుడైన డేవిడ్ హెడ్లేతో సన్నిహితంగా స్నేహం పెంచుకున్నాడు.రానా వైద్యాన్ని తన వృత్తిగా ఎంచుకొని, పాకిస్తాన్ ఆర్మీ మెడికల్ కార్ప్స్ కెప్టెన్ హోదాలో జనరల్ డ్యూటీ ప్రాక్టీషనర్గా పని చేశాడు. ఆ తరువాత అతను సైనిక సేవల నుంచి విరమించి, తన భార్యతో కలసి 1997లో కెనడాకు వలస వెళ్లాడు. రానా మరియు అతని భార్య (ఆమె కూడా వైద్యురాలే) 2001 జూన్లో కెనడియన్ పౌరసత్వం పొందారు, ఈ విధంగా వారు కెనడా దేశస్తులుగా అయ్యారు.

రానా చికాగోలో స్థిరపడ్డాక, పలు వ్యాపారాల్లో పాల్గొన్నారు.అతను ఫస్ట్ వరల్డ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ అనే సంస్థను స్థాపించాడు . ఇది చికాగో, న్యూయార్క్, టొరొంటో నగరాల్లో కార్యాలయాలతో ఉన్న ఇమ్మిగ్రేషన్ సేవల సంస్థ. అలాగే, అతను ఇస్లామిక్ నియమ నిబంధనల ప్రకారం మేకలు, గొర్రెలు మరియు ఆవులను చంపి మాంసాన్ని ఉత్పత్తి చేసే ఒక హలాల్ కేంద్రాన్ని కూడా స్థాపించాడు.ఇక అతను ఎవరితోనూ కలిసే వాడు కాదని ,పొరుగువారు చెప్పారు. అతని వ్యాపారాలకి తోడు, రానాకు ఒటావాలో కూడా ఒక ఇల్లు ఉంది, అక్కడ అతని తండ్రి, సోదరుడు నివసిస్తున్నారు.

అతని తండ్రి లాహోర్ సమీపంలోని ఒక హై స్కూల్లో ప్రిన్సిపల్గా పని చేశారు. ఈ కుటుంబం విద్యా రంగం మరియు సామాజిక సేవలలో సాధించిన ఘనతల వల్ల ప్రసిద్ధి చెందింది. రానా సోదరుల్లో ఒకరు పాకిస్తాన్ సైన్యంలో మానసిక వైద్య నిపుణుడిగా, రచయితగా ఉన్నారుబీ మరొకరు కెనడాలోని "ది హిల్ టైమ్స్" అనే రాజకీయ వార్తాపత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు.

2008 ముంబై దాడుల్లో ఇతని పాత్ర గురించి సాక్ష్యాలు దొరకలేదు.కానీ 2009 లో డానిష్ న్యూస్ పేపర్ 'జేజాయ్ ల్యాడ్స్ –పోస్టేన్ 'లో మహమ్మద్ ప్రవక్త గురించి వివాదాస్పదమైన కార్టూన్లు వచ్చాయి. ఆ సంస్థలోని ఉద్యోగులను చంపడానికి ఉగ్రవాదులు ప్లాన్ చేసారు. అందులో రాణా కూడా ఉన్నాడు. ఆ సంస్థ ఉద్యోగుల్లో అమెరికాకి చెందిన వారు కూడా ఉన్నారు.ఈ కేసు, ఒక పాకిస్తానీ మాజీ సైనిక అధికారి అమెరికాలో ఉగ్రవాద కుట్రలో నేరుగా పాల్గొన్నట్టు గుర్తించిన తొలి సందర్భాల్లో ఒకటి. ఇది అమెరికా దర్యాప్తు సంస్థల దృష్టిని ఆకర్షించింది, ఎందుకంటే అప్పటివరకు పాకిస్తాన్ ఆర్మీ మరియు ఉగ్రవాద సంస్థల మధ్య సంబంధాలపై అనుమానాలు ఉన్నప్పటికీ, రానా–హెడ్లే కుట్ర ద్వారా సైనికుల నేరుగా సంబంధం ఉన్నట్టు స్పష్టమైంది. పాకిస్తాన్ మిలిటరీ మరియు ఇంటెలిజెన్స్ విభాగాల కొంతమంది సభ్యులు, భారతదేశంపై దాడులకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు అప్పటికే వెలుగుచూశాయి. అమెరికా దర్యాప్తు సంస్థలు చేసిన విచారణలో ముంబై దాడుల్లో రాణా పాత్ర కూడా బయటపడింది. అప్పటికే ముంబై పేలుళ్ళ కేసును విచారిస్తున్న ఎన్ ఐ ఎ అమెరికా ఇచ్చిన సమాచారంతో అతని మీద కేసు నమోదు చేసింది.

2009 అక్టోబర్ 18న, చికాగోలోని ఓ'హేర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో రానా మరియు హెడ్లేను అరెస్టు చేశారు. వీరిద్దరి మీద ముంబై దాడులు మరియు డెన్మార్క్ దాడికి సంబంధించిన కేసుల్లో ఉగ్రవాదానికి సహకరించిన ఆరోపణలు ఉన్నాయి. విచారణలో రానా ముంబై దాడులకు కొంతకాలం ముందు అక్కడికి ప్రయాణించి, తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్లో ఉన్నాడని గుర్తించారు. ఇది దాడిలో ప్రధాన లక్ష్యాల్లో ఒకటి.రానా తన ఇమ్మిగ్రేషన్ కన్సల్టెన్సీ వ్యాపారం నిమిత్తంగా భార్యతో కలిసి హోటల్కి వచ్చానని చెప్పాడు. ఇది అతని రక్షణ వాదన అయినప్పటికీ, దర్యాప్తు అధికారులు దానిని నమ్మలేదు.

అతను హెడ్లేకు మద్దతుగా వలసపత్రాలు రూపొందించాడు, తద్వారా హెడ్లే పలు దేశాల్లో తిరుగుతూ ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగించగలిగాడు. హెడ్లే, రానా పేరుతో ముంబైలో ఒక బ్రాంచ్ ఆఫీస్ తెరిచాడు, ఇది అతనికి భారత్లో స్వేచ్ఛగా తిరగడానికి కవర్గా ఉపయోగపడింది.రానా, హెడ్లే మరియు పాకిస్తాన్లోని ఉగ్రవాద కార్యకర్తల మధ్య కమ్యూనికేషన్కు మధ్యవర్తిగా కూడా వ్యవహరించాడని ఆధారాలు ఉన్నట్లు ప్రాసిక్యూటర్లు తెలిపారు. అల్ ఖైదా ద్వారా రూపొందించిన ఒక వీడియోను హెడ్లే, రానాకు ఇచ్చాడు. ఇది డెన్మార్క్ దౌత్య కార్యాలయంపై జరిగిన దాడికి బాధ్యత వహించిన వీడియోగా గుర్తించబడింది. ఇది రానా ఉగ్రవాద కార్యకలాపాల్లో ఉన్నదన్న వాదనను బలపరిచింది.రానా తన రక్షణలో, తాను హెడ్లేకు సహకరించడం ఐ ఎస్ ఐ (పాకిస్తాన్ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్) అధికారిక ఆదేశాల కిందనని అనుకున్నానని చెప్పాడు. ఇది ప్రభుత్వ పనిగా భావించి సహకరించానని, ఉగ్రవాద కుట్రగా చూడలేదని వాదించాడు. కానీ న్యాయస్థానానికి ఇది నమ్మదగిన వాదనగా భావించబడలేదు.ఇలినాయిస్లోని యుఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు, 2008 ముంబై దాడుల్లో రానా నేరపూరితంగా పాల్గొలేదని తేల్చింది. కానీ అతను ఉగ్రవాద సంస్థలకు సహకారం అందించినందుకు 2013 జనవరి 17న 14 సంవత్సరాల జైలుశిక్ష విధించబడింది.రాభారతదేశం, రానా ను పట్టుకోవడానికి చాలా కాలం ప్రయత్నించింది. 2011లో భారత న్యాయస్థానం, రానాను ముంబై దాడుల్లో ప్రమేయం కలిగిన ఉగ్ర సంస్థలకు మద్దతు ఇచ్చినందుకు దోషిగా తేల్చింది. రానా తనపై ఉన్న ఆరోపణలను నిరాకరించి, సవాల్ చేసినా, అమెరికా ప్రభుత్వం భారత్కు మద్దతు ఇచ్చింది.2023 మే నెలలో, అమెరికా సుప్రీం కోర్టు తహవ్వూర్ హుస్సేన్ రానాను భారతదేశానికి అప్పగించడాన్ని (ఎక్స్ట్రడిషన్) ఆమోదించింది. ఈ నిర్ణయాన్ని అనంతరం 2025 ఫిబ్రవరి 13న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా ధృవీకరించారు .2025 ఏప్రిల్ 8న, రానా తన ఎక్స్ట్రడిషన్ను నిలిపివేయాలనే చివరి అభ్యర్థనను అమెరికా సుప్రీం కోర్టు తిరస్కరించిన తరువాత, భారత జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ ఐ ఏ )కు చెందిన అధికారులు అమెరికాకు చేరుకొని, రానాను అధికారిక కస్టడీలోకి తీసుకున్నారు.మొత్తం మీద రాణా 2025 ఏప్రిల్ 10న భారతదేశం, ఢిల్లీకి చేరుకున్నాడు.ఇక రాణా మీద భారత న్యాయ వ్యవస్థ తీసుకునే చర్యల గురించి దేశమంతా ఆసక్తితో ఎదురుచూస్తోంది. రాణాకి పడే శిక్ష తీవ్రవాదానికి భారత్ ఇచ్చే బదులే అవుతుంది.

# కృత్రిమ మేధస్సు : అద్భుతమా... అనర్థమా?



ననుబోలు రాజశేఖర్,
9885739808

■ సామాన్యుల నుండి ప్రముఖుల వరకు అందరికీ అవగాహన కల్పించాలి ■ కృత్రిమ మేధస్సు సద్వినియోగం వలన కలిగే అద్భుతాలు ఎన్నో ■ దుర్వినియోగం వలన కలిగే అనార్థాలు కూడా అన్నే ■ స్మార్ట్ వైద్య సహాయ సిస్టమ్స్, రోబోటిక్ సర్జరీలకు చాన్స్ ■ హ్యాకింగ్, సైబర్ మోసాలకు ఏఐ వాడబడే అవకాశముంది.

సినిమా ఈ ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ పరిచయం అవసరం లేని సుపరిచితమైన మాధ్యమం. వినోదాన్ని అందిస్తూనే ఎంత క్లిష్ట అంశంపైనైనా సరళీకృతంగా సామాన్యుల నుండి ప్రముఖుల వరకు అందరికీ అవగాహన కల్పించగల మాధ్యమమే సినిమా. సినిమా అనేది కేవలం వినోదమే కాదు అది ఒక కాలం, ఒక భావన, ఒక సాంకేతిక ప్రగతికి ప్రతిరూపం. బ్లాక్ అండ్ వైట్ సినిమాల కాలంలో ప్రముఖ దర్శకులు, జానపద బ్రహ్మ విఠలాచార్య దర్శకత్వంలో వచ్చిన అనేక జానపద చిత్రాల్లోని మాయాజాలం చూస్తున్న ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుండేది. ఆ చిత్రాల్లోని మాయల పకీరు ఎక్కడో ఉన్న మహారాజులను, రాణులను తన దగ్గర ఉన్న మాయాదర్పినిలో చూస్తుంటే, ఇలాంటి సంఘటనలు, సన్నివేశాలు నిజ జీవితంలో జరుగుతాయా అనే ఊహలు, సందేహాలు ప్రేక్షకుల మదిలో కలిగేవి. అంతేకాదు, మహానటుల సమ్మేళనంతో నిర్మించబడిన అద్భుత దృశ్యం కావ్యం మాయాబజార్ లో శశిరేఖ ప్రియదర్శని అనే దృశ్య పేటికలో ఎక్కడో ఉన్న అభిమన్యుని చూసి యుగల గీతాన్ని ఆలపిస్తున్నపుడు ప్రేక్షకుల హృదయాంతరంగాలలో ఓ మనోహరమైన అనుభూతి కలిగేది. అయితే, అప్పటి సినిమాల్లో ప్రేక్షకులుగా చూసిన ఆ వింత దృశ్యాలను, సాంకేతిక విప్లవంతో నేడు మన నిజం జీవితంలో ప్రత్యక్షంగా చూస్తామని ఆనాడు మనం కలలో కూడా ఊహించి ఉండం. ఆనాడు మాయల పకీరు మాయదర్పినిలో చూసినట్లు, శశిరేఖ ప్రియదర్శనిలో చూసినట్లు, నేడు మనం మన అరచేతిలోనే ఫోన్ సహాయంతో మొత్తం ప్రపంచాన్ని చూస్తున్నాము. అప్పటి దర్శకుల సృజనాత్మకత నేడు నిజమవుతుంది. భగవంతుడు సృష్టించిన మనిషి మేధస్సునే అనుకరించగలిగిన సాంకేతిక పరిజ్ఞానం కృత్రిమ మేధస్సు రూపంలో ఇప్పుడు మానవజాతినే శాసిస్తూ పాలిస్తుంది.

కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ – ఏఐ) అనే పదం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా చర్చింపబడుతూ విశ్వవ్యాప్త అంశంగా మారింది. ఫోన్ని ముఖ గుర్తింపుతో అన్లాక్ చేసిన క్షణం నుండి ఇష్టమైన వివిధ రకాల స్ట్రీమింగ్ సర్వీసెస్ పై వ్యక్తిగతమైన సిఫార్సులను చేసే వరకు కృత్రిమ మేధస్సు నిశ్శబ్దంగా తెర వెనుక పని చేస్తుంది. ఇది మానవ మేధస్సును అనుకరించే, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కలిగిన సాంకేతిక వ్యవస్థ. కృత్రిమ మేధస్సు మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, ప్రాక్టికల్ ఆటోమేషన్ వంటి వివిధ సాంకేతిక విభాగాలను కలిగి ఉంటుంది. కృత్రిమ మేధస్సు అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చింది. అయితే, మానవ ప్రగతికి దీని ప్రయోజనాలు చాలానే ఉన్నప్పటికీ, దీనిని దుర్వినియోగ పరచడం వల్ల మానవ మనుగడకి చాలా అనర్థాలే ఉన్నాయనేది చాలామంది విశ్లేషకుల వాదన. అందుకే, కృత్రిమ మేధస్సు అద్భుతమా లేదా అనర్థమా అనే ప్రశ్నపై సమగ్రంగా చర్చించుకోవడం అవసరం.

అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచాన్ని అబ్బురపరుస్తూ మానవ సమాజాన్ని శాసిస్తున్న కృత్రిమ మేధస్సు వివిధ రంగాలలో సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చి అనేక ప్రయోజనాలను సమాజానికి చేకూరుస్తుంది. అటువంటి రంగాలలో కొన్నిటిని మనం ఇప్పుడు విశ్లేషించుకుందాం. 1.ఆటోమేషన్ మరియు సామర్థ్యం: ఏఐ ద్వారా పరిశ్రమల్లో మానవీయ జోక్యం లేకుండానే పనులు జరిగిపోతున్నాయి. తయారీ, లాజిస్టిక్స్, డేటా ఎనలిసిస్ వంటి రంగాల్లో ఆటోమేషన్ వేగాన్ని పెంచుతోంది. సాఫ్ట్వేర్ మరియు హార్డ్వేర్ రంగాల్లో చిప్ డిజైన్, ప్రోగ్రామింగ్ సిస్టమ్స్ను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. 2.ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు: ఏఐ ఆధారిత రోగ నిర్ధారణ వ్యవస్థలు (ఏఐ డయాగ్నోస్టిక్స్) అధిక నాణ్యతతో, తక్కువ సమయంలో వ్యాధులను గుర్తిస్తున్నాయి. కృత్రిమ అవయవాలు (ఆర్టిఫీషియల్ ఆర్గాన్స్) అభివృద్ధి అవుతున్నాయి. స్మార్ట్ వైద్య సహాయ సిస్టమ్స్, రోబోటిక్ సర్జరీలు, ఏఐ –ఆధారిత డ్రగ్ డిస్కవరీ వల్ల చికిత్స మరింత ప్రభావవంతంగా మారింది. 3.విద్యా రంగంలో అభివృద్ధి: ఏఐ ఆధారిత వ్యక్తిగతీకరించిన విద్యా విధానాలు (పెర్సనలైజ్డ్ లెర్నింగ్) విద్యార్థుల విద్యను మెరుగుపరుస్తున్నాయి. బహుభాషా అనువాద సాధనాలు (లాంగ్వేజ్ ట్రాన్స్లేషన్ టూల్స్) విద్యను అందరికీ సులభతరం చేస్తున్నాయి.వర్చువల్ టీచర్లు, చాట్బాట్ లెర్నింగ్ అసిస్టెంట్లు విద్యార్థులకు సహాయంగా ఉంటున్నాయి.

4.వ్యాపార మరియు ఆర్థిక రంగంలో ప్రభావం: ఏఐ ఆధారిత మార్కెట్ విశ్లేషణలు వ్యాపార నిర్ణయాలను మెరుగుపరుస్తున్నాయి. ఫ్రాడ్ డిటెక్షన్ (ఫ్రాడ్ డిటెక్షన్) ద్వారా బ్యాంకింగ్ మరియు ఫైనాన్స్ రంగంలో మోసాలను తగ్గిస్తోంది. కస్టమర్ సపోర్ట్లో చాట్బాట్లు, వాయిస్ అసిస్టెంట్లు మెరుగైన సేవలను అందిస్తున్నాయి.

5.రోబోటిక్స్ మరియు ట్రాన్స్పోర్టేషన్లో విప్లవం: ఏఐ ఆధారిత స్వయంచాలక వాహనాలు (అటానమస్ వెహికల్స్) రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తున్నాయి. డెలివరీ డ్రోన్లు, ఆటోమేటెడ్ లాజిస్టిక్స్ ద్వారా సరుకు రవాణా వేగవంతంగా మారింది. స్మార్ట్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గుతున్నాయి. రహదారి భద్రత పెంపు తదితర రంగాల్లో ఏఐ సహకరిస్తోంది. 6. వినోదం మరియు గేమింగ్: గేమింగ్, కంటెంట్ సజెస్టషన్ సిస్టమ్స్ (నెట్ఫ్లిక్స్, యూట్యూబ్) వంటి వేదికల్లో ఏఐ వినియోగం విపరీతంగా పెరిగింది. ప్రస్తుత సమయంలో అత్యంత ఆధునిక సాంకేతిక విలువలతో, వ్యయంతో నిర్మిస్తున్న భారీ సినిమాలలో కృత్రిమ మేధస్సును విరివిగా వాడుతున్నారు.

. ప్రస్తుత డిజిటల్ యుగంలో కృత్రిమ మేధస్సు అనేది ఒక కీలకమైన సాంకేతిక పరిజ్ఞానంగా మారింది. ఇది మన దైనందిన జీవితాన్ని సులభతరం చేయడంలో, పరిశ్రమల వృద్ధిలో, ఆరోగ్య సంరక్షణ, విద్య, రవాణా మొదలైన అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. అయితే, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ సాంకేతికతను దుర్వినియోగం చేయడం వలన కొన్ని అనర్థాలను కూడా మానవ సమాజం ఎదుర్కొనవలసి వస్తుంది. కృత్రిమ మేధస్సు దుర్వినియోగం వలన కలిగే అనర్థాల గురించి ఇప్పుడు మనం విశ్లేషించుకుందాం. 1. నిరుద్యోగ సమస్య: ఏఐ వల్ల మానవులకు పని అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఆటోమేషన్ వల్ల అనేక ఉద్యోగాలు క్రమంగా అంత రించి పోతున్నాయి. ముఖ్యంగా, కస్టమర్ సపోర్ట్, మాన్యుఫ్యాక్చరింగ్, డ్రైవింగ్ రంగాల్లో పని చేస్తున్నవారికి ఇది ముప్పుగా మారింది. 2.గోప్యత మరియు భద్రత సమస్యలు: ఏఐ ఆధారిత సర్వైలెన్స్ సిస్టమ్స్ వ్యక్తిగత గోప్యతను ప్రమాదంలో పడేస్తున్నాయి. డీప్ఫేక్ టెక్నాలజీ ద్వారా తప్పుడు వీడియోలు, ఫేక్ న్యూస్ సృష్టించడం సాధ్యమవుతోంది. హ్యాకింగ్, సైబర్ మోసాలకు ఏఐ వాడబడే అవకాశముంది. 3.మానవ నియంత్రణ కోల్పోవడం: ఏఐ అనేక రంగాల్లో పూర్తిగా ఆధిపత్యం చెలాయిస్తే, మానవ నియంత్రణ తగ్గిపోతుంది. ఏఐ ఆధారిత ఆయుధ వ్యవస్థలు (అటానమస్ వెపన్స్) భవిష్యత్తులో మానవాళికి ముప్పుగా మారవచ్చు. 4.నైతిక మరియు చట్టపరమైన సమస్యలు: ఏఐ తీసుకునే నిర్ణయాలు ఎల్లప్పుడూ నైతికంగా సరైనవిగా ఉండవు. ఏఐ డేటాను తప్పుగా ఉపయోగించుకుంటే, అన్యాయ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఏఐ ఆధారిత నియామక ప్రక్రియల్లో (హై రింగ్ సిస్టమ్స్) వివక్షత కనిపించవచ్చు. 5. మానవ సృజనాత్మకత పై ప్రభావం: మనుషులు ప్రతి చిన్న విషయానికి కృత్రిమ మేధస్సు పై ఆధారపడుతూ ఉంటే తమ ఆలోచన శక్తిని క్రమక్రమంగా కోల్పోతారు తద్వారా మనుషులోని అద్భుతమైన సృజనాత్మక శక్తి క్రమక్రమంగా అంతరిం చిపోయే ప్రమాదం ఉంది. 6.మానవ సంబంధాలపై ప్రభావం: ఏఐ ఆధారి త రోబోట్లు, వర్చువల్ అసిస్టెంట్స్ వల్ల మానవ సంబంధాలు దెబ్బతిని మనిషి ఒంటరిగా మిగిలిపోయి తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే ప్రమాదం ఉంది. 7. యుద్ధ మరియు నేరాలలో వినియోగం: ఏఐ ఆధారిత ఆయుధ వ్యవస్థలు, మోసపూరిత టెక్నాలజీ మానవ సమాజానికి ముప్పుగా మారవచ్చు

ఈ వ్యాసం ముగింపు మాటగా కృత్రిమ మేధస్సు అనేది మనిషి సృజించిన ఒక గొప్ప సాంకేతిక అద్భుతం. కృత్రిమ మేధస్సు అద్భుతమా లేదా అనర్థమా అనేది దాని ఉపయోగం, ప్రయోజనాలు మరియు పరిమితులను మనం ఎలా నిర్వహిస్తామనే దానిపై ఆధారపడి ఉంటుంది. దీనిని సరైన మార్గంలో ఉపయోగించుకుంటే, మానవుని జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అద్భుత సాధనంగా మారుతుంది. కానీ, ఈ కృత్రిమ మేధస్సును ఉపయోగించడంలో నిర్దిష్టమైన నియంత్రణ లేకపోయినా, నైతిక మార్గదర్శక సూత్రాలను పాటించకపోయినా, చట్టపరమైన వ్యవస్థల ఆధీనంలో లేకపోయినా సాంకేతిక అద్భుతంగా కొనియాడబడుతున్న ఈ కృత్రిమ మేధస్సు మానవ సమాజానికి ప్రమాదకరమైన అనర్థంగా మారే అవకాశం పుష్కలంగా ఉంది. అందువల్ల, ఈ సాంకేతిక అద్భుతాన్ని అభివృద్ధి పరిచే దశలోనే సరైన నైతిక మార్గదర్శకాలను అనుసరించేలా, మానవ నియంత్రణ విధానాలను పాటించేలా, చట్టాల పరిమితులకు లోబడి పని చేసేలా దాని సాంకేతిక వ్యవస్థను సృజించాలి. సరైన నిబంధనలను, నైతిక మార్గదర్శక సూత్రాలను, మానవత్వ విలువలను, చట్టపరమైన పరిమితులను పాటిస్తే కృత్రిమ మేధస్సు నిజంగా ఓ అద్భుతమే...పాటించకపోతే సమాజానికి ఓ అనర్థమే. మానవులు సృష్టించిన%న% "కృత్రిమ మేధస్సు" వంటి సాంకేతికతలు మానవ మేధస్సును కొంత వరకు అనుకరించగలవు, కానీ దేవుడు మానవులకు జన్మతః ఇచ్చిన సహజ సిద్ధమైన సృజనాత్మకతను, భావోద్వేగాలను ఎప్పటికీ భర్తీ చేయలేవు .

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## కరకట్ట మీద దొంగబాబాల ఆక్రమణలసంగతి చూడండి

కృష్ణానది ఒడ్డున నదీపరివాహిక నిభందనలకువిరుద్ధంగా మంతెన రాజు ఆశ్రమము , గణపతి సచ్చిదానందాశ్రమము , ఇస్కాన్ మొదలైనవాటిని కూల్చటంలో విఫలమైనావని , గతంలో ఎక్కిక్యూటివ్ ఇంజనీర్ గాపనిచేసిన రవికుమార్ పైన విచారణకు ఆదేశించటం ఆశ్చర్యంగా ఉన్నది. వాటితోపాటు దొంగబాబాల ఆక్రమించిన భూముల్లో కూడావిచారణజరపాలి. జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసిన మొదట్లో " వేదిక " ను కూల్చి , అవకాశమున్నప్పటికీ శివక్షేత్రము , ఇస్కాన్ , గణపతి సచ్చిదానందాశ్రమము , మంతెన సత్య నారాయణ ఆశ్రమాలను కూల్చకుండా జేసీబీలు ఇంటికెళ్ళాయి. అపుడే హేతువాదసంఘం వాటిని కూల్చకుండా జేసీబీలు ఎందుకు వెనక్కువెళ్లాయో చెప్పమని ప్రశ్నించటం జరిగింది .వాటికి కొన్నిటికి నోటీసులు ఇచ్చామని , కొన్నింటికి ఇవ్వలేదనికూడా సమాధానం వచ్చింది . అయితే ఆక్రమణచేసే కట్టిన వాటికి నోటీసులు ఇవ్వటం ఏమిటి ? నేరుగావెళ్లి కొట్టెయ్యక ? దొంగతనం చేసినవారిని నువ్వెందుకు దొంగతనం చేసావని ముందుగా అడుగుతారా !! లేక అరెస్ట్ చేసి విచారిస్తారా ? మరి ప్రభుత్వభూములను ఆక్రమించినవారికి నోటీసులు ఇవ్వటం ఏమిటి ? నిరుపేద ప్రభుత్వభూమిలో గుడిసె వేసుకుంటే నేరుగావెళ్ళి కూలుస్తారుకదా ! అలాగే ఈఆక్రమణలనుకూడా కూల్చాలి ! అలాగే దాదాపు 20 సంవత్సరాలుగా తిరుపతిజిల్లాలో కల్కి , నెల్లూరి జిల్లాలో దొంగారామదూత లు కూడా ప్రభుత్వభూములు , పేదల అసైన్డ భూములు ఆక్రమించి ఆశ్రమాలపేరుతో మోసంచేస్తున్నారు. ఈ 20 సంవత్సరాలలో ఆక్రమణలను స్వాధీనము చేసుకోకుండా , దొంగస్వాములకు దాసోహమన్న జిల్లా అధికారులను సంగతియేమిటి ? .కనుక నెల్లూరుజిల్లా కలెక్టరు పైన , తిరుపతి జిల్లా కలెక్టరు పైనకూడా విచారణజరిపి , ప్రభుత్వభూములను స్వాధీనం చేసుకోవాలి . ఇంతకాలమునిర్లక్ష్యము వహించినందుకు శాఖా పరమైనచర్యలు తీసుకోవాలి. అలాగే కరకట్టమీద ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివెయ్యాలి .

నార్నెవెంకటసుబ్బయ్య , 9290617819

# భారీ లాభాలతో ముగిసిన మార్కెట్లు

దేశీయ స్టాక్మార్కెట్లు వారాంతాన్ని(శుక్రవారం) భారీ లాభాలతో ముగించాయి. ఉదయం గ్యాప్ అప్ ఓపెన్ అయిన మార్కెట్లు మార్నింగ్ సెషన్ అంతా లాభాల బాటలోనే పయనించాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కొంతమేర తగ్గినప్పటికీ మళ్లీ పుంజుకుని భారీ లాభాలతో మార్కెట్లు ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా మినహా చాలా దేశాలపై వాణిజ్య సుంకాలకు 90 రోజుల విరామం ప్రకటించిన తరువాత మిశ్రమ ఆసియా ధోరణుల మధ్య భారత ఈక్విటీ మార్కెట్లు భారీ ర్యాలీని చవి చూడటం విశేషం. ఇక, బీఎస్ఈ సెన్సెక్స్ 1310.11 పాయింట్లు (1.77 శాతం) లాభపడి 75,157.26 వద్ద స్థిరపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 429.40 పాయింట్లు లేదా 1.92 శాతం పెరిగి 22,828.55 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 షేర్లలో 47 షేర్లు లాభాల్లో ముగియటం నేటి ట్రేడింగ్ లో విశేషం. టాటా స్టీల్ 4.84 శాతం, జేఎస్డబ్ల్యూ స్టీల్ 4.81 శాతం, కోల్ ఇండియా 4.51 శాతం, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 4.43 శాతం లాభాలతో టాప్ గెయినర్లుగా ఇవాళ నిలిచాయి. ఇక, బీఎస్ఈ మిడ్ క్యాప్ 1.84 శాతం, స్మాల్ క్యాప్ 3.04 శాతం పెరిగాయి.



## హైడ్రోజన్ నిల్వ సాంకేతికతపై న్యూజిలాండ్ నిపుణులు సహాయం



కాంటర్బరీ విశ్వవిద్యాలయ నిపుణులు భూగర్భ హైడ్రోజన్ నిల్వ సాంకేతికత స్థితిపై ముఖ్యమైన కొత్త అంతర్జాతీయ నివేదికకు సహకరించారు.కాంటర్బరీ విశ్వవిద్యాలయం ఎర్త్ అండ్ ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ ప్రొఫెసర్ ఆండీ నికోల్ మరియు నేచురల్ రిసోర్సెస్ ఇంజనీర్ అసోసియేట్ ప్రొఫెసర్ డేవిడ్ డెంప్సే 12 మార్చి 2025న ప్రచురించబడిన కీలకమైన ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ నివేదికకు సహకరించారు. పరిశ్రమ మరియు విద్యారంగంలో ప్రపంచ నైపుణ్యంతో నెదర్లాండ్స్ నుండి బయటికి, యుహెచ్ఎస్ సాంకేతికతపై ఐఈఏ నివేదిక స్థిరమైన మరియు సమర్థవంతమైన శక్తి నిల్వ పరిష్కారాల కోసం పెరుగుతున్న అవసరాన్ని సూచిస్తుంది. ప్రపంచం పునరుత్పాదక ఇంధన వనరులకు మారుతున్నప్పుడు, హైడ్రోజన్ను భూగర్భంలో నిల్వ చేయగల సామర్థ్యం సరఫరా మరియు డిమాండ్ను సమతుల్యం చేయడానికి, కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి మరియు శక్తి భద్రతను పెంచడానికి ఒక మంచి పద్ధతిని అందిస్తుంది."ఇది ఆర్థిక వ్యవస్థలు మరియు శక్తి వ్యవస్థలను డీకార్బనైజ్ చేయడం గురించి మరియు మనం కలిసి పని చేయాలి. టీమ్వర్క్ చాలా ముఖ్యమైనది, కానీ అది సమగ్ర లక్ష్యం – మనం డీకార్బనైజ్ చేయాలి. అలా చేయకపోతే, సముద్ర మట్టాలు పెరుగుతూనే ఉంటాయి మరియు ఇది మరింత వేడిగా ఉంటుంది, మరింత సహజ ప్రమాదాలతో అది వేడెక్కుతుంది, "ప్రొఫెసర్ నికోల్ చెప్పారు.

## ఐక్యూ జెడ్10 సిరీస్ లాంచ్




హై-పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ ఐక్యూ, ఐక్యూ జెడ్10 మరియు ఐక్యూ జెడ్ 10xతో సహా భారతదేశంలో తన తాజా జెడ్10 సిరీస్ ను విడుదల చేయడం ద్వారా పరిశ్రమ బెంచ్ మార్క్ లను మరోసారి సెట్ చేస్తుంది. అత్యాధునిక పనితీరు మరియు అద్భుతమైన ఆవిష్కరణను అందించడానికి రూపొందించబడింది. శక్తివంతమైన కనెక్టివిటీ, ఇమ్మర్సివ్ ఎంటర్ టైన్ మెంట్ మరియు రోజంతా నమ్మదగిన పనితీరును కోరుకునే కళాశాల విద్యార్థుల కోసం ఐక్యూ జెడ్10 సిరీస్ రూపొందించబడింది. ఈ సిరీస్ వినియోగదారులను అప్రయత్నంగా మెగాటాస్క్ చేయడానికి, డైనమిక్ జీవనశైలిని నిర్వహించడానికి మరియు రోజంతా ఆత్మవిశ్వాసంతో కనెక్ట్ అవ్వడానికి శక్తినిస్తుంది.ఐక్యూ జెడ్10 ధర 8జిబి ౦128 జిబి కి రూ.21,999 (ప్రభావవంతమైన ధర రూ. 19,999)బీ 8జిబి ౦256జిబి కి రూ.23,999 (ప్రభావవంతమైన ధర రూ. 21,999) మరియు 12జిబి ౦256జిబి కి రూ.25,999 (ప్రభావవంతమైన ధర రూ. 23,999) మరియు ఏప్రిల్ 16, మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు ఆకర్షణీయమైన స్టెల్లార్ బ్లాక్ మరియు గ్లేసియర్ సిల్వర్ కలర్ వేరియంట్లలో అమ్మకానికి అందుబాటులో ఉంటుంది. ఐక్యూ జెడ్10ఎక్స్ 5జీ 6జీబీ౦128జీబీ వేరియంట్ ధర రూ.13,499 (ఎఫెక్టివ్ ధర రూ.12,499)బీ 8జీబీ128జీబీ వేరియంట్ ధర రూ.14,999 (రూ.13,999), 8జీబీ256జీబీ వేరియంట్ ధర రూ.16,499(దీని ధర రూ. 15,499) ఏప్రిల్ 22 మధ్యాహ్నం 12 గంటల నుంచి టైటానియం, అల్ట్రా మెరైన్ కలర్ వేరియంట్లలో లభించనుంది.

## ఎన్ఈపి లక్ష్యంకు క్లాస్మేట్ ఆల్ రౌండర్ తోడ్పాటు



న్యూ ఢిల్లీ : భారతదేశంలోని ప్రముఖ నోట్బుక్ , స్టేషనరీ బ్రాండ్ అయిన ఐటిసి యొక్క క్లాస్మేట్, న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో క్లాస్మేట్ ఆల్ రౌండర్ (సిఏఆర్) కార్యక్రమం యొక్క మూడవ ఎడిషన్ను ముగించింది. ఈ కార్యక్రమం భారతదేశం అంతటా 60 మంది అసాధారణ విద్యార్థులను ఒకచోట చేర్చింది, వారు రెండు కఠినమైన ముందస్తు రౌండ్ల పరీక్షల తర్వాత జాతీయ ఫైనలిస్టులుగా నిలిచారు. ఈ ఫైనలిస్టులు ప్రతిష్టాత్మకమైన ఆల్ రౌండర్ టైటిళ్ల కోసం పోటీ పడ్డారు. రెండు విభాగాలలో – జూనియర్ కేటగిరీ (6%–%8 తరగతులు), సీనియర్ కేటగిరీ (9%–%12 తరగతులు) ప్రాతినిధ్యం వహించిన ఈ ఫైనల్ లో ఎనిమిది మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ప్రతి విద్యార్థికి రూ. లక్ష నగదు బహుమతితో పాటు ప్రతిష్టాత్మకమైన క్లాస్మేట్ ఆల్ రౌండర్ 2024 ట్రోఫీని అందజేశారు.
2024 ఎడిషన్లో, భారతదేశంలోని ప్రధాన మల్టీ-స్కిల్ ఇంటర్-స్కూల్ ఛాలెంజ్ అయిన సిఏఆర్ , భారతదేశంలోని 14 నగరాల్లోని 700 పాఠశాలల నుండి 2.1 లక్షల మంది విద్యార్థుల భాగస్వామ్యంతో కొనసాగింది. ఫైనల్స్ కు కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ ఎగ్జామినేషన్స్ చైర్పర్సన్ డాక్టర్ జోసెఫ్ ఇమ్మాన్యుయేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాయనిర్ణేతల ప్యానెల్లో అపూర్వ చమారియా (గ్లోబల్ హెడ్, వెంచర్ క్యాపిటల్ మరియు స్టార్ట్-అప్ పార్టనర్షిప్ %ు% రచయిత) మరియు మనోజ్ మిట్టల్ ఉన్నారు. ఐటిసి లిమిటెడ్, విద్య మరియు స్టేషనరీ ఉత్పత్తుల వ్యాపార విభాగం చీఫ్ ఎగ్జిక్యూటివ్ వికాస్ గుప్తా మాట్లాడుతూ "క్లాస్మేట్ ఆల్ రౌండర్ 2024 ఎడిషన్ విజేతలందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. జాతీయ విద్యా విధానం లక్ష్యాలకు అనుగుణంగా వైవిధ్యమైన నైపుణ్యాలను పొందడంలో విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి క్లాస్మేట్ కట్టుబడి ఉంది. క్లాస్మేట్ యొక్క మార్గదర్శక నినాదం "అభ్యాసాన్ని ఆస్వాదించండి". భారతదేశ విద్యార్థుల అభ్యాస ప్రయాణంలో మేము వారికి నిరంతరం సహచరుడిగా ఉండాలని కోరుకుంటున్నాము" అని అన్నారు.

# టిబిసి సలోన్ ప్రారంభించిన క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, : ప్రీమియం యునిసెక్స్ సలోన్, టిబిసి నూతనంగా హైదరాబాద్లోని హుడా లేఅవుట్ %ఖుాజ% వన్ భవనం 4వ అంతస్తులో ఏర్పాటు చేసిన టీబీసీ సలోన్ను అధికారికంగా క్రికెటర్, సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్హెచ్) ఆటగాడు నితీష్ కుమార్ రెడ్డి నేడు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి క్రికెటర్లు మార్కస్ స్టోనిస్, టీబీసీ వ్యవస్థాపకుడు జోర్డాన్ తబక్ మాన్, మాస్టర్ ఫ్రాంచైజ్ హోల్డర్ శ్రీ సాయి కృష్ణ, స్థానిక ఫ్రాంచైజ్ యజమానులు వీజే సన్నీ, దీపిక, అజయ్కుమార్ బాజిరెడ్డి, పినాక పాణి, ప్రశాంత్ తో పాటుగా నటులు ఓంకార్ మరియు సామ్రాట్ వంటి ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఫ్రాంచైజ్ యజమానులు వివిధ బ్యూటీ కోర్సుల ద్వారా తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఆసక్తి ఉన్న ఔత్సాహికుల కోసం టిబిసి కాడమీని కూడా ప్రారంభించారు.

నితీష్ కుమార్ మాట్లాడుతూ, "సాయి కృష్ణ తనకు మంచి స్నేహితుడన్నారు. ఆయనతో కలిసి ఈ సలోన్ ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. తమ తదుపరి మ్యాచ్కు రెండు రోజుల విరామం ఉన్నందున, తాను ఇక్కడకు రాకుండా ఉండలేకపోయానంటూ, రేపటి ఆటకు తాము సిద్ధమవుతున్నామన్నారు. గెలుపు మరియు ఓటములు క్రీడలో భాగమన్న ఆయన, ఇప్పటి వరకూ తాము చేసిన ప్రయాణం పట్ల సంతోషంగా వున్నామన్నారు.

# బాస్కిన్ రాబిన్స్ ఇండియా సమ్మర్ రేంజ్



భారతదేశపు అతిపెద్ద ఐస్ క్రీం బ్రాండ్ అయిన బాస్కిన్ రాబిన్స్, వేసవి సీజన్ కోసం తన సరికొత్త జెలాటో రేంజ్ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ లాంచ్ ద్వారా, బ్రాండ్ భారతదేశంలో ప్రీమియం డెజర్ట్ డెస్టినేషన్గా స్థిరపడేందుకు తన ప్రయాణాన్ని కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది, దాని సమర్పణలను విస్తరిస్తుంది మరియు సాంప్రదాయ ఐస్ క్రీం శ్రేణులను దాటి ఆనందం యొక్క సరిహద్దులను ముందుకు తీసుకువెళుతుంది. ఆర్థిక ఏడాది ముగింపు దశకు చేరుకోవడంతో, బాస్కిన్-రాబిన్స్ సంవత్సరానికి 20% అగ్రశ్రేణి వృద్ధిని అంచనా వేస్తోంది మరియు సంవత్సరానికి రెండంకెల విస్తరణపై దృష్టి సారిస్తోంది.వేసవి శ్రేణి కోసం, బాస్కిన్ రాబిన్స్ మూడు కొత్త కేటగిరీల జెలాటో ఆఫర్లను పరిచయం చేసింది: గెలాటో ఫ్లేవర్స్, జెలాటో సండేస్ మరియు కిడ్స్ రేంజ్ స్పెషల్ జెలాటో సండేస్. కొత్త గెలాటో రేంజ్ రిచ్, వెల్వెట్ టెక్స్చర్లు మరియు బోల్డ్ ఫ్లేవర్లను కలిగి ఉంది, ప్రతి ఒక్కటి ప్రామాణికమైన ఇటాలియన్ అనుభవాన్ని అందించడానికి ప్రీమియం పదార్థాలతో రూపొందించబడింది. ప్రవేశపెట్టిన జిలాటో రుచులలో చాక్లెట్ %ు% రోస్టెడ్ హాజెల్నట్ మరియు బ్లూబెర్రీ చీజ్కేక్ జెలాటో ఉన్నాయి.
గ్రేవిస్ గ్రూప్ (బాస్కిన్ రాబిన్స్) సిఈఓ%తీ%. మోహిత్ ఖట్టర్ మాట్లాడుతూ, "స్థిరమైన మార్కెట్ విశ్లేషణ మరియు ప్రత్యక్ష కస్టమర్ ఫీడ్బ్యాక్ ద్వారా వినియోగదారుల ప్రాధాన్యతలను అభివృద్ధి చేయడంపై లోతైన అవగాహనను మేము పెంపొందించుకున్నాము. ఈ అంతర్దృష్టి మా ఆవిష్కరణ వ్యూహాన్ని నడిపిస్తుంది, ఈ అద్భుతమైన ఎంపికను ప్రారంభించడంలో మాకు సహాయపడింది. మారుతున్న ప్రాధాన్యతలను అంచనా వేసే మరియు ప్రతిస్పందించే మా సామర్థ్యం భారతీయ మార్కెట్లో డెజర్ట్ ఆవిష్కరణలో ముందంజలో ఉంది మరియు అన్ని వయసుల వారికి ప్రీమియం, వినూత్న అనుభవాలను ఏడాది పొడవునా అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము." అని అన్నారు.

# 6 నెలల్లో 20,000 యూనిట్ల ఎంజి విండ్సర్ విక్రయం




దేశంలో అత్యధికంగా అమ్ముడైన ఈవీ ఎంజి విండ్సర్ మరో అద్భుతమైన మైలురాయిని సాధించిందని జెఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ఈరోజు ప్రకటించింది. ఇది ఇప్పుడు రికార్డు సమయంలో 20,000 యూనిట్ల విక్రయాలను నమోదు చేసిన అత్యంత వేగవంతమైన ఈవీ గా అవతరించింది – ఇది ప్రారంభించిన 6 నెలల్లోనే. ఎంజి విండ్సర్ మెట్రోలు మరియు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుండి అధిక అమ్మకాల ఊపందుకుంది, స్పష్టంగా ఈవీ సెగ్మెంట్లో ట్రెండ్ సెట్టర్గా మారింది.
,ఎంజి మోటార్ ఇండియా డైరెక్టర్ సేల్స్ %ు% మార్కెటింగ్ రాకేష్ సేన్ మాట్లాడుతూ, "ప్రారంభించినప్పటి నుండి, ఎంజి విండ్సర్ దాని అసాధారణమైన విలువ ప్రతిపాదనతో కార్ల కొనుగోలుదారులను ఆహ్లాదపరిచింది. కస్టమర్లు దాని భవిష్యత్ డిజైన్, సహజమైన సాంకేతిక లక్షణాలు, విశాలమైన క్యాబిన్, డ్రైవింగ్ అనుభవంతో పాటు డ్రైవింగ్ అనుభవంతో పాటు అన్నింటిని మెచ్చుకున్నారు. విండ్సర్, మేము మా వినూత్న విధానం ద్వారా భారతదేశంలోని ఈవీ ల చుట్టూ ఉన్న అనేక అపోహలను విజయవంతంగా పరిష్కరించామన్నారు.
ఎంజి విండ్సర్ సాంప్రదాయిక విభజన భావనను అధిగమించి భవిష్యత్ 'ఏరోగ్లైడ్' డిజైన్ లాంగ్వేజ్తో వస్తుంది. లోపల, కారు బిజినెస్-క్లాస్ సౌకర్యంతో అందించబడింది, ఇందులో 'ఏరో లాంజ్' సీట్లు 135 డిగ్రీల వరకు వాలుగా ఉండేలా అత్యంత సౌకర్యాన్ని అందిస్తాయి. అదనంగా, సెంటర్ కన్సోల్లో భారీ 15.6" గ్రాండ్వ్యూ టచ్ డిస్ప్లే, స్పష్టమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది.

# గూగుల్ క్లౌడ్తో చేతులు కలిపిన మణిపాల్ హాస్పిటల్స్




లాస్ వేగాస్ – క్లౌడ్ నెక్స్ట్ '25, లాస్ వేగాస్ – భారతదేశంలోని అతిపెద్ద మరియు అత్యంత విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ ప్రదాతలలో ఒకటైన మణిపాల్ హాస్పిటల్స్, %ూ×%– పవర్డ్ డిజిటల్ హెల్త్కేర్ యొక్క కొత్త శకానికి నాంది పలికేందుకు గూగుల్ క్లౌడ్తో చేతులు కలుపుతున్నట్లు ఈరోజు ప్రకటించింది. పేషెంట్ కేర్ వాల్యూ చైన్లో ఆపరేషనల్ ఎఫిషియెన్సీని నడపడానికి గూగుల్ క్లౌడ్ నుండి అత్యాధునిక కృత్రిమ మేధస్సు, అధునాతన డేటా అనలిటిక్స్ మరియు సురక్షిత క్లౌడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ని ఉపయోగించడం ఈ భాగస్వామ్యంలో ఉంటుంది.
డెలాయిట్ నుండి మద్దతుతో, మణిపాల్ హాస్పిటల్స్ దాని ఈ ఫార్మసీ ప్లాట్ఫారమ్ మరియు ఏఐ ఆధారిత నర్సు హ్యాండ్ఆఫ్ సొల్యూషన్ను శక్తివంతం చేయడానికి %+శీశీస్త్రశ్రీవ% క్లౌడ్ యొక్క అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తోంది. మణిపాల్ హాస్పిటల్స్ ఫలితాలు ఈఫార్మసీ ఆర్డర్ ప్రాసెసింగ్ సమయాన్ని 15 నిమిషాల నుండి 5 నిమిషాల కంటే తక్కువకు తగ్గించాయని మరియు నర్స్ హ్యాండ్ఓవర్ వ్యవధిని 90 నిమిషాల నుండి కేవలం 20 నిమిషాలకు తగ్గించినట్లు చూపుతున్నాయి. ఇది నర్స్ హ్యాండ్ఆఫ్ సమయాన్ని 78% తగ్గించడానికి ఆసుపత్రి గొలుసును ఎనేబుల్ చేసింది, ప్రతి నెలా మిలియన్ల నిమిషాల సంరక్షకుని ఉత్పాదకతను అన్లాక్ చేస్తుంది.మణిపాల్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కార్తీక్ రాజగోపాల్ మాట్లాడుతూ, "మా కార్యకలాపాలకు కీలకమైన అధిక స్థాయి స్కేలబిలిటీ, పనితీరు మరియు భద్రతను అన్లాక్ చేయడంలో %+శీశీస్త్రశ్రీవ% క్లౌడ్ కీలకపాత్ర పోషిస్తోంది. మౌలిక సదుపాయాల నిర్వహణ భారం లేకుండా, క్లిష్టమైన వ్యాపార సమస్యలను పరిష్కరించడానికి మా బృందాలు తమ సమయాన్ని మరియు నైపుణ్యాన్ని వెచ్చించగలిగాయి."

# రాజీవ్ గాంధీ క్రికెట్ స్టేడియంలో వి 5జి




దేశాన్ని టి 20 క్రికెట్ ఫీవర్ ఊపిస్తోన్న తరుణంలో , వి తమ 5జి సేవలను హైదరాబాద్లోని రాజీవ్ గాంధీ క్రికెట్ స్టేడియంలో అందుబాటులోకి తీసుకువచ్చింది. హైదరాబాద్లోని క్రికెట్ ప్రేమికులు ప్రత్యక్షంగా క్రికెట్ వీక్షిస్తూనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ అనుభవాలను పొందటానికి, స్టేడియంలో సౌకర్యవంతంగా 5జి కనెక్టివిటీని అందించడానికి వి తన నెట్వర్క్ మౌలిక సదుపాయాలను విస్తృతం చేసింది.రాజీవ్ గాంధీ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్ లను ప్రత్యక్షంగా వీక్షించటానికి హాజరయ్యే వేలాది మంది ప్రేక్షకులకు హై-స్పీడ్ కనెక్టివిటీని నిర్ధారించడానికి, వి అదనపు 5జి నెట్వర్క్ సైట్లను ఏర్పాటు చేసింది. బిటిఎస్ మరియు మాసివ్ మిమో వంటి సాంకేతికతలతో దాని నెట్వర్క్ను బలోపేతం చేసింది. ఈ నెట్వర్క్ విస్తరణను ఉత్తమ డిజిటల్ అనుభవాన్ని అందించడానికి చేయడం జరిగింది, కిక్కిరిసిన స్టేడియంలలో కూడా అభిమానులు వేగవంతమైన, నమ్మదగిన కనెక్టివిటీని ఆస్వాదించగలరని ఇది నిర్ధారిస్తుంది. ప్రత్యక్ష ప్రసారం చేసే క్షణాలు అయినా రీల్స్ అప్లోడ్ చేయడం లేదా స్నేహితులతో కనెక్ట్ అయి ఉండటం అయినా మ్యాచ్-డే అనుభవాన్ని మెరుగుపరచడానికి వి 5జి సిద్ధంగా ఉంది.
5జి -ఆధారిత హ్యాండ్సెట్లు ఉన్న వి కస్టమర్లు తమ మొబైల్ సెట్టింగ్లలో 5జి వినియోగాన్ని ఆన్ చేయడం ద్వారా స్టేడియంలో వి 5జిని ఆస్వాదించవచ్చు.వి 5జి ఇప్పుడు భారతదేశంలోని 11 స్టేడియంలలో అందుబాటులో ఉంది
రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం లో ఈ 5%+% సేవలను క్రికెట్ అభిమానులకు అందుబాటులోకి తీసుకురావటం అనేది భారతదేశంలోని 11 ప్రముఖ స్టేడియంలలో వి 5జి యొక్క సేవలను అందరికీ చేరువ చేయాలనే వి యొక్క వ్యూహంలో భాగం. ఈ స్టేడియం లలో ఈడెన్ గార్డెన్స్ (కోల్కతా), నరేంద్ర మోదీ స్టేడియం (అహ్మదాబాద్), ఎం. చిన్నస్వామి స్టేడియం (బెంగళూరు), మహారాజా యాదవీంద్ర సింగ్ క్రికెట్ స్టేడియం (చండీగఢ్), ఎం. ఎ. చిదంబరం స్టేడియం (చెన్నై), అరుణ్ జైట్లీ స్టేడియం (ఢిల్లీ), రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం (హైదరాబాద్), సవాయ్ మాన్సింగ్ స్టేడియం (జైపూర్), ఎకానా స్టేడియం (లక్నో), వాంఖడే స్టేడియం (ముంబై), మరియు డాక్టర్ %.ా.=ాజూా-ఎణజూా% స్టేడియం (విశాఖపట్నం) ఉన్నాయి.

## అరవింద్ స్టోర్ 'మేడ్ ఫర్ యు, స్టిచ్డ్ ఫర్ ఫ్రీ' ఆఫర్



పూర్తి జీవనశైలి ఫ్యాషన్ గమ్యస్థానమైన అరవింద్ స్టోర్, భారతదేశం అంతటా ఉచిత స్టిచింగ్ సేవలను అందిస్తూ 'మేడ్ ఫర్ యు, స్టిచ్డ్ ఫర్ ఫ్రీ'ని ఆఫర్ ను తీసుకువచ్చింది . ఈ కార్యక్రమం సౌకర్యవంతంగా , వ్యక్తిగతీకరించిన షాపింగ్ అనుభవాన్ని నిర్ధారిస్తుంది, స్టిచింగ్ ఇబ్బందులను తొలగిస్తుంది . పరిపూర్ణ ఫిట్ను అందిస్తుంది.అరవింద్ లిమిటెడ్లోని నిట్స్ &రిటైల్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ ప్రణవ్ దేవ్ మాట్లాడుతూ, "ది అరవింద్ స్టోర్లో, మా కస్టమర్లకు కస్టమ్ టైలరింగ్లో సాటిలేని అనుభవాన్ని అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా 'మేడ్ ఫర్ యు, స్టిచ్డ్ ఫర్ ఫ్రీ' కార్యక్రమం అత్యున్నత ప్రమాణాల పనితనం , నాణ్యతను కొనసాగిస్తూ కస్టమ్ టైలరింగ్ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి రూపొందించబడింది" అని అన్నారు. ఈ ఆఫర్ తో పాటుగా , ది అరవింద్ స్టోర్ ముడతలు పడనట్టి , అత్యుత్తమ సౌకర్యం అందించే 300 కి పైగా శైలులను కలిగి ఉన్న కొత్త లినెన్ కలెక్షన్ను ఆవిష్కరించింది. నాణ్యత మరియు ఆవిష్కరణలపై దృష్టి సారించి, ది అరవింద్ స్టోర్ ఫ్యాషన్ రిటైల్ను పునర్నిర్వచించడం కొనసాగిస్తోంది.

# ఆర్బిఐ మానిటరీ పాలసీ బాగుంది



"గ్లోబల్ ఎకానమీలో ఉన్న అనిశ్చితి – భౌగోళిక రాజకీయ ప్రమాదాల నుండి ప్రపంచ ద్రవ్యతను కఠినతరం చేయడం వరకు – భారతదేశ వృద్ధి కథ స్థితిస్థాపకంగా మరియు భవిష్యత్తు– సిద్ధంగా ఉండేలా చూసుకోవడం అత్యవసరం. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి, తన వైఖరిని 'సదు–పాయం'కి మార్చాలని ఆర్బిఐ నిర్ణయం స్పష్టమైన సంకేతం. అన్నారు యోగేష్ చిప్లోంకర్, క్రెడిట్ సొల్యూషన్స్, ఇండియా హెడ్ ఆఫ్ అయాన్వినియోగదారులకు మరియు వ్యాపారాలకు సమానంగా, ఈ చర్య తక్కువ రుణ ఖర్చులు మరియు గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు మరియు ఇతర రుణాలపై ఈఎంఐ%×%లలో సంభావ్య తగ్గుదలకి అనువదించాలి – వినియోగదారుల చేతుల్లో ఎక్కువ పునర్వినియోగం

# సానుకూలంగా రేపో రేటు తగ్గింపు



రాబోయే సంవత్సరంలో. ప్రపంచ మందగమన స్థాయిని బట్టి మారుతుం దనిపిస్తోం దన్నారు కోటక్ మహీంద్రా బ్యాంక్ చీఫ్ ఎకనామిస్ట్, ఉపాస్న భరద్వాజ్ అన్నారు, "రెపో రేటును 25 బిపి తగ్గించి, దాని వైఖరిని అనుకూల తకు మార్చాలనే ఎంపిసినిర్ణయం అంచనాలకు అనుగుణంగా ఉంది. పెరుగుతున్న అంతర్జాతీయ సంక్షోభం మరియు దాని స్పిల్ఓవర్లు భారత వృద్ధి మందగమనానికి ఎంపిసి అదనపు స్కోప్ 1 స్కోప్ తగ్గింపు కోసం 1 స్కోప్ స్కోప్ 1-5 స్కోప్ను మరింత లోతుగా తగ్గించాలని మేము గమనించామన్నారు ఉపాస్నా భరద్వాజ్, చీఫ్ ఎకనామిస్ట్, కోటక్ మహీంద్రా బ్యాంక్.

## ఏసీ సెగ్మెంట్లో శాంసంగ్ అనూహ్య అమ్మకాలు



గురుగ్రామ్ : భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ తన ఎయిర్ కండీషనర్ల అమ్మకాలు జనవరి మరియు మార్చి, 2025 మధ్య 2 రెట్లు పెరిగాయని, పరిశ్రమ వృద్ధిని 20-25% అధిగమించిందని తెలిపింది. పరిశ్రమ-ప్రముఖ వృద్ధి భారతదేశంలో క్యాలెండర్ సంవత్సరం మొదటి త్రైమాసికంలో శాంసంగ్ 10% మార్కెట్ వాటాను పొందడంలో సహాయపడింది. "మా ఏసీ వ్యాపారం బలమైన వేగంతో వృద్ధి చెందుతోంది. మార్చి త్రైమాసికంలో, మేము 2%౮% వృద్ధిని సాధించాము, ఇది మా అంతర్గత అంచనాల ప్రకారం 10% మార్కెట్ను సురక్షితంగా ఉంచడంలో మాకు సహాయపడింది. మేము పరిశ్రమలో వృద్ధికి నాయకత్వం వహించబోతున్నామని మరియు మెరుగైన వృద్ధితో మాకు మంచి మార్కెట్ వాటా కూడా ఉంటుందని మేము విశ్వసిస్తున్నాము," అని శాంసంగ్ డిజిటల్ ఉపకరణాల వైస్ ప్రెసిడెంట్, గుఫ్రాన్ ఆలమ్ అన్నారు.

## సిగ్నేచర్ గ్లోబల్ రూ. 102.9 బిలియన్ల వార్షిక ప్రీ-సేల్స్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 9, 2025: భారతదేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన సిగ్నేచర్ గ్లోబల్ (%దీూజు: 543990ఎచీూజు: ూ×+చీూా–ుఖ=జు%), గత ఆర్థిక సంవత్సరం (2025)లో అత్యధిక వార్షిక ప్రీ-సేల్స్ రూ. 102.9 బిలియన్ నమోదు చేసినట్లు వెల్లడించింది. ఆర్థిక సంవత్సరం 2025 లో ఇయర్ ఆన్ ఇయర్ 42% బలమైన వృద్ధిని నమోదు చేసింది. కస్టమర్ విశ్వాసం, సకాలంలో పూర్తి చేయటం , గురుగ్రామ్ , పరిసర మార్కెట్లలో విజయవంతమైన కొత్త ప్రారంభాల ద్వారా కంపెనీ రికార్డు స్థాయిలో రూ. 43.8 బిలియన్ల వార్షిక కలెక్షన్ లను సాధించింది, ఇది ఇయర్ ఆన్ ఇయర్ 41% పెరుగుదలను సూచిస్తుంది.

చైర్మన్ మరియు హోల్-టైమ్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, "మేము నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అధిగమించి, ఆర్థిక సంవత్సరం 2025ని ఉన్నతంగా ముగించడం పట్ల మేము సంతోషిస్తున్నాము . ఈ విజయం కేవలం ఒక మైలురాయి మాత్రమే కాదు, మా గృహ కొనుగోలుదారులు, ఛానెల్ భాగస్వాములు మరియు వాటాదారులు మాపై ఉంచిన లోతైన నమ్మకానికి నిదర్శనం అని అన్నారు.

సూర్య
హైదరాబాద్
శనివారం
12 ఏప్రియల్ 2025



## వెనక్కి తగ్గని చైనా.. అమెరికాపై సుంకాలు 125 శాతానికి పెంపు

బీజింగ్ : అమెరికా, చైనా )ల మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులను డ్రాగన్ ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. చైనా ఉత్పత్తులపై టారిఫ్లను యూఎస్ 145 శాతానికి పెంచితే.. డ్రాగన్ నుంచి అదే రియాక్షన్ వచ్చింది. అమెరికా ఉత్పత్తులపై సుంకాలను చైనా 125 శాతానికి పెంచింది.
చైనాపై విధించిన సుంకాలను మొత్తంగా లెక్కిస్తే 145శాతంగా ఉంటాయని గురువారం శ్వేతసౌధం కార్యనిర్వాహక ఉత్తర్వు వెల్లడించింది. ఈ నేపథ్యంలో తాము విధించిన 84 శాతం సుంకాలను 125 శాతానికి పెంచుతూ తాజాగా చైనా ప్రకటించింది. శనివారం నుంచి ఇవి అమల్లోకి వస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీనిని ఒక నంబర్ గేమ్గా అభివర్ణించిన మంత్రిత్వ శాఖ.. ఆర్థికంగా ఎలాంటి ప్రభావం ఉండదని వ్యాఖ్యానించింది. ఈ తతంగమంతా ఆచరణాత్మక ప్రాముఖ్యత లేనిదని, దీర్ఘకాలంలో రెండు దేశాలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని చెప్పింది. చైనా వస్తువులపై విధించిన పరస్పర సుంకాలను తొలగించే దిశగా అమెరికా నిర్ణయం తీసుకోవాలని కోరింది.
ఇకనుంచి యూఎస్ వేసే టారిఫ్లను తాము పట్టించుకోబోమని స్పష్టం చేసింది. వాషింగ్టన్ సుంకాలపై బీజింగ్ ప్రపంచ వాణిజ్య సంస్థలో దావా వేయనున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. అమెరికా విధించిన సుంకాలపై చైనా ప్రజల్లో ఆందోళనలు నెలకొన్నాయి. అమెరికాకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేసే కంపెనీలు ఉద్యోగులకు లేఆఫ్లు ప్రకటిస్తున్నాయని సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తుతున్నాయి.
సుంకాలపై అమెరికాతో తీవ్రంగా తలపడుతున్న చైనా కాస్త వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే. బెదిరింపులకు తలొగ్గబోమంటూనే చర్చలకు సిద్ధమని ప్రకటించింది. అమెరికా సుంకాల యుద్ధమే చేయాలనుకుంటే.. తుదివరకూ తామూ పోరాడతామని చైనా వాణిజ్యశాఖ అధికార ప్రతినిధి యాంగ్కియాన్ పేర్కొన్నారు. 'చైనాతో డీల్ చేయాలంటే.. ఒత్తిళ్లు, బెదిరింపులు, బ్లాక్మెయిళ్లు సరైన మార్గం కాదు. రెండు దేశాలు కలిసి కూర్చుని విభేదాల పరిష్కారానికి కృషి చేస్తాయని ఆశిస్తున్నాం. పరస్పర గౌరవం అనే సిద్ధాంతాల ఆధారంగా చర్చలు జరగాలి' అని యాంగ్కియాన్ అన్నారు.



# "సబ్కా సాత్, సబ్కా వికాస్" అభివృద్దే మా మంత్రం..!

**వారణాసిలో రూ.3880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన - ఆరోగ్య రంగానికి ప్రాధాన్యతనిస్తున్నాం**
**దేశంలో గత పదేళ్లుగా అభివృద్ధి వేగం అందుకుంది - కాశీ పురాతనమైనది కాదు, అది ప్రగతిశీలమైనది కూడా**
**వారణాసి సభలో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు**

వారణాసి : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం తన పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసిలో ప్రతిపక్షాలపై విమర్శలు చేశారు. దేశానికి సేవ చేయాలనే మా మంత్రం.. "సబ్కా సాత్, సబ్కా వికాస్" అని ఆయన అన్నారు. దేశం కోసం మేం అదే ఆలోచనతో ముందుకు సాగుతామన్నారు. అధికారం దక్కించుకోవడానికి పగలు రాత్రి ఆటలు ఆడే వారు కుటుంబ అభివృద్ధిపై మాత్రమే దృష్టి పెడతారని విమర్శించారు. "పరివార్కే సాత్, పరివార్ కా వికాస్" వాళ్ల నినాదం అంటూ ప్రధాని ఎద్దేవా చేశారు. వారణాసిలో ప్రధాని మోదీ రూ.3880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. గత 10 సంవత్సరాలలో బనారస్ ఎంతో అభివృద్ధి చెందింది. నేడు కాశీ పురాతనమైనది కాదు, అది ప్రగతిశీలమైనది కూడా. కాశీ ప్రేమకు నేను రుణపడి ఉన్నాను. కాశీ నాది, నేను కాశీకి చెందినవాడిని అని మోదీ పేర్కొన్నారు.
తన పార్లమెంటరీ నియోజకవర్గంలో అభివృద్ధి గురించి ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పూర్వాంచల్లో గతంలో ఆరోగ్య సౌకర్యాల కొరత ఉండేదని, కానీ నేడు కాశీ ఆరోగ్య రాజధానిగా మారుతోందని అన్నారు. ఈ రోజు ఢిల్లీ, ముంబైలలోని పెద్ద ఆసుపత్రులు మీ ఇంటి దగ్గరకు వచ్చాయి, ఇది అభివృద్ధి అంటే. గత 10 సంవత్సరాలలో మేం ఆసుపత్రుల సంఖ్యను పెంచడమే కాకుండా రోగుల గౌరవాన్ని కూడా పెంచాం. నేడు ఇండియా అభివృద్ధి, వారసత్వం రెండింటిలోనూ ముందుకు సాగుతోందని, కాశీ దీనికి ఒక అద్భుతమైన నమూనాగా మారుతోందని ప్రధాని వెల్లడించారు. చికిత్స కోసం భూమి అమ్ముకోవాల్సిన అవసరం లేదని, చికిత్స కోసం అప్పు తీసుకోవాల్సిన అవసరం లేదని, చికిత్స కోసం ఇంటింటికీ తిరిగే నిస్సహాయత ఇక ఉండదని ప్రధాని మోదీ అన్నారు. ఇప్పుడు మీ చికిత్సకు అయ్యే ఖర్చును ఆయుష్మాన్ కార్డు ద్వారా ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు.
"గత దశాబ్ద కాలంలో వారణాసి అభివృద్ధి వేగం పుంజుకుంది" అని ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఈ నగరం ఆధునికతను అలవర్చుకుంటూనే వారసత్వాన్ని కాపాడుకుంటూ వెలుగులీనే భవిష్యత్తుకు సంసిద్ధమవుతోందన్నారు. పూర్వాంచల్ ఆర్థిక చిత్రంలో కేంద్రస్థానం దక్కించుకున్న కాశీని ఇక పురాతన నగరంగా కాక, ప్రగతిశీల నగరంగా గుర్తించవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. కాశీ విశ్వేశ్వరుడు పూన్చిన అభివృద్ధి రథాన్ని అధిరోహిస్తున్న కాశీ, పూర్వాంచల్ ను ఆ బాటపై ముందుకు తీసుకువెళుతోందని వ్యాఖ్యానించారు.
కాశీ, పూర్వాంచల్ లోని ప్రాంతాలకు సంబంధించి నేడు ప్రారంభించిన పలు అభివృద్ధి ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల గురించి ప్రస్తావిస్తూ, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ద్వారా రహదారి అనుసంధానం బలపడుతుందని, ప్రతి ఇంటికీ నీటి వసతి కల్పించాలన్న ఆశయం నెరవేరగలదని, విద్య, ఆరోగ్యం, క్రీడా సదుపాయాలు మెరుగవుతాయని చెప్పారు. పూర్వాంచల్ ను అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దడంలో భాగంగా యువతకు, ప్రతి ప్రాంతానికి, కుటుంబానికి మెరుగైన వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. తాము ప్రవేశపెడుతున్న పథకాల ద్వారా ప్రతి కాశీ పౌరుడూ లబ్ధి పొందగలడంటూ వారణాసి, పూర్వాంచల్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.
నేడు జ్యోతిబా ఫూలే జయంతి సందర్భాన్ని గుర్తు చేసుకున్న ప్రధాని%ూ% మహిళా సాధికారత, ఆత్మ విశ్వాస పెంపు, సమాజ సంక్షేమానికి మహాత్మా జ్యోతిబా ఫూలే, సావిత్రీబాయి ఫూలేలు తమ జీవితాలను అంకితం చేశారని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించేందుకు తాము చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వివరించారు. తమ ప్రభుత్వం 'సబ్కా సాథ్, సబ్కా వికాస్' అనే సూత్రాన్ని నమ్మి ఆచరిస్తోందని స్పష్టం చేశారు. పూర్వాంచల్ లో పశువులను పెంచుతున్న కుటుంబాలను అభినందించిన శ్రీ మోదీ, ఈ పనిలో ఎంతో శ్రమిస్తున్న మహిళలు ఈ ప్రాంతానికే స్ఫూర్తిదాతలుగా ఉన్నారని కొనియాడారు. ఈ మహిళలపై ఉంచిన విశ్వాసం అద్భుతమైన ఫలాలను ఇచ్చి, చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్ బనాస్ పాల ఉత్పత్తి కేంద్రంతో అనుబంధమున్న పశువుల పెంపకందారులకు బోనస్ సొమ్మును బదిలీ చేసే అంశాన్ని ప్రధాని ప్రస్తావించారు. రూ. 100 కోట్లకు పైగా బోనస్ రూపంలో పంపిణీ చేసిన సొమ్మని బహుమతిగా అందించలేదని, వారి నిబద్ధతకు, శ్రమకి గుర్తింపుగా అందజేశామని అన్నారు. శ్రమ, పట్టుదల వెలకట్టలేనివని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.
పూర్వాంచల్ లో నివసించే మహిళలు ఒకప్పుడు ఉపాధి గురించి చింతిస్తే, నేడు వారే "లఖ్ పతీ దీదీలు' గా మారి ప్రగతి మార్గంలో పయనిస్తున్నారన్నారు. బనాస్ డైరీ%ూ% కాశీలో నివసించే వేలాది మంది కుటుంబాల్లో, నగర ముఖచిత్రంలో పరివర్తనకు మూలమని శ్రీ మోదీ అన్నారు. శ్రమకు తగిన గుర్తింపునిచ్చిన బనాస్ డైరీ, కాశీవాసుల ఆశలకు, ఆశయాలకు రెక్కలు తొడిగిందన్నారు. ఇటువంటి ప్రగతి ఈ ప్రాంతానికే పరిమితమవలేదని, దేశంలోని అన్ని ప్రాంతాల్లో ఈ మార్పుని స్పష్టంగా గమనించవచ్చని చెప్పారు. "పాల ఉత్పత్తిలో నేడు భారత్ ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో ఉంది. గత దశాబ్దంలోనే పాల ఉత్పత్తిలో 65 శాతం వృద్ధి నమోదైంది" అని చెప్పారు. లక్షలాది మంది రైతులు, పశు పోషకులు గత పదేళ్ళుగా చేసిన కృషి వల్లే ఈ ఘనత సాధ్యమైందని కితాబిచ్చారు. పాడిపరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, వాటి అమలుని వేగవంతం చేసిందని చెబుతూ, పాడి రైతులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డులను అందించి, రుణ మొత్తాన్నీ పెంచామని, సదుపాయాలను మెరుగుపరిచామని, పలు రాయితీలు కల్పించామని వివరించారు. పశువుల్లో తీవ్ర ఇబ్బందులను కలిగించే ఫుట్ అండ్ మౌత్ వ్యాధి కట్టడికి ఉచిత టీకా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రధానమంత్రి వెల్లడించారు. పాల సేకరణ క్రమ పద్ధతిలో సాగేందుకు 20,000 పాడి సహకార సమాఖ్యల పునరుద్ధరణ పనులు చేపట్టిన ప్రభుత్వం, లక్షలాది మంది కొత్త సభ్యులతో సమాఖ్యల పరిపుష్టికి కృషి చేసిందని చెప్పారు. దేశవాళీ పశుజాతుల అభివృద్ధిపై దృష్టి సారించాలన్న ప్రధాని, రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా మేలిమి జాతుల పెంపకం కోసం శాస్త్రీయమైన పద్ధతులు అవలంబించాలని సూచించారు. తాము ప్రవేశపెట్టిన పథకాలు పశుపోషకులకు మెరుగైన అవకాశాలు, కొత్త మార్కెట్లు, కొత్త అభివృద్ధి అవకాశాలను కల్పించేందుకు ఉద్దేశించినవని శ్రీ మోదీ వివరించారు.






పూర్వాంచల్ ప్రాంతంలో అభివృద్ధి ఆశయాన్ని వ్యాప్తి చేసినందుకు బనాస్ డైరీ కాంప్లెక్సుకు ప్రధాని అభినందనలు తెలియజేశారు. డైరీ ఈ ప్రాంతంలో మేలు జాతి గిర్ ఆవులను పాడి రైతులకు అందించిందని, వాటి సంఖ్య క్రమంగా పెరుగుతుండడంతో అవసరమైన గ్రాసాన్ని అందించేందుకు వారణాసిలో ఏర్పాట్లు ప్రారంభించిందని అభినందనలు తెలియజేశారు. పూర్వాంచల్ లోని లక్షమందికి పైగా పాడి రైతుల నుంచి పాలను సేకరిస్తున్న బనాస్ డైరీని ప్రశంసించిన శ్రీ మోదీ, పాడి రైతుల సాధికారతకు, వారి జీవనోపాధి మెరుగుదలకు ఈ చర్య దోహదపడుతోందన్నారు.
సీనియర్ సిటిజన్లకు ఆయుష్మాన్ వయో వందన కార్డులను పంపిణీ చేయడం తనకు దక్కిన విశిష్ట అవకాశమని ప్రధానమంత్రి అన్నారు. వారి ముఖాల్లో కనిపిస్తున్న సంతృప్తి.. ఈ పథకం విజయవంతం అయిందనడానికి నిదర్శనమని తెలిపారు. వృద్ధుల ఆరోగ్యం పట్ల కుటుంబసభ్యులకున్న ఆందోళనల గురించి తెలియజేస్తూ.. 10-11 ఏళ్ల క్రితం పూర్వాంచల్లో వైద్య సేవలు పొందడానికి ఇబ్బందులు ఎదురయ్యేవని తెలిపారు. "ప్రస్తుతం కాశీ ఆరోగ్య రాజధానిగా మారింది" అంటూ ఈ ప్రాంతంలో సాధించిన అభివృద్ధి గురించి వివరించారు. అధునాతన సౌకర్యాలున్న ఆసుపత్రులు ఒకప్పుడు ఢిల్లీ, ముంబయి లాంటి నగరాలకు మాత్రమే పరిమితమై ఉండేవని, ఇప్పుడు ప్రజల ఇళ్లకు చేరువలో ఉన్నాయని పేర్కొన్నారు. పౌరులకు అవసరమైన సదుపాయాలనూరికి అందుబాటులోకి తీసుకురావడమే అభివృద్ధి సారాంశమని చెప్పారు.

**కాశీలోని ప్రతి ప్రాంతం విభిన్నం..**

కాశీలోని ప్రతి ప్రాంతానికి భిన్నమైన సంస్కృతి ఉందని, ప్రతి వీధిలో భారతదేశం విభిన్న రంగు కనిపిస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ఈ రోజు కాశీని సందర్శించే వారెవరైనా అక్కడి సౌకర్యాలను ప్రశంసిస్తారు. భారతదేశ ఆత్మ దాని వైవిధ్యంలో ఉందని, కాశీ దాని అత్యంత అందమైన చిత్రం అని మోదీ అభివర్ణించారు. ఇక్కడ గంగా ప్రవాహంతో పాటు భారతదేశ చైతన్య ప్రవాహం కూడా ఉంది అని పేర్కొన్నారు.



## తమిళనాడు బీజేపీ కొత్త అధ్యక్షుడుగా నైనార్ నాగేంద్రన్

**అన్నామలై స్థానంలో నాగేంద్రన్ బాధ్యతలు**



చెన్నై: తమిళనాడు బీజేపీ కొత్త అధ్యక్షుడుగా తిరునల్వేలి శాసనసభ్యుడు నైనార్ నాగేంద్రన్ పగ్గాలు చేపట్టనున్నారు. ప్రస్తుతం రాష్ట్ర బీజేపీ చీఫ్గా ఉన్న అన్నామలై స్థానంలో నాగేం ద్రన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ పదవికి నాగేంద్రన్ ఒక్కరే శుక్రవారం నాడు నామినేషన్ వేశారు. దీంతో ఆయన నియామకం ఖాయమైంది. నాగేంద్రన్ పేరును అన్నామలై ప్రతిపాదించగా, పార్టీ ఇతర నేతలు బలపరిచారు. కాగా, నాగేంద్రన్ నియామకానికి సంబంధించిన అధికారిక ప్రకటన ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారంనాడు ప్రకటించనున్నారు.
**నాగేంద్రన్ ఎవరంటే..**నైనార్ నాగేంద్రన్ ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. తొలుత ఆయన అన్నాడీఎంకేలో పనిచేశారు. ప్రస్తుతం ఆయన తిరునల్వేలి నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. టీనగర్లోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఆయన శుక్రవారంనాడు నామినేషన్ వేశారు. ఆయన పేరును బీజేపీ ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై, కేంద్ర మంత్రి ఎల్.మురుగన్, కేంద్ర మాజీ మంత్రి పొన్ రాధాకృష్ణన్, పార్టీ ఎమ్మెల్యే, మహిళా మోర్చా ప్రెసిడెంట్ వనతి శ్రీనివాసన్ ప్రతిపాదించారు.పార్టీ అధ్యక్షుడి రేసులో తాను లేనని అన్నామలై ఇప్పటికే ప్రకటించారు.

## జర్మనీలో ఉగాది, శ్రీరామనవమి వేడుకలు



జర్మనీలోని ఫ్రాంక్ఫర్ట్లో తెలుగు వెలుగు ఇ.వి. ఆధ్వర్యంలో ఉగాది, రామనవమి వేడుకలను తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ్రాంక్ఫర్ట్ మేయర్ డా.నార్గిస్ హాజరయ్యారు. చిన్నారులు, పెద్దలు తెలుగు సంప్రదాయ పాటలు, నృత్యాలతో అలరించగా, అమెరికా నుంచి యూరప్ పర్యటనకు వచ్చిన గాయకులు సినిమా పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.తెలుగు వెలుగు ఇ.వి. ఉగాది మరియు నవమి వేడుకలను విజయవంతం చేసిన స్పాన్సర్లకు మరియు ప్రేక్షకులకు కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.ఫ్రాంక్ఫర్ట్లో దాదాపు 500 మంది సభ్యులు పాల్గొన్నారు, అన్ని వయసుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి మరియు వేడుకలలో భాగంగా జర్మన్ సమాజానికి సహకరిస్తున్న కొంతమంది ప్రసిద్ధ తెలుగు వ్యక్తులను సత్కరించారు.

## బ్రోంక్స్‌లో పీపుల్ షోర్స్ వ్యవస్థాపక దినోత్సవం



పీపుల్షోర్స్ బ్రాంక్స్ టెక్ తన వార్షిక వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను బ్రోంక్స్ సెంటర్లో నిర్వహించింది, వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ ( మిషన్ వ్యవస్థాపకుడు శ్రీ మధుసూదన్ సాయి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. సాంకేతికతతో నడిచే ఉద్యోగాలు మరియు మానవతా సేవ ద్వారా అట్టడుగు వర్గాలకు సాధికారత కల్పించాలనే భాగస్వామ్య దృష్టిని ఈ ఈవెంట్ హైలైట్ చేసింది. ఒకే ప్రపంచం ఒకే కుటుంబం మిషన్ వసుధైవ కుటుంబకం-"ప్రపంచం ఒకే కుటుంబం" అనే సిద్ధాంతం ద్వారా మార్గనిర్దేశం చేయబడింది. ఈ సందర్భంగా, గౌరవనీయులైన ప్రపంచ మానవతావాది మరియు వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ వ్యవస్థాపకులు శ్రీ మధుసూదన్ సాయి తన దార్శనికతను పంచుకున్నారు:"సమాధులు సరిహద్దులు దాటి ఏకమైనప్పుడు నిజమైన సాధికారత ప్రారంభమవుతుంది. అవకాశంలో వ్యవస్థాగత అంతరాలను పరిష్కరించడం ద్వారా, మేము మరింత దయగల ప్రపంచాన్ని నిర్మిస్తాము." అని అన్నారు.పీపుల్షోర్స్ చొరవ, శ్రీ మధుసూదన్ సాయి విలువల నుండి ప్రేరణ పొందింది, యునైటెడ్ స్టేట్స్కు విస్తరించడానికి ముందు 14 సంవత్సరాల క్రితం భారతదేశంలో రూరల్షోర్స్ను తొలిసారిగా ప్రారంభించిన మురళీ వుల్లగంటి ద్వారా ప్రారంభించబడిందని పీపుల్షోర్స్ వ్యవస్థాపకుడు మరియు %జజుూ% అయిన మురళీ వుల్లగంటి వివరించార

# మోడీ నాయకత్వంలో ఐక్యతా స్ఫూర్తి

**హురియత్తో మరో వేర్పాటువాద గ్రూపు తెగతెంపులు ఐక్య భారత్కు కట్టుబడి ఉంటామని ప్రకటన .. ఇది మోడీవిజయమన్న అమిత్ షా**

ఢిల్లీ: జమ్మూకశ్మీర్లో వేర్పాటువాదాన్ని తిరస్కరిస్తూ హురియత్ కాన్ఫరెన్స్ తో మరో గ్రూపు తెగతెంపులు చేసుకుందని కేంద్ర హోం మంత్రి అమిత్షా తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఏక్ భారత్ శ్రేష్ట భారత్' విజన్ను ప్రశంసించారు. ''మోదీ నాయకత్వంలో ఐక్యతా స్ఫూర్తి జమ్మూకశ్మీర్లో పరిఢవిల్లుతోంది. హురియత్ మరో అనుబంధ సంస్థ జమ్మూకశ్మీర్ మాస్ మూవ్మెంట్ సైతం వేర్పాటువాదాన్ని ఖండించింది. ఐక్య భారత్కు కట్టుబడి ఉంటామని ప్రకటించింది. హృదయపూర్వకంగా వారి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నను. దీంతో ఇంతవరకూ వేర్పాటువాదానికి దూరంగా జరుగుతూ, భారత రాజ్యాంగానికి విధేయత ప్రకటించిన హురియుత్ అనుబంధ సంస్థల సంఖ్య 12కు చేరింది" అని అమిత్షా సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు.
వేర్పాటువాద కార్యకలాపాలతో సంబంధం ఉన్న వ్యక్తులు, సంస్థలపై ప్రభుత్వంపై అవిశ్రాంతంగా విరుచుకుపడుతున్న నేపథ్యంలో హురియత్కు గట్టి దెబ్బ తగిలింది. ఏప్రిల్ 8న హురియత్ కాన్ఫరెన్స్తో తెగతెంపులు చేసుకుంటున్నట్టు జమ్మూ కశ్మీర్ ఇస్లామిక్ పొలిటికల్ పార్టీ, జమ్మూ అండ్ కశ్మీర్ ముస్లిం డెమోక్రటిక్ లీగ్, కశ్మీర్ ఫ్రీడం ఫ్రంట్లు ప్రకటించాయి. దీనిపై అమిత్షా వెంటనే ట్వీట్ చేస్తూ, మరో మూడు సంస్థలు హురియత్కు దూరంగా జరిగాయని, జమ్మూకశ్మీర్లో భారత రాజ్యాంగంపై ప్రజలు బలంగా తమ నమ్మకాన్ని చాటుకున్నాయని చెప్పారు. దీంతో వేర్పాటువాదనికి వ్యతిరేకంగా హురియత్తో సంబంధాలు తెంచుకున్న గ్రూపుల సంఖ్య 11కు చేరిందని ప్రకటించారు. శక్తివంతమైన, సమైక్య భారత్ కోసం కృషిచేస్తున్న మోదీ విజన్కు ఇది మరింత బలం చేకూర్చిందని తెలిపారు కాగా, దీనికి ముందు మార్చి 25న జమ్మూ అండ్ కశ్మీర్ పీపుల్స్ మూవ్మెంట్ (జేకేపీఎం), జమ్మూ అండ్ కశ్మీర్ డెమోక్రటిక్ పొలిటికల్ మూవ్మెంట్ (జేకేడీపీఎం)లు వేర్పాటువాదాన్ని వీడుతున్నట్టు ప్రకటించాయి. ఆ తర్వాత రెండ్రోజులకు తెహ్రిక్-ఇ-ఇస్తెఖ్లాల్, తెహ్రిక్-ఇ-ఇస్తిఖ్ గ్రూపులు హురియత్తో తెగతెంపులు చేసుకున్నాయి.



# ఎన్డిఏలో అన్నాడీఎంకే

**షరతుల్లేకుండా తమిళనాట బీజేపీ తో పొత్తు - అసెంబ్లీ ఎన్నికల్లో కలసి పోటీ చేస్తామన్న అమిత్‌షా**
**అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో జోక్యం ఉండదు**

చెన్నై: వచ్చే ఏడాది జరుగునున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు కీలక ప్రకటన చేశా రు. తమిళనాడులో అన్నాడీఎంకే-బీజేఎ) కలిసి పోటీ చేయాలని ఇరు పార్టీల నేతలు నిర్ణయించినట్టు ఆన ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర స్థాయిలో అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కె.పళనిస్వామి నాయకత్వంలో పోటీ చేయనున్నట్టు చెప్పారు.
అన్నాడీఎంకేతో ఎలాంటా షరతులు, డిమాండ్లు లేకుండానే పొత్తులు కుదుర్చుకున్నట్టు అమిత్‌షా చెప్పారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో తాము జోక్యం చోసుకోమని, పొత్తుల వల్ల అటు ఎన్డీయేకు, అన్నాడీఎంకే కూడా లబ్ధి చేకూరనుందని తెలిపారు.
డీఎంకే అవినీతి, శాంతిభద్రతల పరిస్థితి, దళిత మహిళలపై అకృత్యాలు వంటి అంశాలపై వచ్చే



ఎన్నికల్లో ప్రజలు తీర్పునివ్వనున్నారని అమిత్‌షా అన్నారు. డీఎంకే హయాంలో రూ.39,000 కోట్ల లిక్కర్ స్కామ్, ఇసుక మైనింగ్ స్కామ్, ఎల్కాట్ స్కామ్, ట్రాన్‌పోర్ట్ స్కామ్, మనీ లాండరింగ్ స్కామ్‌లు చోటుచేసు కున్నాయని, తమిళనాడు ప్రజలకు డీఎంకే, ఉదయనిధి స్టాలిన్, స్టాలిన్ సమాధానమివ్వాలన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం తథ్యమని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. చెన్నైలో జరిగి ఈ మీడియా సమావేశంలో బీజేపీ నేత కె.అన్నామలై, అన్నాడీఎంకే నేత ఎడప్పాడి పళనిస్వామి పాల్గొన్నారు.

# ఇప్పుడు రెండు 'టి'లదే హవా

## మంత్రి జైశంకర్ చమత్కారం

న్యూఢిల్లీ: ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో రెండు 'టి'లు కీలక భూమిక పోషిస్తున్నాయని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్అ న్నారు. టెక్నాలజీ, టారిఫ్లను ఉద్దేశించి చమత్కారంగా మాట్లాడారు. ఈమేరకు శుక్రవారం దిల్లీలో జరిగిన కార్నెగీ గ్లోబల్ టెక్ సమ్మిట్లో మాట్లాడారు.
"కొద్దికాలంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఈరోజు ఇక్కడ '%ు%' పదం గురించి చర్చించడానికి మనం సమావేశమయ్యాం. రెండు 'టి'లకు మధ్య ఉన్న సంబంధాన్ని మీరు ఆలోచించాలని నేను కోరుకుంటున్నాను. ఈ భౌగోళిక, సాంకేతిక నేపథ్యంలో మనం ప్రపంచాన్ని ఎలా చూడాలి..? నేనైతే దీనినొక అవకాశంగా చూస్తాను. ఈ మార్పు, టి అక్షరం గురించి మాట్లాడేటప్పుడు అమెరికా నుంచే ప్రారంభిస్తాం. ప్రపంచంతో అనుసంధానమయ్యే విధానాన్ని యూఎస్ ప్రాథమికంగా మార్చేసింది. దాంతో ప్రపంచంపై దాని పరిణామాలు ఉంటాయి. ముఖ్యంగా టెక్నాలజీ రంగంలో అవి మరింత తీవ్రంగా ఉంటాయి.



**సంక్షోభానికి తెరలేపిన ట్రంప్**

అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండటం ఒకటే అందుకు కారణం కాదు. దాంతోపాటు ఆ దేశ సాంకేతిక పురోగతి అత్యంత కీలకం. అమెరికాను మళ్లీ గొప్పగా మార్చడంలో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుంది అన్నది స్పష్టం. అందుకే మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (%హీూ+ూ%)కు, టెక్కు మధ్య సంబంధం ఉంది. 2016 నుంచి 2020 (అప్పుడు ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్నారు) మధ్య అది ఇంత స్పష్టంగా కనిపించలేదు" అని మంత్రి మాట్లాడారు. అలాగే చైనా స్థిరమైన ఎదుగుదలను ప్రస్తావించారు. ఐరోపాలో నెలకొన్న ఆర్థిక అనిశ్చిత పరిస్థితులను పేర్కొన్నారు.
అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి అనూహ్య నిర్ణయాలు తీసుకుంటున్నారు. టారిఫ్ విషయంలో ఆయన కఠినవైఖరి ప్రపంచ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. దాంతో ఎక్కడ చూసినా టారిఫ్ అనే పదమే వినిస్తోంది. అలాగే ప్రస్తుతం సాంకేతిక రంగంలో కృత్రిమ మేధ పదాన్ని ఎక్కువగా వింటున్నాం. ఈ విషయంలో అమెరికా, చైనా పోటీపోటీగా ముందుకు దూసుకెళ్తున్నాయి. దేశ ఎదుగుదలలో టెక్నాలజీ పాత్ర అత్యంత కీలకమనే ఉద్దేశంలో తాజాగా మంత్రి మాట్లాడారు.



# సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తే అదే చివరి రోజు అవుతుంది

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సోషల్ మీడియా సైకోలకు చంద్రబాబు మాస్ వార్నింగ్ ఇచ్చారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తే అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. ఆడపిల్లలపై అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని, ఎవరైనా వ్యక్తిత్వ హననానికి పాల్పడితే అదే లాస్ట్ డే అవుతుందన్నారు సీఎం. చంద్రబాబు తేల్చి చెప్పేశారు. అలాంటి చిల్లర కామెంట్లను ఉపేక్షించబోనని క్లారిటీ ఇచ్చేశారు. అది వైసీపీ అయినా.. సొంతపార్టీ టీడీపీ అయినా. తప్పు తప్పే. సోషల్ మీడియాలో పిచ్చి పిచ్చి కామెంట్లు పెడితే.. అదే మీకు లాస్ట్ డే అంటూ మునుపెన్నడూ లేనంత ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు. చేబ్రోలు కిరణ్ ఎపిసోడ్‌ను ఏపీ సీఎం చంద్రబాబు ఎంత సీరియస్‌గా తీసుకున్నారో చెప్పడానికి ఈ డైలాగ్ ఒక్కటి చాలు. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ టీడీపీ. వైసీపీ సోషల్ మీడియా ఎంతగా రెచ్చిపోతున్నా.. తెలుగు తమ్ముళ్లు మాగ్జిమమ్ కంట్రోల్‌గానే ఉన్నారు. అప్పుడప్పుడూ హద్దు మీరినా.. అలాంటి ఉదంతాలు తక్కువే. కానీ, లేటెస్ట్ ఘటన మాత్రం అలా లైట్ తీసుకునేది కాదు. అధికారంలో ఉన్నారు కాబట్టి కాస్త బ్యాలెన్స్‌గా ఉండాలి. కానీ, ఐటీడీపీ కార్యకర్త కిరణ్ మాత్రం టూమచ్ చేశాడు. జగన్ భార్య భారతిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశాడు. ఆ వీడియో వైరల్ అయింది. రాజకీయ రచ్చ రాజుకుంది. టీడీపీ అధినేత చంద్రబాబు వెంటనే అలర్ట్ అయ్యారు. చేబ్రోలు కిరణ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అక్కడితో ఆగిపోలేదు యాక్షన్. టీడీపీ కార్యకర్త అయితేనేం? ఎవరైతేనేం? వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. కిరణ్‌పై కేసు నమోదైంది. గంటల వ్యవధిలోనే ఇబ్రహీంపట్నంలో చేబ్రోలు కిరణ్‌ను పట్టుకున్నారు పోలీసులు. కిరణ్‌ను లాక్కొచ్చి కారులో పడేశారు. గుంటూరు తీసుకొస్తుండగా.. వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ దాడి చేయబోతే.. ఆయన్ను అడ్డుకుని అదువులోకి తీసుకున్నారు. కిరణ్‌పై కఠినమైన సెక్షన్లు నమోదు చేసి శిక్ష పడేలా చేస్తామని పోలీసులు క్లారిటీ ఇచ్చారు. చేబ్రోలు కిరణ్ వ్యవహారంపై సీఎం చంద్రబాబు సైతం స్పందించారు.

# కూటమి ప్రభుత్వానిది సుపరిపాలన

● ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్నామనే నమ్ముతున్నా ● పూలే స్ఫూర్తితో సంక్షేమ పాలన సాగిస్తున్నాం
● సంక్షేమంలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ● సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే సహించం
● చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేస్తాం ● నూజివీడు నియోజకర్గంపై ప్రత్యేక శ్రద్ధ
● ఆగిరిపల్లి ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● ఘనంగా పూలే జయంతి వేడుకలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో సుపరిపాలన అందించేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని, నాపైన ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెడతాననే విశ్వాసం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి పదవి తనకు కొత్త కాదని, సమైక్యాంధ్రలో తాను చేసిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. తనకు వేరే ఆశలు లేవని, మీ ప్రేమాభిమానాలు ఉంటే చాలని అన్నారు. మీ ఇంటికి పెద్దకొడుకుగా ఉంటానని చెప్పినట్టే రుజువు చేస్తున్నానని చెప్పారు. శుక్రవారం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో జరిగిన మహాత్మ జ్యోతీరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడారు.

**చరిత్ర మరిచిపోలేని గొప్ప వ్యక్తి పూలే :**
చరిత్రలో శాశ్వతంగా నిలిచేపోయే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో జ్యోతిరావు పూలే ఒకరు. బడుగు బలహీనవర్గాల ఆరాధ్య దైవం ఆయన. 198 ఏళ్లయినా ఇంకా పూలే జయంతి జరుపుకుంటున్నామంటే అదే ఆయన మనకు ఇచ్చిన స్ఫూర్తి. స్త్రీ విద్యకు ఆ రోజుల్లోనే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. తన సతీమణిని ప్రోత్సహించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేశారు. బాల్య వివాహాలు, సతీసహగమనాలకు వ్యతిరేకంగా పోరాడారు. రైతుల కష్టాలు తీర్చేందుకు కృషి చేశారు. అంబేద్కర్ సైతం ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడిచారంటే పూలే గొప్పతనం అర్థం చేసుకోవచ్చు.

**రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసింది ఎన్టీఆర్ :**
పూలే బాటలోనే మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రాష్ట్రంలో మహిళా విద్యకు పెద్దపీట వేసి ఏకంగా మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించే వరకు బీసీలకు న్యాయం జరగలేదు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మొదటగా గుర్తించింది ఎన్టీఆర్. రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ. టీడీపీకి వెన్నుముక బీసీలు... బీసీలను ఆదరించే బాధ్యత టీడీపీది. తనతో సహా ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్... ఇలా అందరం బీసీల కోసం ఆలోచిస్తున్నాం... వారి కోసం పనిచేస్తున్నాం.

**బీసీల రక్షణ బాధ్యత టీడీపీది :**
అట్రాసిటీ యాక్ట్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఎలా అయితే రక్షణ కల్పిస్తున్నామో, త్వరలో బీసీల కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టాన్ని తీసుకువస్తాం. దీనిపై సబ్ కమిటీ వేశాం. ఆ నివేదిక ఆధారంగా చట్టాన్ని రూపొందిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు మేం 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే, గత ప్రభుత్వ హయాంలో 24 శాతానికి తగ్గించారు. మేం మళ్లీ 34 శాతానికి మళ్లీ రిజర్వేషన్ పెంచుతాం. నామినేటెడ్ పోస్టుల్లో 33 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తాం.

**బీసీలకు ఎంతో చేశాం... ఇంకా చేస్తాం :**
నాయి బ్రాహ్మణ్ ఫెడరేషన్, ఎంబీసీ ఫెడరేషన్, బీసీలకు కార్పోరేషన్లు, బీసీ భవన్‌లు, బీసీలకు ప్రత్యేక ప్రణాళిక, బీసీ విద్యార్థులకు రెసిడెన్షియల్ స్కూళ్లు, మత్స్యకార పిల్లల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూళ్లు, విదేశాల్లో చదువుకునేలా రూ.15 లక్షలు ఒక్కో విద్యార్థికి ఆర్థిక సాయం, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు కోచింగ్, అలాగే బీసీ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేసింది టీడీపీ. డీఎస్సీకి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ప్రతి జిల్లా నుంచి 220 మందికి కోచింగ్ అందిస్తాం. ఆదరణ–3ని తీసుకువస్తాం.

**బీసీల ఆదాయం పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలు :**
బీసీల కులవృత్తులు దెబ్బతిన్నాయి. వారి ఆదాయం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకువస్తున్నాం. కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు కేటాయిస్తున్నాం. నేతన్నలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునేందుకు 2 కిలోవాట్లకు రూ.80,000, 3 కిలోవాట్లకు రూ.98 వేలు ప్రత్యేకంగా సబ్సిడీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణ్‌లకు రూ.15,000 ఉన్న వేతనాన్ని రూ.25,000 వేలు చేశాం.

**ఆగిరిపల్లిలోనూ అన్నా క్యాంటిన్ :**
అందరి ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటిన్లు పెట్టాం. మీ గ్రామంలోనూ త్వరలోనే అన్నా క్యాంటిన్ పెడతాం. డ్వాక్రా సంఘాలు నా మానస పుత్రికలు... లక్ష మంది మహిళల్ని పారిశ్రామిక వేత్తలు చేయాలనుకుంటున్నా. మా అమ్మ కష్టాలు ఎవరికీ కలుగకూడదని దీపం–2 పథకం కింద ఉచితంగా 3 సిలండర్లు ఏడాదికి ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం పథకం కింద రూ.15,000 చొప్పున ఇస్తాం. అన్నదాతలకు మే నెల నుంచి ఏడాది రూ. 20,000 ఇస్తాం. అలాగే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో పరిహారం ఇస్తాం. సంపద సృష్టించి సంక్షేమానికి ఖర్చు పెడతాం. అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తే రాష్ట్రం మరింత నష్టపోతుంది.

**పార్థసారధికి అండగా ఉంటాను :**
నూజివీడు నియోజవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే వరకు మంత్రి పార్థసారధికి అండగా ఉంటాను. నూజివీడులో జనాభావృద్ధి కూడా తగ్గుతోందని, ప్రతి దంపతులు కనీసం ఇద్దరు చొప్పున పిల్లల్ని కనాలి. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గత ప్రభుత్వ హయాంలో కోర్టు వివాదాల్లో చిక్కుకుపోయింది. మేము ఆ వివాదాలు త్వరగా పరిష్కారమయ్యేలా చూసి... ప్రాజెక్టు పూర్తి చేస్తాం.

**స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోవద్దు :**
సోషల్ మీడియా నేరస్తులకు అడ్డాగా మారింది. సోషల్ మీడియా ద్వారా ఎవరి వ్యక్తిత్వ హననం చేసినా వాళ్లకు అదే చివరి రోజు అవుతుంది. పిల్లలను మంచి పౌరులుగా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలి. తప్పు చేసిన వాళ్ల విషయంలో చండశాసనుడిగా ఉంటా. వివేకానంద రెడ్డిది గుండెపోటు అని మొదట జరిగిన ప్రచారాన్ని నమ్మి మోసపోయా, తర్వాత తెలిసింది అది గొడ్డలి పోటు అని. తప్పుడు ప్రచారం చేసినా, తప్పుగా మాట్లాడినా చర్యలు తప్పవు. గత ప్రభుత్వ హయాంలో ఎవరూ స్వేచ్ఛగా తిరగలేదు.






# సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి కడప విమానాశ్రయానికి సాయంత్రం 5.10 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కడప విమానాశ్రయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ రోడ్డు మరియు రవాణా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ నాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ లు ముఖ్యమంత్రికి.. పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. వీరితో పాటు ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సీ. ఆదినారాయణ రెడ్డి ,కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి ,తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రెసిడెంట్ మరియు పోలిట్ బ్యూరో మెంబర్ ఆర్. శ్రీనివాసుల రెడ్డి, తెలుగుదేశం పార్టీ పులివెందుల ఇంచార్జ్ ఎం. రవీంద్రనాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంట్ ఇంచార్జ్ సీ. భూపేష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇంచార్జ్ సీ.జగన్మోహన్ రాజు,జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ, తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో వున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించారు. అనంతరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు సాయంత్రం 5.17 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు.

# ఆస్థిపన్ను బకాయిదారులకు మరో అవకాశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆస్తి మరియు ఖాళీ స్థలాల పన్ను బకాయిలను 31.03.2025 లోవు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లింపు చేసిన వారికి 50 % రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఈ ఆదేశాలను ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జీవో ఎంఎస్ నెం. 66 తేదీ: 10.04.2025 నందు జారీ చేసింది.

# టిడ్కో కాలనీల్లో ఎంఎస్ఎంఈ యూనిట్లతో మహిళలకు జీవనోపాధి

● 163 ప్రాంతాల్లో జీవనోపాధి కేంద్రాల ద్వారా మహిళలకు శిక్షణ, స్వయం ఉపాధి కల్పన ● ఈ ఏడాది పట్టణ ప్రాంతాల్లో 30 వేల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేయడమే లక్ష్యం ● ఎంఎస్ఎంఈ యూనిట్ల అధ్యయనానికి హైదరాబాద్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన ● ప్రగతి నగర్‌లో ఎలీప్ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ సందర్శన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు సుస్థిర జీవనోపాధి కల్పించేందుకు ఏపీ మున్సిపల్ శాఖ వేగంగా అడుగులు ముందుకు వేస్తుంది...ఈ ఏడాది రాష్ట్రంలో లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకోగా...పట్టణ ప్రాంతాల్లో 30 వేల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను రూపొందించాలనేది టార్గెట్‌గా పెట్టుకున్నారు...దీనికోసం ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కొంతకాలంగా అధ్యయనం చేస్తోంది...రాష్ట్రంలోని టిడ్కో గృహాల్లో నివసించే మహిళల ద్వారా ఎంఎస్ ఎంఈ యూనిట్లు నెలకొల్పి వారికి జీవన భృతి కల్పించాలని నిర్ణయించింది.టిడ్కో నివాస సముదాయాల్లో ఖాళీ స్థలాలున్న 163 ప్రాంతాల్లో పట్టణ పేదరిక సంస్థ ద్వారా లైవ్ లీ హుడ్ సెంటర్లను ఏర్పాటుచేస్తున్నారు...ఈ జీవనోపాధి కేంద్రాల్లో(లైవ్ లీ హుడ్ సెంటర్ లు) మహిళలకు వివిధ నైపుణ్యాలకు శిక్షణ ఇవ్వడంతో పాటు వారితో ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటు చేయిస్తారు...అయితే ఎలాంటి యూనిట్లు ఏర్పాటు చేయాలి..ఏయే యూనిట్ల ద్వారా ఎక్కు వ ఆదాయం వస్తుంది,ఎలాంటి సాంకేతిక ఉపయోగించాలనే దానిపై అధ్యయనం చేస్తున్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడంలో భాగంగా హైదరాబాద్ లోని ప్రగతినగర్ లో మహిళా పారిశ్రామిక వేత్తల అసోసియేషన్(ఎలీప్)ఆధ్వర్యంలోని ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ ను సందర్శించింది మంత్రి నారాయణ బృందం...ఈ పర్యటనలో మంత్రి నారాయణతో పాటు మెప్మా,టిడ్కో ఎండీలు,పరిశ్రమల శాఖ అధికారులు ఉన్నారు...ఎంఎస్ ఎంఈ పార్క్ లో ఉన్న స్టార్టప్ కంపెనీలతో పాటు పలు చిన్న,మధ్య తరహా పరిశ్రమలను సందర్శించి వాటి యజమానుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు...ఆయా కంపెనీల ఏర్పాటుకు సంబంధించి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాల్సిందిగా పరిశ్రమల శాఖ,పురపాలక శాఖ అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు...ఈ పర్యటనలో మంత్రి నారాయణతో పాటు మెప్మా ఎండీ తేజ్ భరత్,పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

● రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు! ● రూ.300 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మిస్తాం ● 2019లో అనేక రకాలుగా అవమానించారు, మంగళగిరి ప్రజలు నా గౌరవం నిలబెట్టారు ● మంగళగిరిలో మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ ● నాలుగో రోజు మధ్యాహ్నం తాడేపల్లి మహానాడుకు చెందిన 430 మందికి ఇంటి పట్టాలు అందజేత ● నేడు మొత్తం 1030 పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు అందించిన మంత్రి లోకేష్



మంగళగిరిః వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు కూడా వస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. నేడు మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. 2019లో నేను తీసుకున్న నిర్ణయం నా జీవితాన్ని మార్చేసింది. 2019లో మంగళగిరిలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నా. నేనేంటో మీకు తెలియదు. మీ సమస్యలేంటో నాకు అర్థంకాలేదు. ఫలితంగా 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. దీంతో కసిగా పనిచేసి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని భావించా. ఆ విధంగానే చేశాను. ఎన్టీఆర్ సంజీవని పేరుతో ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించాను. ఇప్పటికీ కొనసాగిస్తున్నాం. మహిళలకు శిక్షణ ఇచ్చి కుట్టుమిషన్లు అందజేయడంతో పాటు ఉపాధి కూడా కల్పిస్తున్నాం. మంగళగిరి ప్రీమియర్ లీగ్ ఏర్పాటుచేసి క్రీడలను ప్రోత్సహించాం. ఈ విధంగా మంగళగిరిలో 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం.

**2019లో అనేక రకాలుగా అవమానించారు, మంగళగిరి ప్రజలు నా గౌరవం నిలబెట్టారు**
2019 నుంచి 2024 వరకు నన్ను అనేక రకాలుగా అవమానించారు. మంగళగిరిలో గెలవలేదని హేళన చేశారు. సొంత కొడుకుని గెలిపించుకోలేకపోయారని చంద్రబాబు గారిని అన్నారు. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను.. దానిపక్కన సున్నా పెట్టి 53,000 ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు మంగళగిరి ప్రజలను కోరాను. అందరికీ దిమ్మతిరిగి విధంగా 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించారు. ఈ రోజు ఇన్ని మంచి కార్యక్రమాలు మంగళగిరి ప్రజల కోసం చేస్తున్నానంటే దానికి కారణం మీరు ఇచ్చిన మెజార్టీ. మంగళగిరి ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. రెండో కేబినెట్ మీటింగ్ లోనే ఇది క్లియర్ అయింది. ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ఏడాదిలోగా పూర్తిచేస్తాం. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందిస్తాం. లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. పార్క్ లు, చెరువులు అభివృద్ధి చేస్తాం. పిల్లలు ఆడుకునేందుకు క్రికెట్ టర్ఫ్ లు, బాస్కెట్ బాల్ కోర్టులు ఏర్పాటుచేస్తాం.

**రూ.300 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మిస్తాం**
తాడేపల్లిలో హెల్త్ క్లినిక్ ఏర్పాటుచేయడం జరిగింది. ఆరోగ్యంగా ఉండాలంటే అందరం నడవాలి. గంట సేపు వ్యాయామం చేయాలి. నడవాలంటే పార్క్ లు కావాలని ఆనాడు అడిగారు. కొన్ని వార్డుల్లో పార్క్ లు నిర్మిస్తున్నాం. ఇటీవల మంగళగిరిలో ఎస్ఎల్ఎన్ పార్క్ ను ప్రారంభించాం. మరో 6 పార్క్ లు సిద్ధమవుతున్నాయి. 31 కమ్యూనిటీ భవనాలు నిర్మించాలని ఆనాడు కోరారు. అందులో 17 భవనాలకు భూములను కూడా గుర్తించాం. రెండు భవనాల పనులు కూడా పూర్తికాబోతున్నాయి. వాటిని త్వరలోనే ప్రారంభించబోతున్నాం. మిగతా భవనాలు కూడా యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తాం. రూ.300 కోట్ల వ్యయంతో రీటైయినింగ్ వాల్ నిర్మించబోతున్నాం. కట్టించి అందజేసే బాధ్యత మేం తీసుకుంటాం.

**గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగినా పట్టించుకోలేదు**
2019లో ఓడిపోయినప్పుడు అందరూ ఎగతాళి చేశారు. బాధ కలిగింది. ఇంత మెజార్టీ గెలిపించడంతో నా పరువును కాపాడారు. శాసనసభలో నా గౌరవం పెంచారు. కేబినెట్ లో మంగళగిరి ప్రజలకు ఏదైనా చేయాలంటే చర్చ అవసరం లేకుండానే మంజూరు చేస్తున్నారు. మా పైన బాధ్యత పెరిగింది. దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని కోరారు. మూడు, నాలుగు దశల్లో ఇంటి పట్టాలు అందిస్తామని ఆనాడు చెప్పా. ఏడాదిలోగా బట్టలు పెట్టి మొదటి దశ ఇంటి పట్టాలు ఇస్తానని చెప్పా. 11 నెలల్లో హామీని నిలబెట్టుకునేందుకే మీ ముందుకు వచ్చా. పద్ధతి ప్రకారం హామీలు నిలబెట్టుకుంటున్నాం. కొలతలు తీసేందుకు అధికారులతో కలిసి కూటమి నేతలు వచ్చారు. మీ వద్ద కప్పు కాఫీ కూడా తీసుకోలేదు. అవినీతిరహితంగా చేస్తున్నాం. గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగారు. జిరాక్స్ లకు, అర్జీలకే వేలరూపాయలు ఖర్చు చేశారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో యుద్ధప్రాతిపదికన కొలతలు తీశాం. ఆ వివరాలన్నీ వచ్చిన వెంటనే కేబినెట్ లో చర్చించి పాలసీ తీసుకువచ్చాం. ఈ నిర్ణయం వల్ల మంగళగిరి ప్రజలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి లబ్ధి చేకూరుతుంది.

**వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్ రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు**
వచ్చే వారం నుంచి ఇంటి పట్టాను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రెండేళ్లలో పట్టాను అమ్ముకునే హక్కు కూడా మీకు వస్తుంది. దయచేసి ఎవరూ అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. మన ప్రాంతం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది. మంగళగిరిని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుతున్నాం.

అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం. ఇందుకు మీ అందరి సహకారం కావాలి. స్వచ్ఛతలో మీ సహకారం కావాలి. మీరు నన్ను పెద్దఎత్తున గౌరవించారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారు. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. మీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని చెప్పారు.

# పాస్ పోర్టు మొబైల్ వ్యాన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉద్యోగం కోసమైనా, ఉన్నత విద్యకైనా.., విహారం, వ్యాపారం ఇలా దేనికైనా.. విదేశాలకు వెళ్లాలంటే పాస్‌పోర్టు అనేది తప్పనిసరి. దీంతో పాస్‌పోర్టు కోసం చాలా మంది ప్రయత్నిస్తుంటారు. పాస్‌పోర్టు సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతూ ఉంటారు. అయితే ఏపీలో ఇకపై ఇలాంటి ఇబ్బందులు తప్పనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే మొబైల్ పాస్‌పోర్టు సేవలు అందుబాటులోకి రానున్నాయి. పాస్ పోర్టు వారు ఆఫీసుల చుట్టూ చక్కర్లు కొట్టాల్సిన పనిలేకుండా.. ఊర్లోకి వచ్చే ఈ మొబైల్ వ్యాన్ వద్దకు వెళ్తే సరిపోతుంది. పాస్‌పోర్టు కావాల్సిన వ్యక్తులు ముందుగా ఆన్‌లైన్‌లో స్లాట్ నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. పాస్‌పోర్ట్ సేవా మొబైల్ వ్యాన్ ఎప్పుడు, ఎక్కడకు వస్తుందనే వివరాలను అధికారులు ముందుగానే వెబ్‌సైట్‌లో పేర్కొంటారు. ఆ ప్రకారం పాస్‌పోర్ట్ కావాల్సిన వారు స్లాట్ బుక్ చేసుకోవాలి. వ్యాన్ ఊర్లోకి వచ్చినప్పుడు అక్కడకు వెళ్తే సరిపోతుంది. పాస్‌పోర్టు కోసం సర్టిఫికేట్ల పరిశీలన దగ్గర నుంచి బయోమెట్రిక్ వివరాల సేకరణ, ఫోటోల ప్రక్రియ పూర్తవుతుంది. వెరిఫికేషన్ తర్వాత పాస్‌పోర్టును పోస్ట్ ద్వారా నేరుగా ఇంటికే వస్తుంది. విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం ప్రారంభం సందర్భంగా ఈ పాస్‌పోర్టు సేవా మొబైల్ వ్యాన్లను పరిచయం చేశారు. త్వరలోనే రాష్ట్రమంతటా ఈ సేవలు అందుబాటులో తేనున్నారు. పాస్‌పోర్ట్ సేవా మొబైల్ వ్యాన్‌లో నలుగురు సిబ్బంది అందుబాటులో ఉంటారు. పాస్‌పోర్టు కోసం కార్యాలయానికి వెళ్లలేని వ్యక్తులు, మారుమూల ప్రాంతాల వాసులు ఈ వ్యాన్ ద్వారా ఊర్లోనే పాస్‌పోర్ట్ పొందే వీలుంది.


## తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్ కర్నూల్ జిల్లా

G2/312/2025 తేది.13-03-2025

Gazette No.21/2025

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము

ఫారం. 6
ప్రాథమిక ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా **వంగూర్** మండలములోని **మిట్టసదగోడు** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన **ఎ.2.02 1/2** గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా **డిస్ట్రిబ్యూటరీ కెనాల్ 73 (MJR-16/MIR-3)** నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు **ఎ.2.02 1/2** గు॥ భూమి **డిస్ట్రిబ్యూటరీ కెనాల్ - 73 (MJR-16/MIR-3)** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూములు వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: **మిట్టసదగోడు** మండలం: **వంగూర్** జిల్లా: **నాగర్ కర్నూల్**

| క్ర.సం.ఖ్య | సర్వే నెం. ఎ/స్.డి.నెం. | పట్టా ఇనాం మొ॥ | భూ వర్గీకరణ మెట్ట/ఆరుతడి/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుం.లు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు: చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు: వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 32 | పట్టా | మెట్ట | 0.28 | సాటు పెద్ద మల్లమ్మ భర్త లింగయ్య (0.15) మోహన్ రెడ్డి (0.09) సాటు గోపాల్ తండ్రి చంద్రయ్య (0.04) సింగిరెడ్డి నారాయణ రెడ్డి తండ్రి వెంకట్రెడ్డి సాటు శేఖర్ తండ్రి రాంచంద్రం సాటు పార్వతమ్మ భర్త లింగయ్య జిల్లెల గెల్వయ్య తండ్రి గుండయ్య జిల్లెల మల్లయ్య తండ్రి గుండయ్య తిప్పాతి జ్యోతి భర్త సుబ్బారెడ్డి తిప్పర్తి మహేశ్వర్ రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి బొట్టి సీతమ్మ భర్త నారాయణ సాటు రామచంద్రయ్య తండ్రి సుక్కయ్య | 35 | 31 | 42 | విబి | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 31 | లావుణి పట్టా | మెట్ట | 0.13 | సాటు పెద్ద మల్లమ్మ భర్త లింగయ్య (0.13) సాటు లక్ష్మయ్య తండ్రి సత్తయ్య మాడిశెట్టి సత్యనారాయణ తండ్రి కాశన్న మాడిశెట్టి రామయ్య తండ్రి లచ్చయ్య | 32 | 30 | 42 | 32 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 42 | పట్టా | మెట్ట | 1.01 1/2 | సాటు గోపాల్ తండ్రి చంద్రయ్య (0.10) లక్ష్మయ్య తండ్రి సత్తయ్య (0.28) రోడ్డు (0.01 1/2) సాటు పెద్ద లింగయ్య తండ్రి చుక్కయ్య సాటు రేణయ్య తండ్రి ఓంకారి సాటు మహేష్ తండ్రి గోపయ్య సాటు సత్తయ్య తండ్రి చంద్రయ్య సాటు చిన్న లింగయ్య తండ్రి చుక్కయ్య | 39 | 29 | 41 | 32 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | 2.02 1/2 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టరు, **యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు యితర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవిలు జరుపరాదని తెలియ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములోగా **ప్రత్యేక ఉప కలెక్టరు యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్,** గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో సీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No. 51, తేది.25.07.2017 ద్వారా భూసేకరణ నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013 లోని అధ్యాయము- II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/ **స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే) యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూలు**
సం/ **అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూలు**
సం/ **జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూలు**

DIPR.Ro.No.23/LA-PP/ADVT/PUB/2025-26

## వెన్నెల కాంతుల్లో అంగరంగ వైభవంగా

## ఒంటిమిట్ట కోదండరాముడి

# కల్యాణోత్సవం

### పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎం చంద్రబాబు

### రాములోరి కల్యాణోత్సవానికి తరలివచ్చిన భక్తులు

### భక్తులందరికి తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం

### ముత్యంతో కూడిన తలంబ్రాల పంపిణీ



**ఆంధ్రప్రదేశ్ లోని కోదండ రాముడు వెండి వెన్నెలలో సీతమ్మని పరిణయం చేసుకోన్నాడు. ఒంటిమిట్ట కోదండరామ కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరగింది. సీతారాములకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు దుస్తులను సమర్పించచారు. . సిఎం కుటుంబ సమేతంగా వస్తున్న నేపథ్యంలో భారీగా ఏర్పాట్లు జరగ్గా . మరోవైపు రామయ్య కల్యాణం సందర్భంగా శీవారి తరపున టీటీడీ భారీ కానుకలను పంపడం విశేషం. మరిన్ని విశేషాలలోకి వెళితే....**



ంధ్రప్రదేశ్ వాసులకు అయోధ్య అంటే కడప జిల్లాలో ఉన్న ఒంటిమిట్ట. కడపజిల్లా ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. పౌర్ణమి వెన్నెల కాంతుల్లో కోదండరాముడి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు వేదపండితులు. ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వేడుకను తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. శ్రీరామ నవమి పండుగ సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవాలను నిర్వహిస్తారు. కానీ ఒంటిమట్ట శ్రీ కోదండరాముని కల్యాణోత్సవానికి మాత్రం ప్రపంచంలో ఇంకెక్కడా లేని విశిష్ఠత ఉంది. ఇక్కడ బ్రహ్మోత్సవాల సందర్భంగా చైత్ర శుద్ధ చతుర్దశి నాడు అది కూడా రాత్రి పూట మాత్రమే కల్యాణోత్సవం నిర్వహించారు. ఒంటిమిట్ట కోదండ రామాలయం ప్రాంగణంలో 52 ఎకరాల విస్తీర్ణంలో కల్యాణ వేదికను ఏర్పాటు చేశారు. పండువెన్నెల్లో రాత్రి 8 నుంచి 10 గంటల వరకు కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు

**ని 147 గ్యాలరీల్లోని 60,000ల మంది భక్తులు**

కల్యాణాన్ని వేదిక ప్రాంగణంలోని 147 గ్యాలరీల్లోని 60,000ల మంది భక్తులు వీక్షించారు. ప్రతి గ్యాలరీలో పోలీసులు, పారామెడికల్, శ్రీవారి సేవకులు ఉండేలా టీటీడీ చర్యలు చేపట్టింది. కల్యాణ వేదిక వద్ద తలంబ్రాల పంపిణీకి తొలిసారిగా 28 కౌంటర్లు ఏర్పాటు చేశారు. భక్తులకు తలంబ్రాలు, కంకణం, లడ్డూ, అన్నప్రసాదాలు అందిస్తున్నారు. అలాగే కాలినడకన వచ్చే భక్తుల కోసం 11 ప్రాంతాల్లో షెడ్లు ఏర్పాటు చేసినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. అదేవిధంగా షెడ్ల వద్ద చలివేంద్రం, పానకం, మజ్జిగ, కూలర్లు ఉండేలా చూస్తున్నామని తెలిపారు. ఆలయ సమీపంలో క్యూలైన్లలో వెళ్లే భక్తుల కోసం జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశామన్నారు. సీతారాముల కల్యాణోత్సవం వీక్షించేలా 23 ఎల్ఈడీ స్రీన్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు ఆరు బయట పండు వెన్నెలలో జరిగే సీతా రాముల కళ్యాణోత్సవానికి ఐదు లక్షలమంది భక్తులు హాజరయినట్టు అంచనా ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

**భారీగా భద్రత**

. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. . 2,500 మంది పోలీసులు, 400 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బందితో భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. ఆలయ పరిసరాల్లో 7 డ్రోన్లు, 130 సీసీ కెమెరాలతో పర్యవేక్షించారు.

**భారీగా కానుకలు**

. టీటీడీకి చెందిన ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుండగా భక్తులు టీటీడీ కి పెద్ద ఎత్తున కానుకలు సమర్పిస్తున్నారు. ఒంటిమిట్ట ఆలయంలో కొలువైన శ్రీ సీతారామ లక్ష్మణులకు రూ.6.60 కోట్ల విలువైన వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలను పెన్నా సిమెంట్స్ అధినేత పి.ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి విరాళంగా అందించారు. దాదాపు 7 కేజీ లకు పైగా బంగారంతో తయారు చేసిన 3 స్వర్ణ కిరీటాలను ఆలయంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావులకు దాత అందించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి, కిరీటాలను సీతారామ లక్ష్మణులకు అలంకరించారు.

**కల్యాణోత్సవానికి ఎన్నో ప్రత్యేకతలు**

ఈ సారి కల్యాణోత్సవానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి.

ప్రతి గ్యాలరీలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారామెడికల్, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు చేపట్టామని చెప్పారు. భక్తులకు తలంబ్రాలు కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం తొలిసారిగా ప్రత్యేకంగా 28 కౌంటర్లు ఏర్పాటు చేశారు. కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు అందించేలా నిర్ణయించారు. ఆలయ సమీపంలో 3 వేల మంది భక్తులు వేచి ఉండేందుకు, క్యూ లైన్లలో వెళ్ళేందుకు జర్మన్ షెడ్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా 23 ఎల్ ఈడీ స్క్రీన్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**సకల సౌకర్యాలు**

శ్రీ వెంకటేశ్వర స్వామిని ఏ అవతారంగా భావిస్తారు? మత్స్యావతారం కూర్మావతారం విష్ణువు అవతారం పరశురామావతారం శ్రీవారి సేవకులతో కళ్యాణానికి విచ్చేసి భక్తులు వాహనాల పార్కింగ్ కొరకు సాలాబాద్ వద్ద 2, సాయి నగర్ వద్ద 3 పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేశామని ఛైర్మన్ నాయుడు వెల్లడించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ ప్రాంగణంలో, కల్యాణ వేదిక వద్ద అన్నప్రసాద వితరణ జరిగింది

ఆర్టిసి ద్వారా కడప నుండి ఒంటిమిట్ట వరకు 85 బస్సులతో 425 ట్రిప్పులు, రాజంపేట నుండి ఒంటిమిట్ట వరకు 40 బస్సులతో 220 ట్రిప్పులు అనగా మొత్తం 645 ట్రిప్పుల ద్వారా భక్తులకు రవాణా సౌకర్యం కల్పించారు. వేదిక ప్రాంగణాన్ని 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్ తో పుష్పాలంకరణలు చేపట్టార. శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల వీక్షించేందుకు వీలుగా హెచ్డి క్యాలిటీతో ప్రత్యక్ష ప్రసారం చేయటం మరో విశేషం.

















### చెన్నై సూపర్ కింగ్స్ పై కోల్ కతా నైట్ రైడర్స్

# అలవోక విజయం

**స్కోర్లు: చెన్నై 103/9, కోల్‌కతా 107/2 - 8 వికెట్ల తేడాతో 10.1 ఓవర్ల లో టార్గెట్ ఛేదించిన కోల్‌కతా**

**వరస గా ఐదో సారి ఓడిన చెన్నై సూపర్ కింగ్స్**

:::::::



చెన్నై: చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ 8 వికెట్ల తేడాతో అలవోకగా విజయం సాధించింది. 104 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతా.. 10.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కేకేఆర్ బ్యాటర్లు సునీల్ నరైన్ (44), డికాక్ (23) రాణించారు. చెన్నై బౌలర్లలో అన్షుల్, నూర్ అహ్మద్ చెరో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో ఓడిపోవడంతో ఈ సీజన్‌లో చెన్నై జట్టుకు ఇది వరుసగా ఐదో ఓటమి కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో చెన్నై జట్టు బ్యాటింగ్ విఫలమడంతో, కోల్‌కతాకు తక్కువ స్కోరు చేధించడంలో ఎలాంటి కష్టాలూ ఎదురుకాలేదు.



మ్యాచ్ ప్రారంభంలో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి కేవలం 103 పరుగులు మాత్రమే చేయగలిగింది. సీఎస్కే జట్టులోని ప్రధాన బ్యాట్స్‌మెన్లు ఒక్కరూ ఆకట్టుకోలేకపోయారు. కేకేఆర్ బౌలర్లు ప్రతిఘటించకుండా రాణించారు

టాస్ ఓడిన చెన్నై సూపర్ కింగ్స్ తొలుత బ్యాటింగ్ చేసింది. సీఎస్కే బ్యాటర్లు పూర్తిగా విఫలమయ్యారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 103 పరుగులు మాత్రమే చేశారు. ఈ సీజన్‌లో చెన్నై జట్టుకు తొలిసారి కెప్టెన్‌గా వ్యవహరించిన ధోనీ(1) నిరాశపర్చాడు. శివమ్(31), విజయ్ శంకర్(26) జట్టును ఆదుకున్నారు. మిగతా బ్యాటర్లలో రచిన్ 4, కాన్వే 12, రాహుల్ త్రిపాఠి 16, అశ్విన్ 1, జడేజా 0, దీపక్ హుడా 0, నూర్ అహ్మద్ 1, అన్షుల్ 3 పరుగులు చేశారు. కోల్‌కతా బౌలర్లలో సునీల్ నరైన్ 3, వరుణ్ 2, హర్షిత్ రాణా 2, అలీ 1, వైభవ్ 1 చొప్పున వికెట్లు పడగొట్టారు.



రాజస్థాన్‌తో మ్యాచ్‌లో మోచేతి గాయం కారణంగా ఆ జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఐపీఎల్‌కు దూరమయ్యాడు. దీంతో అతడి స్థానంలో సీఎస్కే కెప్టెన్‌గా ధోని తిరిగి బాధ్యతలు స్వీకరించాడు. "మాకు ఓ అన్‌క్యాప్డ్ ప్లేయర్ ఉన్నాడు. పేరు ధోని. మిగిలిన ఐపీఎల్‌కు అతడు చెన్నై కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు" అని శుక్రవారం కేకేఆర్‌తో మ్యాచ్ నేపథ్యంలో చెన్నై కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ చెప్పాడు. ధోని ఇంతకుముందు 2008 నుంచి 2023 వరకు సారథిగా చెన్నైని నడిపించి, జట్టుకు అయిదు టైటిళ్లు అందించాడు. 2024 సీజన్‌కు ముందు రుతురాజ్‌కు బాధ్యతలు అప్పగించాడు.రాజస్థాన్‌తో మ్యాచ్‌లో మోచేతి గాయం కారణంగా ఆ జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఐపీఎల్‌కు దూరమయ్యాడు. దీంతో అతడి స్థానంలో సీఎస్కే కెప్టెన్‌గా ధోని తిరిగి బాధ్యతలు స్వీకరించాడు. "మాకు ఓ అన్‌క్యాప్డ్ ప్లేయర్ ఉన్నాడు. పేరు ధోని. మిగిలిన ఐపీఎల్‌కు అతడు చెన్నై కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు" అని శుక్రవారం కేకేఆర్‌తో మ్యాచ్ నేపథ్యంలో చెన్నై కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ చెప్పాడు. ధోని ఇంతకుముందు 2008 నుంచి 2023 వరకు సారథిగా చెన్నైని నడిపించి, జట్టుకు అయిదు టైటిళ్లు అందించాడు. 2024 సీజన్‌కు ముందు రుతురాజ్‌కు బాధ్యతలు అప్పగించాడు.















# "రాజేంద్ర ప్రసాద్ అన్నయ్య 'షష్టి పూర్తి' చూడండి




నటకిరీటి డా. రాజేంద్రప్రసాద్, జాతీయ ఉత్తమ నటి అర్చన కాంబినేషన్ లో రూపేష్,ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'షష్టి పూర్తి ' . పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మేస్ట్రో' ఇళయరాజా ఈ చిత్రానికి సంగీత దర్శకుడు. ఇందులో తొలిపాటను ఆస్కార్ విన్నర్ కీరవాణి రచించగా ఇటీవల విడుదల చేశారు.సంచలన సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ విడుదల చేసిన ఈ పాటకు అద్భుతమైన రెస్పాన్స్ లభించింది. రెండో పాటను 'మాస్ మహారాజా' రవితేజ ఆవిష్కరించి, యూనిట్ కి బెస్ట్ విషెస్ చెప్పారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ "మా రాజేంద్రప్రసాద్ అన్నయ్య 'షష్టి పూర్తి' చూడండి.. డెఫినెట్‌గా బావుంటుంది. మంచి ఫీల్ గుడ్ సినిమా అవుతుందనిపిస్తోంది. దర్శక నిర్మాతలకు, ఆర్టిస్టులకు అందరికీ ఆల్ ది బెస్ట్ " అని చెప్పారు. ఇరు కనులు కనులు కలిసి మురిసె మొదటి చూపులో తొలి పిలుపు తగిలి మెరుపు మెరిసే మనసు నింగిలో "...అంటూ రెహమాన్ రాసిన ఈ పాటను ఎస్పీ చరణ్ , విభావరి ఆలపించారు. ఆ విశేషాలను దర్శకుడు పవన్ ప్రభ తెలియజేస్తూ "సినిమాలో చాలా అందమైన యుగళ గీతం ఇది. ఇళయరాజా గారు బాణీ ఇవ్వగానే నాకు 'సాగర సంగమం' లో 'మౌనమేలనోయి 'పాటలాంటి గొప్ప పాట అవుతుందనే అనుభూతి కలిగింది. ఈ ట్యూన్ కి రెహమాన్ శరవేగంతో సాహిత్యం సమకూర్చారు. ఇళయరాజా గారు ఒక్క కరక్షన్ కూడా చెప్పకుండా ఓకే చెప్పేశారు. ఎస్పీ చరణ్,విభావరితో ఈ పాట పాడించారు. అసలు ట్యూన్ వినగానే నాదీ, రూపేష్ మొహాలు వెలిగిపోయాయి. ఇక మొత్తం పాట రికార్డు అయ్యాక మా మొహాల్లో వెన్నెల కురిసినంత ఆనందం. అసలు ఈ పాట రికార్డింగ్ కూడా చాలా లవ్లీ గా ,లైవ్లీ గా జరిగింది. సింగర్స్ ఎవరిదారిన వాళ్ళు వచ్చి పాడి వెళ్లిపోకుండా ఇద్దరూ పక్క పక్కన నిలబడి ఓ ఫీల్ తో ఈ డ్యూయట్‌ని ఆలపించారు. కథలో సమ్మిళితమైన ఈ పాట, ఈ సినిమాకే కొత్త అందాన్ని,అనుభూతిని తీసుకొచ్చింది. ఈ పాట చిత్రీకరణని రాజమండ్రి లో ఈశ్వర్ నృత్య దర్శకత్వంలో తీశాం. మంచి ఎండల్లో అందరూ కష్టపడి,ఇష్టపడి ఈ పాట బాగా రావడానికి సహకరించారు. ముఖ్యంగా మా ఛాయాగ్రాహకుడు రామ్ రెడ్డి. మామూలుగానే గోదావరి అందంగా ఉంటుంది. ఇక తోట తరణి గారి కళా దర్శకత్వ నైపుణ్యం వల్ల ఈ పాటలో గోదావరి రెట్టింపు అందంతో కనిపిస్తుంది. మా హీరో హీరోయిన్లు రూపేష్,ఆకాంక్ష సింగ్ లపై ఈ పాటను చిత్రీకరించాం" అన్నారు.

## అనన్య నాగళ్ల లాంచ్ చేసిన మల్లేశం & 8 A.M.

మల్లేశం, 8 A.M. మెట్రో చిత్రాలతో ప్రశంసలు పొందిన దర్శకుడు రాజ్ ఆర్ నిజమైన సంఘటనల నుండి ప్రేరణ పొందిన మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్ "23" తో వస్తున్నారు. స్టూడియో 99 నిర్మించిన ఈ చిత్రంలో తేజ, తన్మయి ప్రధాన పాత్రలు పోషించారు. వెంకట్ సిద్దారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఈ సినిమాని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది. ఇటీవల విడుదల టీజర్ సెన్సేషనల్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్




క్రియేట్ చేసింది. తాజాగా హీరోయిన్ అనన్య నాగళ్ల ఈ సినిమా నుంచి కోసీ కోయ్యంగానే సాంగ్ లాంచ్ చేశారు. మార్క్ కె రాబిన్ ఈ పాటని రా అండ్ రస్టిక్ ఎనర్జీ వున్న పవర్ ఫుల్ నెంబర్ కంపోజ్ చేశారు. ఈ సాంగ్ కి వరంగల్ శంకర్ రాసిన సాహిత్యం ఉగ్రూతలూగించేలా వుంది. రేలా జాన్ సాంగ్ హై ఎనర్జీ తో పాడటం మరింత ఆలరించింది. ఈ సాంగ్ లో లీడ్ యాక్టర్స్ రస్టిక్ డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. ఈ చిత్రానికి సన్నీ కూరపాటి అద్భుతమైన సినిమాటోగ్రఫీ. అనిల్ ఆలయం ఎడిటర్, లక్ష్మణ్ ఏలే ఆర్ట్ డైరెక్టర్.

## ఏప్రిల్ 18న 'జగమెరిగిన సత్యం'

అమృత సత్యనారాయణ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కిన చిత్రం జగమెరిగిన సత్యం. అచ్చ విజయ భాస్కర్ నిర్మించిన ఈ చిత్రానికి తిరుపతి పాలే దర్శకత్వం వహించారు. అవినాష్ వర్మ ఆద్య రెడ్డి, నీలిమ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్ర షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకొని ఏప్రిల్18న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. ఈ మూవీ నుండి ఏరువాక ఆగే అనే సాంగ్ ను ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ విడుదల చేశారు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో తెలంగాణ నేపధ్యంలో 1994 లో జరిగిన ఒక యదార్థ సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు తిరుపతి పాలే. ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా నిర్మాత అచ్చ విజయ భాస్కర్ సినిమాను గ్రాండ్ గా నిర్మించారు. సురేష్ బొబ్బిలి అందించిన ఈ చిత్ర పాటలకు మంచి స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా నటుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... జగమెరిగిన సత్యం టైటిల్ బాగుంది. నేను విడుదల చేసిన ఏరువాక ఆగే సాంగ్ ఎమోషనల్‌గా ఉంది. మంచి కథ కథనాలతో వస్తోన్న ఈ సినిమా తప్పకుండా విజయం సాధించాలని కోరుకుంటున్నాను. సినిమా సక్సెస్ అయ్యి చిత్ర యూనిట్ అందరికి మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలని ఆశిస్తున్నాను అన్నారు. ఏప్రిల్ 18న ఈ సినిమాను అందరూ థియేటర్స్ లో చూసి కొత్త నటీనటులను ఎంకరేజ్ కోరుకుంటున్నట్లు తెలిపారు.




# వేసవిలో 'హరి హర వీరమల్లు'

ఈ సంవత్సరం విడుదల కానున్న భారీ భారతీయ చిత్రాలలో 'హరి హర వీరమల్లు' ఒకటి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. సినీ అభిమానులంతా ఈ చిత్రం కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. చిత్ర నిర్మాణం తుదిదశకు చేరుకుంది. ప్రస్తుతం రీ-రికార్డింగ్, డబ్బింగ్ మరియు వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా రూపొందిస్తున్నారు, ప్రతి సౌండ్‌ను చక్కగా ట్యూన్ చేస్తున్నారు. విజువల్ ఎఫెక్ట్స్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. చిత్ర బృందం ఎక్కడా రాజీ పడకుండా, ప్రపంచం మెచ్చే గొప్ప చిత్రంగా మలచడానికి కృషి చేస్తోంది. ఈ వేసవిలో వెండితెరపై మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతిని ప్రేక్షకులకు అందించడానికి చిత్ర బృందం సిద్ధమవుతోంది. దర్శకుడు ఎ.ఎం. జ్యోతి కృష్ణ గత ఏడు నెలలుగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. ఎడిటింగ్ మరియు విఎఫ్ఎక్స్ మొదలుకొని మిగిలిన షూటింగ్ ను పూర్తి చేయడం వరకు ప్రతి విభాగాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేలా చేయడంలో జ్యోతి కృష్ణ పాత్ర కీలకం. చారిత్రాత్మక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. అగ్ని లాంటి ఆవేశం, న్యాయం చేయాలనే ఆలోచన ఉన్న యోధుడిగా.. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతార్ లో పవర్ స్టార్ కనిపించనున్నారు. మొఘల్ రాజుల నుండి కోహినూర్ వజ్రాన్ని దొంగిలించడంతో పాటు, ప్రేక్షకుల మనసు దోచుకోవడానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఇది కేవలం కథ కాదు.. ఇది ఒక విప్లవం. న్యాయం కోసం యుద్ధం చేయనున్న వీరమల్లు, మే 9వ తేదీన థియేటర్లలో అడుగు పెట్టనున్నారు. 'హరి హర వీరమల్లు' చిత్రం మే 9న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ప్రేక్షకుల్లో నెలకొన్న భారీ అంచనాల నేపథ్యంలో ఈ చిత్రం సంచలన వసూళ్లు రాబడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, ఎ.ఎం. జ్యోతి కృష్ణ దర్శకులు. కరోనా మహమ్మారి మరియు పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం కారణంగా చిత్రీకరణ ఆలస్యమైనప్పటికీ.. చిత్ర దర్శకత్వ బాధ్యతలు తీసుకున్న ఎ.ఎం. జ్యోతి కృష్ణ, ఎక్కడా రాజీ పడకుండా వేగంగా 'హరి హర వీరమల్లు' సినిమాని పూర్తి చేస్తున్నారు.



## 'ఓదెల 2' లో చాలా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ వున్నాయి - నిర్మాత డి మధు



తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్ లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ట్రైలర్ అంచనాలని నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్ళింది. ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న ఓదెల2 థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత డి.మధు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**'ఓదెల 2' ప్రాజెక్ట్ ఎలా మొదలైయింది?**

ఓదెల ఫస్ట్ పార్ట్ నేను సంపత్ నందిగారికి తెలియకుండానే చూశాను. చూసి చాలా ఎక్సైట్ అయ్యాను. అనుకోకుండా సంపత్ నందిగారే ఓదెల2 కథని నాతో చెప్పడం జరిగింది. నాకు కంటెంట్ చాలా నచ్చింది. అలా ప్రాజెక్టు మొదలైంది.

**మీరు సినిమాల్లోకి రావడానికి స్ఫూర్తి?**

నాకు చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఫ్యాషన్ ఉంది. కమర్షియల్ గా కాకుండా సినిమాపై పాషన్ తోనే ఇండస్ట్రీలోకి వచ్చాను.

**సంపత్ నందితో మీ కొలాబరేషన్ ఎలా ఉంది?**

సంపత్ నందితో నాకు మంచి వేవ్ లెంత్ కుదిరింది. భవిష్యత్తులో ఆయనతో మరిన్ని ప్రాజెక్ట్స్ చేయాలని ఉంది. ఒక మంచి ప్రాజెక్టు రావాలంటే ఒక మంచి అండర్ స్టాండింగ్ ఉండాలి. అలాంటి అండర్ స్టాండింగ్ నాకు సంపత్ నందిగారికి మధ్య ఉంది.

**తమన్నా క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

తమన్నా అద్భుతమైన పెర్ఫార్మన్స్ ఇచ్చారు. ఫస్ట్ లుక్‌తోనే ఆ క్యారెక్టర్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ కథ విషయంలో తమన్నా చాలా ఎక్సైట్ అయ్యారు. చాలా హార్డ్ వర్క్ చేశారు. ఏప్రిల్ మే ఎండల్లో చెప్పులు లేకుండా షూటింగ్ చేశారు. కరెక్ట్ టైంలో కరెక్ట్ కథ ఆమె దగ్గరకు వెళ్లిందని నేను నమ్ముతున్నాను.

**ప్రమోషనన్స్‌ని చాలా డిఫరెంట్ ప్లాన్ చేయడానికి కారణం?**

నాకు మొదటి నుంచి ఏదైనా వెరైటీగా చేయాలని ఉంటుంది. కాశీలో ఈ సినిమాని లాంచ్ చేశాం. అలాగే మహా కుంభమేళాలో టీజర్‌ని లాంచ్ చేసాం. చాలామంది అది రిస్క్‌తో కూడుకున్న వర్క్ ఏమో అనుకున్నారు. అయితే ఎక్కడైతే రిస్క్ ఉంటుందో అక్కడే సక్సెస్ ఉంటుందని ఉంటుందని నా అభిప్రాయం. నేను సినిమాలపై పాషన్‌తో ఇండస్ట్రీలోకి వచ్చాను. మంచి కథలు కంటెంట్ ఉన్న సినిమాలను సెలెక్టెడ్‌గా చేయాలనేదే నా ప్రయత్నం.

## 'బ్రో' లా, సోదరా కూడా ఘనవిజయం సాధించాలి

వైవిధ్యమైన సినిమాలు, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాందించుకున్న కథానాయకుడు సంపూర్ణేష్ బాబు.. ఈ సారి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న 'సోదరా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా ముఖ్యపాత్రలో నటిస్తున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'సోదరా'. మోహన్ మేనంపల్లి దర్శకుడు.




చిత్రీకరణ పూర్తిచేసుకుని, నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోన్న ఈ చిత్రం ఏప్రిల్ 25న ఈ వేసవిలో ప్రేక్షకులను ఎంటర్‌టైన్‌చేయడానికి థియేటర్స్‌ల్లో విడుదల కాబోతుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ చిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు సాయి రాజేష్, కల్ట్ నిర్మాత ఎస్‌కేఎన్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయి రాజేష్ మాట్లాడుతూ " ఎస్‌కేఎన్ స్పీచ్ విన్న తరువాత ఎమోషన్ అయ్యాను. ఎస్‌కేఎన్ మంచి మనసు నాకు తెలుసు. ఈ సినిమాను ఎంకరైజ్ చేయడానికి తాను ఓ షోను ఏర్పాటు చేస్తానని చెప్పడం నిజంగా గొప్ప విషయం. ఈ సినిమా అందరికి మంచి విజయం అందించాలి. నాకు సంపూ ఉన్న అనుబంధం ప్రత్యేకమైనది. సంపూతో నేను సినిమా తీసి 13 ఏళ్లు అయ్యింది. హృదయ కాలేయం సూపర్‌హిట్ తరువాత సంపూ నన్ను ఆర్థికంగా చాలా ఆదుకున్నాడు.నాకు ఓ కారు, ఇల్లును తాను పెద్ద మొత్తంలో అడ్వాన్స్ కట్టి ఇప్పించాడు. నాకు సంపూ ఎప్పుడూ తోడుగా ఉన్నాడు. సినిమా ఎన్నో మ్యాజిక్కులు చేస్తుంది. సంపూను చూస్తే ఎంతో గర్వంగా అనిపిస్తుంది. తాను సంపాందించుకున్న డబ్బులో అందరికి సహాయం చేస్తుంటాడు. సంపూ నా దృష్టిలో స్టార్. ఏ రోజుకైనా మా ఇద్దరం ఒకరికొకరం ఉంటాం. ఈ సినిమా సంపూ కెరీర్‌లో మంచి విజయం సాధించాలి' అన్నారు.

## తమన్నా 'నషా'

బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ చిత్రం 'రైడ్ 2' మే 1న విడుదల కానుంది. రాజ్ కుమార్ గుప్తా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా మీద ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇదొక క్రైమ్ డ్రామా కాన్వాస్ మీద రూపొందుతున్న ప్రాజెక్ట్. మొదటి భాగం విజయవంతమైన తరుణంలో 'రైడ్ 2'పై ప్రేక్షకుల ఆసక్తి పెరిగింది. ఇక ఇప్పుడు ఈ సినిమాకు తమన్నా స్పెషల్ సాంగ్ "నషా" అదనపు ఆకర్షణగా మారింది. తాజాగా విడుదలైన "నషా" అనే ఈ పాట యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. టి-సిరీస్ మ్యూజిక్ ద్వారా విడుదలైన ఈ సాంగ్‌కు ఇప్పటికే లక్షల్లో వ్యూస్ వచ్చాయి. తమన్నా గ్లామరస్ లుక్, ఎనర్జిటిక్ డాన్స్ స్టెప్పులు.. ఇవన్నీ మాస్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ పాటలో ఆమె గోల్డెన్ టాప్, వైట్ స్కర్ట్ లుక్‌లో కనిపించి ఓ రేంజ్‌లో సర్ ప్రైజ్ చేసింది. ఈ పాటకు జాస్మిన్ శాండ్‌లాస్, సచేత్ టాండన్, దివ్యకుమార్, సుమంతో ముఖర్జీ కలిసి గానం చేశారు. జానీ సాహిత్యం అందించగా, మ్యూజిక్‌ను 'వైట్ నాయిస్ కలెక్టివ్' అందించింది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ టెక్నీషియన్స్ పని చేసిన ఈ పాటలో వినిపించే రిథమ్, హుక్ లైన్స్ అన్నీ యూత్‌ని షేక్ చేస్తున్నాయి. ముఖ్యంగా తమన్నా స్టెప్పులు ఆకట్టుకుంటున్నాయి. పాట చిత్రీకరణ గ్రాండ్ గా జరగగా, మాస్ క్లాస్ ఆడియెన్స్‌కి ఇది పక్కా విజువల్ ఫీట్ లాగా మారింది. మరోసారి ఐటి ఆఫీసర్‌గా కనిపించనున్నారు. ఆయనకు అపొజిట్ గా రితేశ్ దేశ్‌ముఖ్ విలన్ పాత్రలో నటిస్తున్నారు. అలాగే ఈ సినిమాలో కీలక పాత్రల్లో వాని కపూర్, రాజత్ కపూర్ వంటి వారు కూడా ఉన్నారు. అయితే, తమన్నా చేసిన ఐటెం సాంగ్ ఇప్పుడు సినిమా ప్రమోషన్స్‌లో ప్రధాన హైలైట్‌గా మారింది. ఇప్పటివరకు తమన్నా నటించిన ఐటెం సాంగ్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. అయితే "నషా" పాటలో ఆమె హావభావాలు, స్టెప్పులు, స్క్రీన్ ప్రెజెన్స్ చూస్తుంటే ఇది మరో చార్ట్ బస్టర్‌గా నిలవబోతోందని అనిపిస్తోంది. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ పాట మ్యూజిక్ రీల్స్, డాన్స్ కవర్స్ వైరల్ అవుతున్నాయి.



**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. APTEL/2007/22044-